www.ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
ఆదివారం 27-7-2025 | సంపుటి : 21 | సంచిక : 312 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-
నిఖార్సైన జర్నలిజం
Published from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

TV3 CHANNEL

మైనర్ బాలిక
## హత్య కేసు
ముమ్మరంగా దర్యాప్తు : డిఐజి కోయ ప్రవీణ్



**కడప,(నినాదం):** మైనర్ బాలిక హత్య కేసు విచారణ కొనసాగుతుందని డిఐజి కోయ ప్రవీణ్ తెలిపారు. శనివారం కడపలో ఆయన మీడియాతో మాట్లాడారు. సెల్ టవర్ ఆధారంగా 350 మందిని గుర్తించామని తెలిపారు. అదే రోజు పక్కనే ఉన్న గ్రామంలో ఒక జాతర జరిగిందని చెప్పారు.

2

బీహార్‌లో దారుణ ఘటన
## అంబులెన్స్‌లో యువతిపై అత్యాచారం



**పాట్నా, (నినాదం):** తాజాగా అంబులెన్స్‌లో ఓ యువతిపై ఇద్దరు సామూహిక అత్యాచారానికి పాల్పడడం తీవ్ర కలకలం రేపుతోంది. బీహార్‌లోని బోధ్‌గయ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జూలై 24న బీఎంపీ-3 పరేడ్‌గ్రౌండ్‌లో హోంగార్డు నియామకాలు జరిగాయి.. రేసులో పాల్గొన్న ఒక యువతి స్పృహ కోల్పోయింది. అక్కడే ఉన్న అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ఇదే అదునుగా భావించిన అంబులెన్స్ డ్రైవర్, టెక్నీషియన్.. నిస్సహాయ స్థితిలో ఉన్న ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. జరిగిన ఘోరాన్ని బాధితురాలు పోలీసులకు తెలిపింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.

ఆందోళనకరంగా
## ఎపి ఆర్థిక పరిస్థితి
కాగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఎక్స్‌లో పోస్ట్



**అమరావతి,(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాయాలు లేకపోగా, శరవేగంగా అప్పులు పెరగటంపై జగన్ ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా కాగ్ నివేదికను తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం మరింత అప్పుల్లో కూరుకుపోయింది.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనే రాష్ట్రంపై తీవ్రమైన ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది..

2

ఇద్దరు డీఎస్పీల దుర్మరణం
## దురదృష్టకరం..
### పవన్ కల్యాణ్ సంతాపం



తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ దగ్గర చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీఎస్పీలు చక్రధరరావు, శాంతారావు దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు పాలయ్యారని తెలిసి చింతించాను. ఈ దురదృష్టకర ప్రమాదంలో కన్నుమూసినవారి ఆత్మలు శాంతించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. చక్రధరరావు, శాంతారావు కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకొంటుంది. అదనపు ఎస్పీ కె.రాంప్రసాద్, డ్రైవర్ ఆర్.నరసింహరాజు గాయాల పాలయ్యారు. వీరికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించాను అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

2



శివకుమార్, సిద్ధరామయ్యల మధ్య
## తీవ్ర విభేదాలు
ఢిల్లీలో ఇరు నేతల అధికారులు బాహాబాహీ ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

'సీఎం మార్పు' అంశంపై కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతున్న వేళ అనూహ్య ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

02

మణిపూర్‌లో భద్రతా
## బలగాల దాడులు
పలు ప్రాంతాల్లో భారీగా ఆయుధాలు స్వాధీనం

మణిపూర్‌లో భద్రతా బలగాలకు కీలక విజయం లభించింది. శాంతిభద్రతలను పునరుద్ధరించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్‌లో భద్రతా బలగాలు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.



02



30న నిసార్
## రాకెట్ ప్రయోగం
అమెరికాతో సంయుక్తంగా తయారీ క్రయోజనిక్ ఇంజన్ సాంకేతికతలో భారత్ విజయం

02

17 మంది ఎంపీలకు సంసద్ రత్న
## అవార్డులు..
అత్యధికంగా ఆ రాష్ట్రం నుంచే


**న్యూఢిల్లీ,(నినాదం):** లోక్‌సభలో మెరుగైన పనితీరు కనబర్చినందుకు గాను 17 మంది ఎంపీలకు సంసద్ రత్న అవార్డు లభించింది. ఈ ఎంపీలు సభకు విశేషమైన కృషి చేశారని కేంద్రం తెలిపింది.




ఏపీ మద్యం
# కుంభకోణం..
## రాజ్ కసిరెడ్డి సంస్థల్లో సిట్ సోదాలు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో దూకుడు పెంచారు సిట్ అధికారులు. హైదరాబాద్‌లో శనివారం పలు ప్రాంతాల్లో కీలక సోదాలు నిర్వహించారు. జగన్‌కు చెందిన భారతీ సిమెంట్స్‌లో సోదాలు ప్రారంభించారు సిట్ అధికారులు. సిట్ ఇప్పటికే అరెస్టు చేసిన బాలాజీ గోవిందప్ప భారతీ సిమెంట్స్‌లో డైరెక్టర్‌గా ఉండటంతో ఆ కంపెనీలో సోదాలు చేపట్టారు.



రాజ్ కసిరెడ్డికి చెందిన రీసోర్స్ వన్ కంపెనీలో కూడా సిట్ సోదాలు చేశారు. ఇప్పటికే అరెస్టు అయిన చాణక్యకు చెందిన టీ గ్రిల్ రెస్టారెంట్‌లో కూడా సోదాలు ప్రారంభించారు సిట్ అధికారులు. కార్యాలయాల్లో సోదాలతో పాటు ఎవరెవరూ ఎక్కడెక్కడ సమావేశం అయ్యారు, ఎన్నిసార్లు భేటీ అయ్యారనే అంశాలపై సాంకేతిక ఆధారాలతో సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు.

బంజారాహిల్స్ భారతి సిమెంట్ కార్యాలయంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. భారతి సిమెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో డాక్యుమెంట్లని సిట్ అధికారులు పరిశీలిస్తున్నారు. ఆరుమందితో కూడిన సిట్ బృందం సోదాలు నిర్వహిస్తున్నారు. ఏపీ లిక్కర్ స్కాం భారతి సిమెంట్ కేంద్రంగా నడిచిందని అనుమానాలు రావడంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.3500 కోట్ల స్కామ్ వ్యవహారంలో విచారణ కొనసాగుతోంది. హైదరాబాద్‌లో ఆరు దేన్లకు భారతి సిమెంట్ నుంచే ముడుపులు తరలించినట్లు గుర్తించారు. భారతీ సిమెంట్‌లో మద్యం సరఫరా కంపెనీలు, డిస్టలరీల యజమానులతో సమావేశాలు నిర్వహించినట్లు అధికారుల విచారణలో తేలింది. ఈ సమావేశాల అనంతరం ముడుపులను భారతీ సిమెంట్ కంపెనీలో అందజేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు.



02

డిజిపి ముందు పలువురు
## మావోల లొంగుబాటు

**విజయవాడ,(నినాదం):** పలువురు మావోయిస్టులు శనివారం ఉదయం ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఎదుట లొంగిపోయారు. వారి వివరాలను డీజీపీ మీడియాకు వివరించారు. లొంగిపోయిన వారిలో రామకృష్ణ, అరుణ ఉన్నారని పేర్కొన్నారు.



జైలులో కాకాణి తలకు
## హెయిర్ కలర్
విచారణ జరుపుతున్న అధికారులు

02

క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, సరఫరా కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ అయి జైలులో ఉన్న విషయం తెలిసిందే. అయితే జైలులో కాకాణి గోవర్ధన్ రెడ్డి తలకు హెయిర్ కలర్ ఉండటంపై పలు అనుమానాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందించారు. కాకాణి రెండు నెలలుగా జైలులో ఉన్నా ఆయన జుట్టు తెల్లబడలేదన్నారు. జైలులో హెయిర్ కలర్‌కు అనుమతి ఉండదని, జైలు అధికారులు విచారణ జరుపుతున్నారని తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి తప్పులు మీద తప్పుల చేశారని ఆరోపించారు. గత ఐదేళ్లలో తనపై 18 కేసులు నమోదు అయ్యాయని పేర్కొన్నారు. మహిళా ఎమ్మెల్యేపై ప్రసన్నకుమార్ వ్యాఖ్యలు సరికాదన్నారు. అనిల్ కుమార్ అయినా సరే తప్పు చేస్తే శిక్ష తప్పదని హెచ్చరించారు. తప్పులు చేసిన వాళ్లే కేసులు ఎదుర్కొంటున్నారని, ఎవరిపైనా ప్రభుత్వానికి కక్షలు ఉండవని సోమిరెడ్డి తెలిపారు.

ఏపీ మద్యం కేసు..
## నిందితుల నివాసాల్లో సిట్ సోదాలు



**హైదరాబాద్:** ఏపీ మద్యం కేసు నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సిట్ సోదాలు చేపట్టింది. ఈ కేసులో నిందితుడు రాజ్ కెసిరెడ్డి కార్యాలయంలో సిట్ అధికారులు సోదాలు చేస్తున్నారు. బాలాజీ గోవిందప్ప ఉండే భారతి సిమెంట్స్ కార్యాలయం లోనూ సోదాలు కొనసాగుతున్నాయి. నానక్‌రామ్ గూడలో చాణక్యకు చెందిన టీగ్రిల్ రెస్టారెంట్‌లోనూ తనిఖీలు చేపట్టారు. మద్యం కేసు నిందితులు ఎక్కడ సమావేశమయ్యారనే అంశాలపై సిట్ అధికారులు ఆరా తీస్తున్నారు. సాంకేతిక ఆధారాలు సేకరించి సోదాలు చేస్తున్నారు. మధ్యాహ్నం నుంచి సిట్ సోదాలు కొనసాగుతున్నాయి. ఏడుగురు అధికారులతో కూడిన సిట్ బృందం సోదాలు చేస్తోంది

గోవా గవర్నర్‌గా
## అశోక్‌గజపతి ప్రమాణం
హాజరైన లోకేశ్ పలువురు టిడిపి నేతలు



**పనాజి,(నినాదం):** గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు- పలువురు టిడిపి ఎంపీలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అశోక్ గజపతి రాజు తన కుటుంబసభ్యులతో కలసి శుక్రవారం ఉదయమే గోవాకు చేరుకు న్నారు.



ఆయన వెంట కుమార్తె స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, భార్య సునీలాగజపతి, ఇతర కుటుంబ సభ్యులు వెళ్లారు. అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి జిల్లాలో ఉన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గోవాకు తరలి వెళ్లారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారంలో పాల్గొనేందుఉ టిడిపి శ్రేణులు కూడా హాజరయ్యారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రివర్గ సభ్యులు, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు,నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనం తరం అశోక్ గజపతిరాజును గోవా అధికారులు పరిచయం చేసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ స్వయం గా పరిచయం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్.. గజపతిరాజుకు బొకే ఇచ్చి.. శాలువా కప్పి సన్మానించారు.

## శ్రీవారిని దర్శించుకున్న హోంమంత్రి అనిత

**తిరుమల,(నినాదం):** తిరుమల వేంకటేశ్వరుడిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో ఎపి హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, సినీనటి నిరోషా, ఆస్ట్రేలియా కౌన్సిల్ జనరల్ శిలాయ్ జాకి, ప్రభుత్వ విప్ శ్రీధర్‌లు కుటుంబ సభ్యు లతో కలసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయం లోని రంగనాయకుల మండపంలో వేదపం డితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికా రులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించారు.



## కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి
వైకాపా హయాంలో భయంతో బతికారు: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,(నినాదం):** రాష్ట్రంలో జరుగుతున్న సుపరిపాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ప్రజలు కూటమి పాలన పట్ల ఆనందంగా ఉన్నారని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే ప్రభుత్వం వచ్చిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వైకాపా హయాంలో ప్రజలు బాగా విసిగిపోయారని, ఏదైనా సమస్య చెప్పుకోవాలంటే భయపడే పరిస్థితి ఉండేదని తెలిపారు.

02



క్వాష్ పిటిషన్ వేశా..
## విచారణకు రాలేను
మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్

**అమరావతి,(నినాదం):** కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పై చేసిన వ్యాఖ్యల కేసులో మాజీ మంత్రి అనిల్ కుమార్ విచారణకు గైర్హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి విచారణకు రావాలని ఇటీవల పోలీసులు.. ఆయన ఇంటికి నోటీసులు అంటించారు. ఇందులో భాగంగా శనివారం విచారణ చేయాల్సి ఉంది. అయితే ఈ విచారణకు ఆయన హాజరుకాలేదు. ఈ కేసులో తాను కోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశానని, విచారణకు రాలేనని అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. ఇక ఇదే కేసులో మాజీ ఎమ్మెల్యే ప్రసన్న



కుమార్ రెడ్డి నెల్లూరు డీఎస్పీ కార్యాలయంలో జరిగిన విచారణకు హాజరయ్యారు. మరో ముగ్గురు వైసీపీ నేతలు హరిప్రసాద్, రాధాకృష్ణ, అనురూపరెడ్డిని సైతం పోలీసులు విచారించారు.

బనకచర్ల పేరుతో
# చంద్రబాబు కుట్రలు
కృష్ణా నీటిని రాయలసీమకు తరలించే ఎత్తులు
## నికరజలాలే లేనప్పుడే మిగులు జలాలు ఎక్కడివి

చంద్రబాబుకు రేవంత్ రెడ్డి పరోక్ష సహకారం
కృష్ణా,గోదావరి జలాలపై మరోమారు ఉద్యమిస్తాం
బిఆర్ఎస్ విద్యార్థి విభాగం సమావేశంలో హరీష్ రావు

02

**హైదరాబాద్,(నినాదం):** సీఎం రేవంత్‌రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ గుర్తుకు వస్తున్నారని, అందుకే ఆయన పేరును పదే పదే ప్రస్తావిస్తున్నా రని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వ ర్యంలో హైదరాబాద్ మల్లాపూ ర్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సదస్సులో గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు వల్ల కలిగే నష్టంపై ప్రజం టేషన్ ఇచ్చారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై బీఆర్ఎస్వీ నేతలకు హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి ఏనాడూ జై తెలంగాణ అనలేదు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు, నిధులు



గాంధీగిరీకి
## కొత్త భాష్యం
కాలానుగుణంగా జాగృతి పంథా మార్చుకుంటోంది



ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి
సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం
లీడర్‌గా ఎదగాలనుకున్న వారికి జాగృతి అండ
లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత

02

సిద్ధాంత రాజకీయలు లేవు..
## స్విగ్గీ పొలిటిక్స్ నడుస్తున్నాయ్
తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక
సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్
జైపాల్ రెడ్డి డెమక్రసీ అవార్డు ప్రదానంలో సిఎం రేవంత్

**హైదరాబాద్, (నినాదం):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే ప్రత్యేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి

02



## బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు

దిల్లీకి వెళ్తున్నాయి. కాంగ్రెస్, భాజపా, చంద్రబాబు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని.. కృష్ణా, గోదావరి జలాల్లో వాటాను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గురు శిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. గోదావరి జలాలను ఏపీకి తరలించే కుట్ర చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి నిలదీసే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ నేతృత్వంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని, అవసరమైతే భారత రాష్ట్రసమితి తరఫున సుప్రీంకోర్టుకు వెళ్తాం అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరిలో తెలంగాణకు 967 టీ-ఎంసీలు, ఏపీకి 513 టీ-ఎంసీలు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ చర్చ సందర్భంగా ఇవి కూడా చర్చకు వచ్చాయని అన్నారు. కానీ తెలంగాణకు రావాల్సిన 967 టీ-ఎంసీలను కూడా ఏపీ వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ రాసిన లేఖలను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరద జలాలు అంటున్నాడని.. లెక్క తేలకుండా వాటిని ఎలా తీసుకెళ్తావని చంద్రబాబుపై హరీశ్‌రావు మండిపడ్డారు.

## ఆందోళనకరంగా ఎపి ఆర్థిక పరిస్థితి

ఈ విషయాన్ని కాగ్ తన నివేదికలోనే స్పష్టం చేసింది.. రాష్ట్రంలో ఆర్థిక స్థిరత్వం, నిర్వహణ సరిగా లేనేలేదు.. రాష్ట్ర విభజనతో మొదలైన సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఇక, దీనికి తోడు రాష్ట్రంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయింది అని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్. ఖజానాకు రావాల్సిన ఆదాయం రాకుండా పోతోంది.. పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయాలు పేలవంగా ఉన్నాయి.. కొన్ని శాఖల్లోనైతే అత్యంత అధ్వాన్నమైన వృద్ధిరేటు- కనిపించింది.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఏ౹ఃు ఆదాయాలు, అమ్మకపు పన్ను ఆదాయాలు గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో రాష్ట్ర సొంత ఆదాయాలు కేవలం 3.47 శాతం మాత్రమే పెరిగాయి.. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ఆదాయాలతో సహా మొత్తం ఆదాయాలు 6.14శాతం మాత్రమే పెరిగింది.. అప్పులు మాత్రం ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఏకంగా 15.61శాం వేగంతో పెరిగాయని వైఎస్ జగన్ తెలిపారు.

## మైనర్ బాలిక హత్య కేసు

రెండు సెల్ టవర్లు ఒకే ప్రాంతంలో ఉండడంతో ఆ ప్రాంతంలో ఉన్న 300 మందిని విచారించామని పేర్కొన్నారు. మిగిలిన 50 మందిని విచారించాల్సి ఉందన్నారు. దర్యాప్తులో వేగం పెంచుతామని తెలిపారు. పది రోజులుగా 10 మంది అధికారులు అదే కేసుపై సీరియస్‌గా దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. గండికోట ప్రాంతంలో మైనర్ పిల్లలకు గదులు ఇవ్వకుండా స్ట్రిక్ట్‌గా చెప్పామని పేర్కొన్నారు. టూరిస్ట్ ఔట్ పోస్ట్‌లో తనిఖీలు ప్రతిరోజు ఉంటాయని తెలిపారు. మైనర్లు ఒంటరిగా గండికోట ప్రాంతానికి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. కుటు-ంబ సభ్యుల పాత్ర ఏమైనా ఉందా అనే కోణంలో విచారణ సాగుతుందన్నారు. మైనర్ బాలిక కేస్ దర్యాప్తు దశలో ఏమీ చెప్పలేమని తెలిపారు.

## అంబులెన్స్‌లో యువతిపై అత్యాచారం

**పాట్నా, (నినాదం):** అసెంబ్లీ ఎన్నికల ముందు బీహార్‌లో మరో దారుణం వెలుగు చూసింది. ఈ మధ్య వరుస హత్యలతో రాష్ట్రం అట్టుడుకుతోంది. తాజాగా అంబులెన్స్‌లో ఓ యువతిపై ఇద్దరు సామూహిక అత్యాచారానికి పాల్పడడం తీవ్ర కలకలం రేపుతోంది. బీహార్‌లోని బోధగయ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జూలై 24న బీఎంపీ-3 పరేడ్ గ్రౌండ్‌లో హోంగార్డు నియామకాలు జరిగాయి.. రేసులో పాల్గొన్న ఒక యువతి స్పృహ కోల్పోయింది. అక్కడే ఉన్న అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. అయితే ఇదే అదునుగా భావించిన అంబులెన్స్ డ్రైవర్, టెక్నీషియన్.. నిస్సహాయ స్థితిలో ఉన్న ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అయితే జరిగిన ఘోరాన్ని బాధితురాలు పోలీసులకు తెలిపింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.

## లిక్కర్ కేసులో అవినీతిపరులకు శిక్ష తప్పదు

**అంబేద్కర్ కోనసీమ,(నినాదం):**ప్రజాస్వామ్యంలో తప్పు చేసిన వారెవరైనా శిక్ష తప్పదని ఏపీ రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. తప్పుచేసి తప్పించుకుందామంటే కుదరదని అన్నారు. గత పాలకులు మద్యంలో రూ.4 వేల కోట్లు అవినీతి చేసి జైలుపాలయ్యారని ఎద్దేవా చేశారు. మద్యం కేసులో నిజాలు బయటకు వస్తున్నాయని, వైకాపా నేతల బండారం బయటపడుతోందన్నారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం గోపాలపురంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఆయా గ్రామాల్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైకాపా హయాంలో తెదేపా నాయకులు, కార్యకర్తలపై పెట్టిన కేసులపై విచారణ జరిపించి న్యాయం చేస్తామన్నారు.

## సిద్ధాంత రాజకీయలు లేవు..
## స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తున్నాయ్

యూనివర్సిల నుంచే సిద్ధాంత పరమైన రాజకీయాలు తయారు అవుతాయని పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయి. ప్రజాస్వామిక విలువలు తగ్గి.. పొలిటికల్ మెనేజ్‌మెంట్ పెరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు.. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.

## 'శత్రుసేనలను తరిమికొట్టిన రోజు'..
## సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,(నినాదం):** కార్గిల్ మంచు శిఖరాలపై దాదాపు రెండు నెలల పాటు జరిగిన యుద్ధం అనంతరం.. భారత సైన్యం పాకిస్తాన్‌పై విజయం సాధించిన రోజే జూలై 26. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ రోజున(జులై 26) భారతదేశం కార్గిల్ విజయ్ దివస్‌ను జరుపుకుంటుంది. ఈ నేపథ్యంలో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు యుద్ధంలో ధైర్యసాహసాలతో పోరాడిన జవాన్ల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలో మన సైనికుల ధైర్యాన్ని గుర్తుచేసుకుందామని, అమరవీరులకు నివాళులు అర్పించారు.ఈ క్రమంలో ఆయన ట్విట్టర్ వేదికగా .. "గడ్డకట్టే శిఖరాలపై వీర జవాన్ల విజయం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం. సైనికుల ధైర్యానికి వందనం చేస్తూ వారసత్వాన్ని గౌరవిస్తున్నాను. భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని కుట్ర పన్నిన పాకిస్థాన్‌కు భారత ఆర్మీ పరాక్రమాన్ని రుచి చూపింది. ఆపరేషన్ విజయ్ పేరిట కార్గిల్ నుంచి యుద్ధభేరి మోగించి శత్రుసేనలను తరిమికొట్టింది. ధైర్యసాహసాలతో పోరాడిన జవాన్ల త్యాగాలను గుర్తుచేసుకుంటున్నా. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయింది" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## 17 మంది ఎంపీలకు సంసద్ రత్న అవార్డులు..

**న్యూఢిల్లీ,(నినాదం):** లోక్‌సభలో మెరుగైన పనితీరు కనబర్చినందుకు గాను 17 మంది ఎంపీలకు సంసద్ రత్న అవార్డు లభించింది. ఈ ఎంపీలు సభకు విశేషమైన కృషి చేశారని కేంద్రం తెలిపింది. వీరిలో ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే , బీజేపీ ఎంపీలు రవికిషన్ , నిశికాంత్ దూబే , శివసేన (యూబీటీ) ఎంపీ అరవింద్ సావంత్ సహా ఇతర ఎంపీలు ఉన్నారు. అలాగే నాలుగు ప్రత్యే జ్యూరీ అవార్డులు సైతం అందజేశారు. వారిలో బీజేపీ ఎంపీ భర్తృహరి మహతాబ్, రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ ఎన్‌కె ప్రేమచంద్రన్, సుప్రియా సూలే, శివసేన ఎంపీ శ్రీరంగ్ అప్ప బర్నే లు ఉన్నారు. ఇతర అవార్డు గ్రహీతల్లో బీజేపీ ఎంపీ స్మితా ఉదయ్ వాఘ్, మేధా కులకర్ణి, ప్రవీణ్ పటేల్, విద్యుత్ బరన్ మహతో, దిలీప్ సైకియా, కాంగ్రెస్ ఎంపీ వర్ష గైక్వాడ్, శివసేన ఎంపీ నరేష్ మాస్కేలున్నారు. అంతేగాక కమిటీ విభాగంలో భర్తృహరి మహతాబ్ నేతృత్వంలోని ఆర్థిక స్టాండింగ్ కమిటీ, డాక్టర్ చరణ్‌జిత్ సింగ్ చన్నీ నేతృత్వంలోని వ్యవసాయ స్టాండింగ్ కమిటీలు సత్కరించబడ్డాయి. సంసద్ రత్న అవార్డు పొందనున్న ఎంపీల్లో అత్యధికంగా ఏడుగురు ఎంపీలు మహారాష్ట్రకు చెందిన వారే ఉన్నారు.

## నకిలీ సర్టిఫికెట్ల ముఠా పట్టివేత

**హైదరాబాద్,జూలై26(నినాదం):** నగరంలో నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తున్న ఇద్దరిని శంషాబాద్ పోలీసులు పట్టుకున్నారు. అందిన సమాచారం మేరకు కేపీహెచ్‌బీలోని శ్రీ వ్యాస కన్సల్టెన్సీ పేరుతో నకిలీ బీకాం , బీటెక్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ఆకాసపు హరీష్ , మావూరి మహేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరికి విజయవాడకు చెందిన మోహన్ అనే వ్యక్తి సహాయం చేసినట్లు- పోలీసులు వివరించారు. సర్టిఫికెట్ల కోసం డబ్బులు వసూలు చేసి, అసలు ధ్రువపత్రాల్లేకుండానే 46 మందికి నకిలీ సర్టిఫికెట్లు-, 24 మంది వీటి ద్వారా విదేశాలకు ప్రయాణం చేశారని పోలీసులు గుర్తించారు. నిందితుల నుంచి 2 మొబైల్ ఫోన్లు, ఒక డెస్క్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. నకిలీ డాక్యుమెంట్ల ఆధారంగా విదేశీ వీసాలు పొందిన అభ్యర్థుల కోసం వివరాలు సేకరిస్తున్నారు. అనంతరం నిందితులను కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేటీఆర్ ,సీఎం రమేశ్.. ఆది శ్రీనివాస్ కీలక డిమాండ్

బీఆర్ఎస్ నేత కేటీఆర్ పై ఏపీ ఎంపీ సీఎం రమేశ్ చేసిన ఆరోపణలపై సమాధానం చెప్పాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం ఆది శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రమేష్ ప్రశ్నలకు కేటీఆర్ సమాధానం చెప్పాలని అన్నారు. సీఎం రమేష్ ఇంటికి కేటీఆర్ వెళ్లారా.. లేదా? అనేది తెలంగాణ ప్రజలకు వివరంగా చెప్పాలని అన్నారు. దమ్ముంటే కవిత, %జవీ% రమేష్ ప్రశ్నలకు కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లు అధికారంలో ఆంధ్రావాళ్లతో తిరిగింది మీరే కదా? అని అన్నారు. ఇకనైనా కేటీఆర్ పిచ్చి మాటలు మానుకోవాలని ఆది శ్రీనివాస్ హితవు పలికారు. "ఫ్యూచర్‌సిటీలో నాకు ఏ కాంట్రాక్ట్ రాలేదు. పెద్ద పెద్ద కంపెనీలు పోటీపడ్డాయి. నిబంధనల ప్రకారం రుత్విక్ కంపెనీకి టెండర్ వచ్చింది. వాస్తవాలు తెలియకుండా కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఢిల్లీలో నా ఇంటికి వచ్చింది కేటీఆర్ మర్చిపోయారా?. కవిత సహా ఎవరిపైనా విచారణ జరగకుండా చూడాలని అడగలేదా?. విచారణ ఆపేస్తే బీజేపీలో %దీ=రా%ను విలీనం చేస్తామనలేదా?' అని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ ఆరోపించిన విషయం తెలిసిందే.

# డిఎ శివకుమార్, సిద్ధరామయ్యల మధ్య తీవ్ర విభేదాలు

### ఢిల్లీలో ఇరు నేతల అధికారులు బాహాబాహీ
### ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

**న్యూఢిల్లీ, (నినాదం):**'సీఎం మార్పు' అంశంపై కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతున్న వేళ అనూహ్య ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని సిద్ధరామయ్య చెబుతున్నా.. తన చేతుల్లో ఏమీ లేదని డీకే శివకుమార్ అంటున్నా సీఎం పీఠం విషయంలో సిద్ధూ, డీకే వర్గాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో మరో కీలక విషయం తెరపైకి వచ్చింది. ఇటీవల దిల్లీలోని కర్ణాటక భవన్‌లో కర్ణాటక సీఎం, డిప్యూటీ- సీఎంల ప్రత్యేక అధికారులు పరస్పరం దాడి చేసుకున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీంతో కర్ణాటక ప్రభుత్వంలో లుకలుకలు మరోసారి బయటపడ్డాయి. పార్టీ వరాల ప్రకారం.. సిద్ధరామయ్య వద్ద ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న మోహన్‌కుమార్ అనే అధికారి తనను షూతో కొట్టినట్లు- శివకుమార్ వద్ద పనిచేసే ప్రత్యేక అధికారి ఆంజనేయ ఆరోపించారు. షూతో కొట్టి పార్టీ నేతల ముందు తన గౌరవానికి భంగం కలిగించి నందువల్ల.. అతడిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా మోహన్‌కుమార్‌కు పలువురు ఉన్నతాధికారులతో దురుసుగా ప్రవర్తించిన చరిత్ర ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని రెసిడెంట్ కమిషనర్ ఇమ్‌కోంగ్ల జమీర్ తెలిపారు.ఆంజనేయ తనతో దురుసుగా ప్రవర్తించినట్లు- సీఎం ప్రత్యేక అధికారి మోహన్‌కుమార్ ఆరోపించారు. ఆయనే తన ఛాంబర్‌లోకి వచ్చి బెదిరింపులకు పాల్పడ్డాడని తెలిపారు. అయితే ఈ ఘర్షణకు సంబంధించిన సీసీటీ-వీ ఫుటేజీని కార్యాలయంలోని అవుట్ సోర్సింగ్ సిబ్బంది తొలగించినట్లు- తెలుస్తోంది. ఈ విషయంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను అడుగగా ఇరువురు అధికారుల మధ్య జరిగిన ఘర్షణ విషయం తన దృష్టికి రాలేదని అన్నారు. అసలు ఏం జరిగిందో పూర్తి వివరాలు తెలుసుకున్నాక దీనిపై మాట్లాడతానని పేర్కొంటూ సమాధానం దాటవేశారు. అయితే పదోన్నతులు, పోస్టింగ్‌ల విషయంలో ఇరువురు అధికారుల మధ్య పలుమార్లు విభేదాలు తలెత్తినట్లు- పార్టీ వర్గాలు పేర్కొంటు-న్నాయి. రాష్ట్రంలో సీఎం మార్పు వార్తల వేళ ఈ ఘటన చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

## సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన షెడ్యూల్ ఖరారు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈ మేరకు సీఎంవో కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ఇవాళ (శనివారం జులై 26) రాత్రి 11 గంటలకు హైదరాబాద్ నుంచి సింగపూర్ బయలుదేరనున్నారు. 27వ తేదీ ఉదయం 6 గంటలకు సింగపూర్ ఎయిర్‌పోర్టుకు చంద్రబాబు బృందం చేరుకోనుంది. సీఎం చంద్రబాబుతోపాటు సింగపూర్ పర్యటనలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి.నారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొనున్నారు. బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌తో పెట్టుబడుల సాధన కోసం రేపటి నుంచి ఐదు రోజులపాటు సింగపూర్‌లో పర్యటించనున్నారు.

### కూటమి పాలనపై
# ప్రజల్లో సంతృప్తి
### వైకాపా హయాంలో భయంతో బతికారు
**మంత్రి కొల్లు రవీంద్ర**

**విజయవాడ,జూలై26(నినాదం):** రాష్ట్రంలో జరుగుతున్న సుపరిపాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ప్రజలు కూటమి పాలన పట్ల ఆనందంగా ఉన్నారని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే ప్రభుత్వం వచ్చిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వైకాపా హయాంలో ప్రజలు బాగా విసిగిపోయారని, ఏదైనా సమస్య చెప్పుకోవాలంటే భయపడే పరిస్థితి ఉండేదని తెలిపారు. మరోసారి వైకాపాకు అధికారం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా లేరని చెప్పారు. పెనమలూరు నియోజకవర్గంలోని కంకిపాడులో శనివారం ఆయన పర్యటించారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల స్పందన ఎలా ఉందని ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమించి, నిధులు సమకూర్చి రాష్ట్రాన్ని అభివృద్ధివైపు తీసుకెళ్తున్నారన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులను రహదారుల అభివృద్ధికి వినియోగించినట్లు- పేర్కొన్నారు. సుమారు 90 శాతం రహదారులను పూర్తి చేసినట్లు- వెల్లడించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి నాయకులు, కార్యకర్తలు ఇప్పటినుంచే సన్నద్ధం కావాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విస్తృతస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు కొండ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో భద్రతా బలగాల దాడులు

### పలు ప్రాంతాల్లో భారీగా ఆయుధాలు స్వాధీనం

**ఇంఫాల్,(నినాదం):** మణిపూర్‌లో భద్రతా బలగాలకు కీలక విజయం లభించింది. ఆ రాష్ట్రంలో గత రెండేళ్లుగా కొనసాగుతున్న హింసనను అడ్డుకుని, శాంతిభద్రతలను పునరుద్ధరించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్‌లో భద్రతా బలగాలు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాష్ట్రంలోని 5 లోయ ప్రాంత జిల్లాల్లో నిర్వహించిన ఆపరేషన్లలో భారత ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. నిఘా సమాచారం మేరకు ఆపరేషన్ నిర్వహించినట్లు- ఐజీ కబీబ్ తెలిపారు. మణిపూర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, అస్సాం రైఫిల్స్ సిబ్బంది ఇంఫాల్ తూర్పు,
ఇంఫాల్ పశ్చిమ, తౌబాల్, కాక్చింగ్, బిష్ణుపూర్ జిల్లాల్లో సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. 90 గన్స్, 728 రౌండ్ల మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆయుధాలలో మూడు ఆఔ సిరీస్ రైఫిల్స్, ఒక16 రైఫిల్, ఒక ఒకాఅ౹ఃూ లైట్ మెషిన్ గన్, ఐదు ఒకాఅ౹ఃూ రైఫిల్స్, నాలుగు సెల్ఫ్-లోడింగ్ రైఫిల్స్ (౹ఃూరలు) రైఫిల్, .303 క్యాలిబర్ నాలుగు రైఫిల్స్, ఏడు పిస్టల్స్ ఉన్నాయి.20 కార్బైన్‌లు, ఎనిమిది రైఫిల్స్, 20 సింగిల్-బోర్ యాక్షన్ గన్‌లు, మూడు యాంటీ--రియోట్ గన్‌లు, ఒక లాథోడ్ గన్, మూడు డబుల్-బ్యారెల్ గన్‌లు, ఆరు బోల్ట్ యాక్షన్ గన్‌లు, మూడు రెండు అంగుళాల మోర్టార్‌లు, స్థానికంగా తయారు చేసిన పైప్ గన్ ఉన్నాయి. ఇవే కాకుండా గ్రెనేడ్స్, మోర్టార్ షెల్స్, ఐఈడీలు, ట్యూబ్ లాంచర్లు, మ్యాగజైన్స్, వైర్‌లెస్ హ్యాండ్ సెట్స్ ఉన్నాయి.

## సిద్ధాంత రాజకీయలు లేవు.. స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తున్నాయ్

గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ-, ఇక్ఫై నిర్వహించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారక అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమెక్రసీ తొలి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో కేవలం సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో ఆయన 40 ఏళ్ల పాటు- అజాతశత్రువుగా ఉన్నారని కొనియాడారు. సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. సంస్కరణల అమలుకు జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవారన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమేనన్నారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని జైపాల్ రెడ్డి చెప్పుండేవారని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మేం ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఐడియోలాజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని.. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయపడ్డారు.

# రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి

### 6 వేల కోట్లతో ప్రధాని మోడీ దృష్టికి ప్రతిపాదనలు
### ఎంపీ వల్లభనేని బాలసౌరి బాలశౌరి వెల్లడి

**మచిలీపట్నం,జూలై26(నినాదం):** బందరు పార్లమెంటు పరిధిలో రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ఢిల్లీ స్థాయిలో కృషి చేస్తున్నామని ఎంపీ వల్లభనేని బాలసౌరి అన్నారు. ప్రజల త్రాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి 6 వేల కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలను ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ వెల్లడించారు. మండలంలోని అంగులూరు గ్రామంలో ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.32 లక్షల ఎన్ హెచ్ పి సి సంస్థ సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ- హాల్ ను ఎమ్మెల్యే రాముతో కలిసి, ఎంపీ బాలసౌరి ప్రారంభించారు. పర్యటనలో భాగంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ బాలసౌరి మీడియాతో మాట్లాడారు.. పార్లమెంటు పరిధిలోని రోడ్లు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దఅష్టి పెట్టినట్లు- తెలిపారు. ముఖ్యంగా కృష్ణానదికి ఆనుకొని ఉన్న ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రజాప్రతినిధులందరం ఉమ్మడిగా కఅషి చేస్తున్నామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా రూరల్



డెవలప్మెంట్ శాఖ ఆధ్వర్యంలో 6వేల కోట్లతో వాటర్ ప్రాజెక్టు నిర్మాణానికి అంచనాల రూపొందించామని, ఈ ప్రాజెక్టును ప్రధాని మోడీ దఅష్టికి తీసుకెళ్లగా ఆయన కూడా సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ బాలసౌరి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం, కేంద్ర సంస్థల సహకారంతో ఈ మెగా ప్రాజెక్టు కార్యరూపం దాల్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. మచిలీపట్నం పార్లమెంటు- పరిధిలోని రోడ్ల సమస్యలను సీఎం చంద్రబాబు, డిప్యూటీసీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు- పేర్కొన్నారు. రాబోవు రెండేళ్లలో అన్ని రహదారులతో పాటు-గా, రైతులకు ఉపయోగపడేలా డొంక రోడ్లను కూడా అభివఅద్ధి చేసేందుకు ప్రతిపాదనల రూపొందించినట్లు- ఆయన చెప్పారు. ప్రజల విజ్ఞప్తుల మేరకు రైల్వే సమస్యలపై త్వరలో అధికారులతో సమావేశం నిర్వహించి... పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కొన్ని కారణాలతో ఆగిన మచిలీపట్నం తిరుపతి -ట్రైన్ త్వరలో తిరిగి ప్రారంభం అవుతుందని ఎంపీ బాలసౌరి వెల్లడించారు. 18 కోట్ల నిధులతో గుడివాడ మెయిన్ రోడ్డు అభివఅద్ధి పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, బైపాస్ రోడ్డు సమస్యను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దఅష్టికి తీసుకెళ్లానని ఆ సమస్యను కూడా పరిష్కరిస్తానన్నారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ సోదరుడు ఎంపీ బాలసౌరి సహకారంతో రానున్న రోజుల్లో గుడివాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా అపరిష్కఅతంగా ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటు-న్నట్లు- పేర్కొన్నారు. గుడివాడ అభివఅద్ధికి సహకరిస్తున్న ఎంపీ బాలసౌరికు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు. రాబోవు రోజుల్లో గుడివాడ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము తెలిపారు. గ్రామ పర్యటనలో పాల్గన్న ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము వెంట పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొనగా.... వీధి వీధినా ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా గ్రామంలోని స్వర్గీయ భారతరత్న అంబేద్కర్, స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాలకు నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి నాయకులు సాయన పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

## 30న నిసార్ రాకెట్ ప్రయోగం

### అమెరికాతో సంయుక్తంగా తయారీ
### క్రయోజనిక్ ఇంజన్ సాంకేతికతలో భారత్ విజయం

**బెంగళూరు, (నినాదం):** భారత్, అమెరికా కలిసి సంయుక్తంగా తయారు చేసిన 'ఎర్త్ ఇమేజింగ్ శాటిలైట్ అయిన సింథటిక్ ఎపర్చర్ రాడార్ శాటిలైట్ ప్రయోగానికి సిద్ధంగా ఉంది. ఇది ఒక సాంకేతిక అద్భుతం, గేమ్ ఛేంజర్‌గా మారుతుందని చెబుతున్నారు.ప్రకృతి వైపరీత్యాలు నుంచి ప్రాణాలను కాపాడేందుకు ఈ శాటిలైట్ ఉపయోగ పడుతుంది. 1.3 బిలియన్ డాలర్ల పైగా ఖర్చుతో భారత్, అమెరికాలు కలిసి ఈ శాటిలైట్‌ని రూపొందించాయి.భారత్‌లోని శ్రీహరికోట లాంచింగ్ సెంటర్‌నుంచి ఈ ఉపగ్రహ ప్రయోగం జరుగుతుంది. భారతీయ రాకెట్ ద్వారా నిసార్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. ఒకప్పుడు, 90లలో అమెరికన్లు ఈ రాకెట్ అభివృద్ధిని దెబ్బతీయాలని చూశారు, ఇప్పుడు అదే రాకెట్ ద్వారా నిసార్ అంతరిక్షంలోకి ప్రవేశపెట్టబడుతుంది.జూలై 30న ఈ రాకెట్ శ్రీహరికోట నుంచి లాంచ్ చేయబడుతుంది.ఇస్రో చెబుతున్న దాని ప్రకారం.. నిసార్ ఉపగ్రహం 2392 కిలోల బరువు ఉంటుంది. 12 రోజుల వ్యవధిలో ఇది మొ త్తం భూమిని అన్ని వాతావర ణాలు, పగలు, రాత్రుల్ని స్కాన్ చేసి డేటా ఇస్తుంది. నిసార్ భూమి ఉపరితలంపై మార్పు లను, మంచు పలకల కదలికలు, వృక్ష సంపద మార్పులు చేర్పులను గుర్తించగలదు. దీనిని జియోసింక్రో నస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మార్క్ 2 రాకెట్ ఉపయోగించి ప్రయోగిస్తారు. ఇది దేశీయంగా అభివృద్ధి చేసిన క్రయోజ నిక్ ఇంజన్‌తో పనిచేసే రాకెట్. 90లలో ఈసాంకేతికత భారత్‌కు రష్యా నుంచి అందకుండా అమెరికా అడ్డుకుంది. ఎక్కువ బరువు ఉండే, ఎర్త్ సింక్రోనస్ ఆర్బిట్‌లో ఉపగ్రహా లను ప్రవేశపెట్టడానికి భారీ రాకెట్లు అవసరం అవుతాయి. ఇది క్రయోజనిక్ టెక్నాలజీ ఉపయోగించుకుంటుంది.భారత్ సొంతగా తన క్రయోజనిక్ టెక్నాలజీని అభివృద్ధి చేసుకునేందుకు 20 ఏళ్లు కష్టపడింది. అమెరికా తిరస్కణలు భారత్‌ని మరింత సమర్థంగా పని చేసేలా చేసింది. ఈ టెక్నాలజీ పొందకుండా భారత్‌పై ఆంక్షలు, ఒత్తిడిని కూడా ప్రయోగించింది. భారత శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడి ఈ టెక్నాలజీని అభివృద్ధి చేశారు. ప్రస్తుతం, ఈ నిసార్ శాటిలైట్‌ని జీఎస్ఎల్వీ మార్క్ -2 రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నారు. దీనికి స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్లను వాడుతున్నారు. చివరకు అమెరికా అహంకారాన్ని భారత్ సవాల్ చేసి ఈ టెక్నాలజీని సాధించింది. నిసార్ నాసా, ఇస్రోల 50:50 శాతం భాగస్వామ్యంతో తయారవుతోంది. నిసార్ ప్రాజెక్ట్ కోసం భారత్ ఏకంగా రూ. 800 కోట్లు-ఖర్చు చేసింది.ఈ శాటిలైట్ భూమి, మంచు ఉపరితలాలను ప్రతి 12 రోజులకు రెండుసార్లు స్కాన్ చేస్తుంది. భారత్ ఎస్-బ్యాండ్ రాడార్‌ను అందించడమే కాకుండా, రాకెట్ లాంచింగ్, ప్రయోగ సేవలను కూడా అందిస్తోంది. నిసార్ నిర్మాణానికి దాదాపుగా 11 ఏళ్లు పట్టింది.

### డిజిపి ముందు పలువురు
## మావోల లొంగుబాటు

**విజయవాడ,(నినాదం):** పలువురు మావోయిస్టులు శనివారం ఉదయం ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఎదుట లొంగిపోయారు. వారి వివరాలను డీజీపీ మీడియాకు వివరించారు. లొంగిపోయిన వారిలో రామకృష్ణ, అరుణ ఉన్నారని పేర్కొన్నారు. ఏవోబీ పరిధిలో భారీ డంప్‌ను స్వాధీనం చేసుకున్నట్లు- డీజీపీ తెలిపారు. ఏకే 47, హ్యాండ్ గ్రనేడ్లు, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్న వాటిలో ఉన్నాయన్నారు. మావోయిస్టుల కదలికలపై ఎప్పటిక ప్పుడు సమాచారం అందుకుని జాయింట్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నా మని తెలిపారు. రాష్ట్రానికి చెందిన దాదాపు 21 మంది ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ వివిధ రాష్ట్రాల్లో మావో యిస్టు సభ్యులుగా పనిచేస్తున్నారని చెప్పారు. మావోయిస్టులంతా జనజీవన స్రవంతిలోకి వచ్చి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

# గత వైసీపీ ప్రభుత్వంపై మంత్రి సవిత సంచలన వ్యాఖ్యలు

వినుకొండ: వైసీపీ పాలనంతా అవినీతి మయమని, ఐదేళ్లలో స్కామ్ లే స్కామ్ లని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత విమర్శించారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. వినుకొండ నియోజకవర్గంలో వెంకుపాలెం నుంచి నరగాయపాలెం వరకు రూ.4 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును, మార్కాపురం ఆర్ అండ్ బి రోడ్డు నుంచి దొండపాడు వరకు రూ.6.15 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి మంత్రి సవిత శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ.. వైఎస్ జగన్ అసమర్థ, అవినీతి పాలన వల్ల 2019-24 మధ్య కాలంలో ఎన్నో స్కామ్ లు జరిగాయన్నారు. సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామన్నారు. వినుకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని మంత్రి సవిత



వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అశోక్ రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీగిరీకి కొత్త భాష్యం

**హైదరాబాద్,(నినాదం):** కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగా ణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నట్లు చెప్పారు.తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మన సంప్రదాయాలు, కట్టు బాట్లపై అవగాహన కల్పిం చుకోవడమే లీడర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొంపల్లి శ్రీ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న లీడర్ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడారు. జాగృతి కార్యకర్తలకు మానవీయ, సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అలాగే నాయకత్వ లక్షణాలు ఎలా ఉండాలో ఆమె వివరంగా తెలిపారు. ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి. తల్లి గర్భంలో నుంచి ఎవరూ నాయకత్వ లక్షణాలతో పుట్టరు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందు కెళ్లేవాడే నాయకుడవుతాడు తప్ప.. మూస పద్ధతిలో కొనసాగేవాడు నాయకుడు కాలేడని అన్నారు. సామాజిక స్పృహ కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ 11 స్థానంలో ఉందని ఓ సర్వేలో తేలింది. తోటివారి గోప్యతకు, మర్యాదకు భంగం వాటిల్లకుండా పదునైన విమర్శలు చేయడం నేర్చుకోండి. పక్కవాడిని తిడుతున్నారంటే కంటెంట్ లేనట్లు అర్థం. మహాత్మాగాంధీ ఎప్పుడూ ఎమ్మెల్యే గానో, ఎంపీగానో లేరు. కానీ, ఇప్పటికీ ఆయన్ని గుర్తు చేసుకుంటాం. సాంస్కృతిక నేపథ్యం లేకుండా ఏ జాతీ మనుగడ సాధించలేదు. సాంస్కృతిక నేపథ్యం లేని జాతి.. పునాది లేకుండా కట్టిన బిల్డింగ్ లాంటిది. తెలంగాణ జాతికి అద్భుతమైన నేపథ్యం ఉంది. దానిని పరిరక్షించేందుకే 'జాగృతి' పని చేస్తుంది. తెలంగాణ ఉద్యమ కాలంలో యాసను అవహేళన చేసిన ఓ వ్యక్తికి నంది అవార్డు ఇవ్వడాన్ని నిరసించిన ఒకే ఒక సంస్థ తెలంగాణ జాగృతి. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యక్తులైనా, ఎంత పెద్ద సమస్య అయినా ఎదురొడ్డి నిలిచిన సంస్థ ఇది. తెలంగాణ రాకముందు రాష్ట్రం కోసం పని చేశాం. వచ్చిన తర్వాత ప్రజల అభివృద్ధి కోసం పని చేశాం. రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే తెలంగాణ జాగృతి ఊరకోబోదని కవిత అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యవస్థతోనైనా, ఎంతటి పెట్టుబడి వ్యవస్థతోనైనా జాగృతి నిలబడి పోరాడిందని కవిత పేర్కొన్నారు. జాగృతి లాంటి సంస్థలు తరచూ పుట్టవు, పుట్టినవి చరిత్రలో నిలవడం చాలా అరుదని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక సంస్థ మాత్రమే కాక, ఒక ఉద్యమంగా ప్రజలలో పెంపొందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోందని చెప్పారు. అలాగే, నాయకత్వం అంటే హోదా కాదు.. ప్రజా స్పృహ అని పేర్కొన్నారు. ఇంట్లో ఉండే ఇల్లాలు మొదటి లీడర్.. అని మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఇంట్లో ప్రతి ఒక్కరి అవసరాలను ముందుగా గుర్తించి, తగినంత జాగ్రత్త తీసుకునే మహిళలే నిజమైన నాయకులు అని చెప్పుకొచ్చారు. అదే విధంగా, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని.. పరిష్కార మార్గాలు అన్వేషించే వాడే నిజమైన నాయకుడని ఆమె అభిప్రాయపడ్డారు. సామాజిక స్పృహే మంచి నాయకుడి ప్రథమ లక్షణమని కవిత అన్నారు. మన ఇంట్లో ఉన్న చెత్తను పక్కింట్లో వేయకుండా చూసుకోవడమే సామాజిక స్పృహ అంటూ ఉదాహరణతో వివరించారు. జాగృతి కార్యకర్తలు ఈ స్పృహతో సేవా మార్గంలో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. బయట కొన్ని విమర్శలు, అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, జాగృతి కార్యకర్తలు సంయమనం పాటించాలని సూచించారు. వల్గర్ భాషను వాడకుండా, విషయపరమైన పదునైన సమాధానాలు ఇవ్వగలిగినవారే నిజమైన నేతలు అవుతారని వివరించారు. మహాత్మా గాంధీ చెప్పిన అహింసా సిద్ధాంతాన్ని పాటించాలనీ, ధైర్యానికి ఉదాహరణగా సుభాష్ చంద్రబోస్ ని మనసులో ఉంచకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఏ ప్రయోజనాల కోసం కాదని, కేవలం సమాజానికి మంచి నాయకత్వం అందించాలనే దృష్టితోనే జరుపుతున్నామని ఆమె స్పష్టం చేశారు. ఎవరైనా నాయకత్వం పొందాలనుకుంటే.. జాగృతి వాళ్ల వెంట నిలుస్తుందని స్పష్టం చేశారు. బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల మహిళలు, యువత రాజకీయంగా ఎదగడానికి జాగృతి ఒక గొప్ప వేదికగా మారుతుందని ఆమె పేర్కొన్నారు.

IN THE COURT OF HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE: RANGAREDD DYDISTRICT AT: HAYATHNAGAR
O.S. No. 452 OF 2025

BETWEEN:
1. LakumolaBhaskar S/o LakumolaYadaiah, Aged about 39 years, Occ: Pvt employee, R/o H.No.3-4-937/1/A, Barkatpura, Ratnanagar, Hyderabad - 500027
2. Darshanam BhagyaLatha , C/o Darshanam Jag Jeevan Ram, Aged About: 44 years, Occ: Housewife R/o. H.No. 3-4-63/19/50, Sri Ramanapuram, Amberpet - 500013 --- Plaintiff

AND
1. The Tahsildar, Hayathnagarmandal, Rangareddy District.
2. All concerned --- Defendants

TO All concerned --- Defendant No. 2

Please take notice that the above suit is filed by the plaintiffs to declare them as legal heirs of **Late LakumolaYadaiah. LakumolaYadaiah has acquired immovable property of an open plot bearing no.108,survey num:38, measuring 202 Sq. yards situated at " Torrur Village " Hayathnagar Revenue Mandal, Ranga Reddy District.registered sale deed bearing Doc. No Doc. No.8453 of 2000 on 24.10.2000 at Sub-Registrar Hayathnagar** if any person/s having any objection / claims kindly appear either in person or through an advocate in the above said court on 29-7-2025 at 10-30 a.m. as otherwise the matter will be decided accordingly.

**// By Order of Court//**

**KADIRE AJITH REDDY**
ADVOCATE,
O/O H.No.16-2-705/20,
Near Mumtaz college,
Professors colony,
Malakpet, HYD. -36
PH : 8801702404

IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI
O.S. NO. 449 OF 2025

Between:
SMT. JANGILI UMA RANI YADAV @ JANGILI UMA & OTHERS ...PLAINTIFFS
AND
THE TAHSILDAR, MEDIPALLY MANDAL, MEDCHAL MALKAJGIRI DISTRICT & ANOTHER ....DEFENDANTS

NOTICE

TO
ALL CONCERNED
Please take notice that the above-named Plaintiffs filed the above suit for declaration to declare the Plaintiffs as sole and surviving legal heirs of the deceased Sri. Jangili Shankar Yadav @J. Shankar, S/o. Sri. Jangili Narsimha Yadav @ Narsimha,in respect of the suit schedule property, and the same is posted on 06-08-2025 for your appearance. Therefore, make it convenient to present yourself either in person or through advocate before the abovementioned court on 06-08-2025 at 10.30 A.M., otherwise the matter will be decided as per law in your absence.

SUIT SCHEDULE PROPERTY
All that a ground floor house bearing H. No. 17-39 (Old No. 7-20), consisting plinth area of 1260 sq. feet, constructed in the Plot No. 73, in Sy. Nos. 8, 9, & 65, admeasuring 200 square yards or 161.2 sq. Mtrs., situated at Kamala Nagar, Medipally Village & Mandal, within Peerzadiguda Municipal Corporation, Medchal Malkajgiri District (formerly under Peerzadiguda Gram Panchayat, Uppal Mandal, Ranga Reddy District), and bounded as follows:
NORTH :PLOT NO.74, SOUTH:PLOT NO.72,EAST:PLOT NO.80,WEST:30' WIDE ROAD

**(BY ORDER OF THE HON'BLE COURT)**
SD/-
**B. MAHIPAL REDDY** Advocate
(TS/1720/1999) MRB LAW OFFICE
H. No. 3-11-71/A, Gokhale Nagar,
Ramanthapur, Hyderabad-500013
Phone Number: 98486 36065

## అధికారులతో ఎమ్మెల్యే జారె సమీక్షా సమావేశం



**దమ్మపేట, జులై 26(నినాదం):** గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని అశ్వారావుపేట శాసనసభ్యు జారె ఆదినారాయణ సూచించారు. ఈ మేరకు శనివారం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. భారీ వర్షాల నేపథ్యంలో మున్సిపల్ ఆర్డబ్ల్యూఎస్ వాటర్ వర్క్స్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖల సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేయాలని తెలిపారు. లోతట్టు ఇతర ప్రాంతాల్లో ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ బృందాలు, ఇతర విభాగాలు అప్రమత్తంగా ఉండాలని, వర్ష ప్రభావం వల్ల సమస్యలు ఎక్కువగా ఉండే ప్రాంతాల నుండి పిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి తగిన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## వాహనదారులు, ప్రజల సమస్య తీర్చిన సిద్ధనోళ్ల సంజీవరెడ్డి




**కుత్బుల్లాపూర్, జూలై 26 ( నినాదం):** హైదరాబాద్ మహానగరంతో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. చాలా చోట్ల వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే సీన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కూడా జరిగింది. 125 డివిజన్ గాజులరామారం చిత్తారమ్మ ఆలయం వెనుక వైపు వర్షం నీటితో రోడ్డు నిండిపోయింది. నాలా బ్రిడ్జ్ పైన వర్షం కాంఇంగా మెయిన్ రోడ్డులో రెండు అడుగుల మేర వాన నీరు నిలిచిపోవడంతో స్థానికులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం గమనించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి హైడ్రా సిబ్బందిని పిలిచి నిలిచిపోయిన వర్షపు నీటిని తొలగించారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ సిద్ధనోళ్ల సంజీవ రెడ్డిని అభినందించారు.

# సన్న వడ్ల బోనస్ కోసం.. దిగులు పడుతున్న రైతన్న

**యాసంగి సీజన్ ముగిసి రెండు నెలలు**
**బోనస్ కోసం రైతుల ఎదురుచూపులు**
**విక్రయించిన ఒక్క రైతుకు నేటికి బోనస్ రాలేదు**
**రైతులు 1034 మంది, బోనస్ రూ.2,11,45,550**



**కమలాపూర్ జులై 26 (నినాదం):** రైతులు సన్న వడ్లు పండిస్తే బోనస్ కలిసి వస్తుందని ఆశపడి పంట పండించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి రెండు నెలలు గడిచినా ప్రభుత్వం ఇస్తామన్న బోనస్ డబ్బులు నేటికి ఒక్క రైతు ఖాతాలో కూడా జమ కాలేదని మండలంలోని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రబీ సీజన్ లో మండలంలో వరి సాగు అధికంగా చేశారు. గత యాసంగి సీజన్ లో కమలాపూర్ వ్యవసాయ సహకార సంఘము ఆధ్వర్యంలో మండలంలో 14 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 4270మంది రైతుల నుండి 1 లక్షా 54 వేల 443 క్వింటాళ్ల వరి దాన్యం కొనుగోలు చేశారు.అందులో 659 మంది రైతులు 30,448 క్వింటాళ్ల సన్న వడ్లు కాగా,3611 మంది రైతుల నుండి 1,23,995 క్వింటాళ్ల దొడ్డు వడ్లు కొనుగోలు చేశారు. మండల ఇందిరా క్రాంతి పథకం మహిళా సంఘాల ఆధ్వర్యంలో మండలంలో 7 వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 1681 మంది రైతుల నుండి 67 వేల 202 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేశారు. అందులో 375 మంది రైతులు 11843 క్వింటాళ్లు సన్న వడ్లు కాగా, దొడ్డు వడ్లు 1306 మంది రైతుల నుండి 55 వేల 359 క్వింటాళ్ల దొడ్డు వడ్లు కొనుగోలు చేశారు. వీటిలో 42 291 క్వింటాళ్ల సన్న వడ్లు అమ్మిన 1034 మంది రైతులకు 2,11,45,500 రూ బోనస్ ప్రభుత్వం నుండి రైతులకు రావలసి ఉంది.క్వింటాల్ వడ్లకు గిట్టుబాటు ధరతో పాటుగా 500 రూ బోనస్ కలిసి వస్తుందని సన్న చిన్నకారు రైతులు సన్న వడ్ల వైపు గతంలో కంటే ఈసారి ఎక్కువగా మొగ్గు చూపి సన్న వడ్లు పండించారు. కాని గత యాసంగి సీజన్ ముగిసి రెండు నెలలు గడుస్తున్నా బోనస్ డబ్బులు రైతులకు చెల్లించాలని ప్రభుత్వం నేటికి ఆలోచన చేయకపోవడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. దొడ్డు వడ్లకన్నా పెట్టు బడి ఎక్కువ అయి తక్కువ దిగుబడి వస్తుందని తెలిసి ప్రభుత్వం ఇచ్చే 500 రూ బోనస్ కు ఆశపడి సన్న వడ్లు పండించామని పలువురు రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. అంతే కాకుండా దొడ్డు రకం వడ్లతో సన్న వడ్ల పంట పోల్చితే సన్నవడ్ల పంటకు తెగుళ్లు అధికంగా ఆసిస్తాయి.దింతో రోగ నిరోధక మందులు దొడ్డు రకాల కంటే ఎక్కువసార్లు మందులు పిచికారి చేయాల్సి వస్తుదన్నారు.దొడ్డు వడ్లు ఎకరాకు 25 నుండి 30 క్వింటాళ్ల వరకు పంట దిగుబడి వస్తే సన్నవడ్లు ఎకరాకు 20 క్వింటాళ్ల వరకే దిగుబడి వస్తుంది.అదేవిధంగా దొడ్డు రకం వడ్ల పంట ఎకరాకు సాగుకు 10 నుండి15 వేల రూ ఖర్చులు పెట్టుబడి పెడుతుండగా అదే సన్న వడ్ల పంటకు ఎకరా సాగుకు 20 వేల రూ పెట్టుబడి పెడుతున్నామని రైతులు వాపోతున్నారు.సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూ బోనస్ డబ్బులు అదనంగా వస్తాయని ఆశపడి సన్నాలు సాగు చేస్తే నేటికి బోనస్ డబ్బులు రాక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బోనస్ డబ్బులు రైతులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# అన్నవాహిక, జీర్ణకోశ క్యాన్సర్ల సర్జరీలపై 'యశోద'లో జాతీయ సదస్సు ప్రారంభం

**అత్యాధునిక శస్త్ర చికిత్సలపై భారతదేశంలోనే మొదటి జాతీయ సదస్సు**
**500 మందికిపైగా సర్జన్లతో విజయవంతం**






**హైదరాబాద్, జులై26,(నినాదం):** యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీలోని సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ & రోబోటిక్ సైన్స్ విభాగం "GI-ఫోకస్" పేరుతో రెండు రోజుల జాతీయ "కాన్ఫరెన్స్ & లైవ్ వర్క్ షాప్"ను నిర్వహించడం జరిగింది. ఈ జాతీయ కాన్ఫరెన్స్ & లైవ్ వర్క్ షాప్ లో అన్నవాహిక నుండి గ్యాస్ట్రిక్ క్యాన్సర్‌లపై దృష్టి సారించి జీర్ణ-ఉదరకోశ క్యాన్సర్ శస్త్ర చికిత్సలు & అప్పర్ గ్యాస్ట్రోఇంటెస్టినల్ క్యాన్సర్ వరకు, గ్యాస్ట్రోఇంటెస్టినల్ వైద్య రంగంలో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వైద్య విధానాలను దేశంలోనే ప్రసిద్ధ జాతీయ సర్జికల్ గ్యాస్ట్రో, సర్జికల్ ఆంకాలజీ & జనరల్ సర్జరీ రంగాల నుండి 500 మందికి పైగా సర్జన్లతో ప్రత్యక్ష లైవ్ వర్క్ షాప్ & ఇంటరాక్టివ్ శిక్షణా సెషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్. జి.ఎస్. రావు మాట్లాడుతూ , అధునాతన లాపరోస్కోపిక్ మరియు రోబోటిక్ సర్జికల్ ఎక్సలెన్స్ ద్వారా మాత్రమే కాకుండా, వైద్య నిపుణులతో వారి అనుభవాలను పంచుకునే ఈలాంటి వేదికల ద్వారా కూడా రోగికి మెరుగైన ఫలితాలను అందించవచ్చని ఇలాంటి సదస్సులు నిరుపిస్తున్నాయని అన్నారు. ప్రత్యేక సంరక్షణ అవసరమయ్యే వ్యాధుల పెరుగుదల, సంక్లిష్టతకు ప్రతిస్పందనగా, యశోద హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో బారియాట్రిక్, హెర్నియా, ప్యాంక్రియాస్, రోబోటిక్ మరియు లివర్ క్లినిక్‌లతో సహా స్పెషాలిటీ క్లినిక్‌లను ప్రారంభించినట్లు తెలిపారు. "GI ఫోకస్" - జీర్ణ-ఉదరకోశ క్యాన్సర్స్ శస్త్ర చికిత్సలు, క్యాన్సర్ నిర్వహణ మరియు శస్త్రచికిత్స ఖచ్చితత్వం కోసం జాతీయంగా గుర్తింపు పొందిన లెర్నింగ్ ఎకోసిస్టమ్‌ను నిర్మించడానికి దీర్ఘకాలిక దృష్టికి ఈ సదస్సు నాంది పలికిందని డాక్టర్. జి.ఎస్. రావు అన్నారు. యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ, సీనియర్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ & రోబోటిక్ సర్జన్, డాక్టర్. విజయకుమార్ బడా , మాట్లాడుతూ.. "గ్యాస్ట్రోఇంటెస్టినల్ ఫోకస్" అనేది జీర్ణశయాంతర ఉదరకోశ క్యాన్సర్ నిర్వహణలో అత్యాధునిక క్లినికల్ ఆవిష్కరణ. ఈ రెండు రోజుల జాతీయ "కాన్ఫరెన్స్ & లైవ్ వర్క్ షాప్"లో గ్యాస్ట్రోఇంటెస్టినల్ వైద్య రంగంలో అందుబాటులోకి వచ్చిన అధునాతన జీర్ణ-ఉదరకోశ శస్త్రచికిత్స వ్యూహాలు, మల్టీమోడల్ చికిత్స ప్రణాళికపై నిపుణుల నేతృత్వంలోని లైవ్ సెషన్లు యువ సర్జన్లకు ఒక గొప్ప వేదిక అని అన్నారు. ఈ సదస్సులో A నుండి Z వరకు అన్నవాహిక మరియు కడుపు క్యాన్సర్‌కు అత్యాధునిక రోబోటిక్, లాపరోస్కోపిక్ మరియు ఓపెన్ టెక్నిక్ ద్వారా అనేక గ్యాస్ట్రో సర్జరీలు విజయవంతంగా ఏలా నిర్వహించాలో ఈ సదస్సుకు హాజరైన యువ సర్జన్లకు (ప్రత్యక్ష) లైవ్ సర్జికల్ వర్క్ షాప్ ద్వారా వివరించడం జరిగింది. ఇక్కడ ఆపరేటింగ్ సర్జన్లు GI శస్త్రచికిత్సలలో ఉన్న వివిధ సంక్లిష్టతలను అర్థం చేసుకోవడంతోపాటు సర్జికల్ గ్యాస్ట్రో వైద్య రంగంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ జాతీయ వైద్య నిపుణులతో వారి అనుభవాలను పంచుకునే విధంగా ఈ రెండు రోజుల జాతీయ సదస్సు మరియు లైవ్ వర్క్ షాప్ రుపొందించడం జరిగిందని డాక్టర్. విజయకుమార్ బడా తెలియజేసారు.

# విరించి హాస్పిటల్‌లో 'వెయిట్ లాస్ మేనేజ్‌మెంట్‌లో తాజా పురోగతులు' సదస్సు విజయవంతం



**డా. కృష్ణమోహన్ యార్లగడ్డ**
డైరెక్టర్, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, మినిమల్ యాక్సెస్ మరియు బారియాట్రిక్ సర్జరీ
విరించి హాస్పిటల్స్

**హైదరాబాద్, జులై26,(నినాదం):** ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడంలో ముందున్న విరించి హాస్పిటల్స్, 'విరించి నాలెడ్జ్ ఎన్‌క్లేవ్ – కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ (సీఎంఈ)' లో భాగంగా "వెయిట్ లాస్ మేనేజ్‌మెంట్‌లో తాజా పురోగతులు" అనే అంశంపై విజయవంతంగా ఒక సదస్సును నిర్వహించింది. జూలై 26, 2025న సాయంత్రం 7:00 గంటలకు తాజ్ దక్కన్‌లో జరిగిన ఈ సదస్సు స్థూలకాయ నిర్వహణలో తాజా ఆవిష్కరణలు మరియు బహుళ-క్రమశిక్షణ విధానాలపై దృష్టి సారించింది. ఈ సదస్సులో స్థూలకాయం మరియు దాని సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులైన సిస్టమిక్ హెల్త్ రిస్కులు (కార్డియోవాస్కులర్, మెటబాలిక్, రెస్పిరేటరీ, ఆర్థోపెడిక్, మూత్రపిండాలు, మరియు మానసిక రుగ్మతలు) వంటి వాటిపై సమగ్ర చర్చ జరిగింది. స్థూలకాయాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రస్తుత సాక్ష్యాధార-ఆధారిత వ్యూహాలను నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిపుణులు హాజరయ్యారు, వారు స్థూలకాయ నిర్వహణలో వారి క్లినికల్ అంతర్దృష్టులను మరియు వైద్య, శస్త్రచికిత్సా, మరియు పోషకాహార విధానాలను పంచుకున్నారు. డాక్టర్ వై. కృష్ణమోహన్ రెడ్డి (సీనియర్ కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ మరియు రోబోటిక్ మరియు లాపరోస్కోపిక్ బారియాట్రిక్ సర్జన్), కనీస ఇన్వాసివ్ బారియాట్రిక్ సర్జరీ, రోగి ఎంపిక ప్రోటోకాల్‌లు మరియు శస్త్రచికిత్స అనంతర నిర్వహణలో ముఖ్యమైన ఆవిష్కరణలను ప్రదర్శించారు. డాక్టర్ జె. వెంకట్ ప్రసాద్ (సీనియర్ కన్సల్టెంట్ ఎండోక్రినాలజిస్ట్), స్థూలకాయ నిర్వహణలో ఫార్మకోలాజిక్ జోక్యాలలో (జీఎల్పీ-1 రిసెప్టర్ అగోనిస్ట్‌లు మరియు సెమాగ్లుటైడ్, టిర్జెపాటైడ్ వంటివి) మరియు జీవక్రియ సిండ్రోమ్‌ను నిర్వహించడంలో పురోగతులను చర్చించారు. డాక్టర్ బి. బేతుల్ అరుం ఖాన్ (సీనియర్ కన్సల్టెంట్ డైటీషియన్), స్థిరమైన బరువు తగ్గించే ప్రణాళికల కోసం సరైన యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ ఆహారం, కేలరీల గణన, మధ్యంతర ఉపవాసం మరియు వ్యక్తిగతీకరించిన పోషకాహార ప్రణాళికలపై ఆధారిత అంతర్దృష్టులను అందించారు. ఈ సీఎంఈ సెషన్ స్థూలకాయ నిర్వహణకు సంబంధించిన బహుళ-క్రమశిక్షణ విధానం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. స్థూలకాయం పెరుగుతున్న ప్రపంచ సమస్యగా ఉన్నందున, వైద్య, ఔషధ, జీవసంబంధ, మరియు సాంకేతిక సాధనలను ఏకీకృతం చేయడం అవసరాన్ని నిపుణులు స్పష్టం చేశారు. భాగస్వాములు అందించిన నిపుణుల మార్గదర్శకత్వం మరియు నిపుణుల దృక్కోణాలను అభినందించారు, ఇది స్థూలకాయ నిర్వహణలో వారి జ్ఞానాన్ని మరియు నైపుణ్యాన్ని మరింత పెంచడానికి దోహదపడిందని యాజమాన్యం తెలిపింది.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**మహేశ్వరం, జులై 26 (నినాదం):** శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అమ్రాబాద్ మండల కేంద్రంలో హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు అమ్రాబాద్ పోలీస్ స్టేషన్లో సీఐ శంకర్ నాయక్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌరవప్రదమైన హోదాలో ఉండి హోదాకు దగ్గర మాటలు పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడడం చట్ట విరుద్ధమని ఈ వాక్యానుల పై ఇలాంటి అసత్య ఆరోపణలను తెలంగాణ ప్రజలను గందరగోళానికి గురి చేయడం శాంతిభద్రతలకు ముప్పు కలిగించవచ్చు ఈ వ్యాఖ్యానాలను ఉపసంహరించుకొని సీఎం కు క్షమాపణ చెప్పాలి లేనియెడల పాడి కౌశిక్ రెడ్డి పై చట్ట విరుద్ధంగా కఠిన చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యు ఐ నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు మండలి



శివ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, లడ్డు యాదవ్, అవుట వెంకటేష్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు, హనుమంతు, బియ్యని అనిల్, ప్రభాకర్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు..

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015,

అనుబంధం-4 (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, దిగువ తెలిపిన రుణగ్రహీత/లకు/హామీదారు/ల/కు డిమాండ్ నోటీసును జారీ చేసినారు. సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల తర్వాత రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని **భౌతికముగా** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లకు/హామీదారు/ల/కు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | దరఖాస్తు నెం. రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతలు పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం | తేది నాటికి బకాయి మొత్తం | భౌతిక స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ అంజప్ప ఎర్రా, ...రుణగ్రహీత 2. శ్రీమతి సర్వమ్మ కొతచెల్క ...సహ-రుణగ్రహీత. ఇరువురి నివాసం: ఇం.నెం. 1-84/1 భీమ్‌పూర్ గ్రామం మద్దూర్ మండలం నారాయణ్‌పేట జిల్లా, తెలంగాణ, భారతదేశం- 509411. రుణం నెం. AP/HDB/MBNR/A000000821 | 02/08/2024 & రూ.10,49,047/- (రూపాయలు పది లక్షలు నలభై తొమ్మిది వేల నలభై ఏడు మాత్రమే) | 26-11-2024. Rs. 11,13,899/- | 28-06-2025 |
| | ఆస్తి వివరణ: నారాయణపేట్ జిల్లా, మద్దూర్ మండలం, భీమ్‌పూర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 1188 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్‌తో 132.00 చ.గ.ల విస్తీర్ణము గల ఇంటి నెం. 1-84/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఎల్. హన్మప్ప ఖాళీ ప్రదేశం, తూర్పు: ఎర్రకిష్టప్ప ఇల్లు, పశ్చిమం: మేకల పెంటన్న ఇల్లు. | | | |
| 2 | 1. శ్రీ నర్సిములు బి ...రుణగ్రహీత. 2. శ్రీమతి రేవతి బి, ...సహ-రుణగ్రహీత. 3. శ్రీమతి తాయమ్మ బి హెచ్, ...సహ-రుణగ్రహీత. అందరి నివాసం: నం. 4-85 మగనూర్ గ్రామం మరియు మండలం, నారాయణ పేట జిల్లా, తెలంగాణ- 509208. LAN NO: AP/HDB/MKTL/A000000006 &AP/HDB/MBNR/A000000624 & CO/CPC/CPOF/A000001310. | 19.02.2024 & రూ.9,14,922/- (రూపాయలు తొమ్మిది లక్షల పద్నాలుగు వేల తొమ్మిది వందల ఇరవై రెండు మాత్రమే) | 10-07-2025. Rs. 10,47,301/- | 19-07-2025 |
| | ఆస్తి వివరణ: నారాయణపేట జిల్లా మంగనూర్ మండలం గ్రామపంచాయతీ పరిధిలోని "మంగనూర్" శివార్‌లో ఉన్న 141.83 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఇంటి నెం.4-85 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బి తిమ్మయ్య ఇల్లు, పశ్చిమం: బి నర్సిములు ఇల్లు, ఉత్తరం: 12 అడుగుల రోడ్డు, దక్షిణం: 18 అడుగుల రోడ్డు. | | | |

ప్రత్యేకించి రుణగ్రహీత/లు/ హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో వ్యవహరించరాదనియూ, మరియు సదరు ఆస్తితో వ్యవహరించినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి చార్జీకి లోబడి ఉండును.

ప్రదేశం: కరీంనగర్, తేది: 27-07-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093
నమోదిత కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015, తమిళనాడు, భారతదేశం. www.hindujahousingfinanace.com

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ కుమార్ మల్లెల ...రుణగ్రహీత 2. శ్రీ సబిత మల్లెల ...సహ-రుణగ్రహీత, ఇంటి నెం- 7-85 తొర్రూర్ తొర్రూర్ రంగారెడ్డి తెలంగాణ- 501511. హైదరాబాద్ LAN NO. AP/HDB/LBNG/A000000181 | 29-04-2025 రూ.9,65,216/- (రూపాయలు తొమ్మిది లక్షలు అరవై ఐదు వేల రెండు వందల పదహారు మాత్రమే) | 26-07-2025 |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ:- రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వనస్థలిపురం పరిధిలోని తుర్కయాంజల్ మున్సిపాలిటీ క్రింద రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, తొర్రూర్ గ్రామం వద్ద ఉన్న గ్రామకంఠంలోని ఆర్.సి.సి. రూఫ్‌తో 750 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన 100 చ.గ.లు లేదా 83.61 చ.మీ.ల విస్తీర్ణము గల భూమితో పాటు గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే కలిగి ఉన్న మున్సిపల్ డోర్ నెం.7-32 (పిటిఐఎన్ నెం. 1200800753) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నెం. 7-31, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: 20'-0 వెడల్పు రోడ్డు, పశ్చిమం: పొరుగువారి ఇల్లు. | | |
| 2 | 1. శ్రీ దివ్య ఐత్తుల ...(రుణగ్రహీత) 2. శ్రీ తరుణ్ కుమార్ జైని ...(సహ-రుణగ్రహీత) ఫ్లాట్ నం.101, సౌమ్య అపార్ట్‌మెంట్స్, వెస్ట్ హుడా కాంప్లెక్స్, కొత్తపేట్, సరూర్‌నగర్, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ-500035. LAN NO. AP/HDB/TRKP/A000000018 & AP/HDB/TRKP/A000000099. | 29-04-2025 రూ.37,83,136/- (రూపాయలు ముప్పై ఏడు లక్షలు ఎనభై మూడు వేల నూట ముప్పై ఆరు మాత్రమే) | 26-07-2025 |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ:- రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా హయత్‌నగర్ పరిధిలోని జిహెచ్ఎంసి హయత్‌నగర్ సర్కిల్ బ్లాక్ నెం.11, వార్డు నెం.4 క్రింద ఉన్న రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, హయత్‌నగర్ గ్రామం, ఆమన్‌గల్ వద్ద ఉన్న సర్వే నెం.లు 294 మరియు 295లలోని ప్లాట్ నెం. 37 (పశ్చిమ భాగము), ప్లాట్ నెం.38 మరియు ప్లాట్ నెం. 39 (తూర్పు భాగము)లోని తూర్పు పోర్షన్ పై నిర్మించబడి ఉండి 510.86 చ.మీ.లకు సమానమైన లేదా 611 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం భూమిలో 29.97 చ.మీ.లకు సమానమైన లేదా 35.85 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో దామాషా అవిభాజ్య వాటా హక్కుతో పాటు స్లాట్ నెం.6లోని స్టిల్ట్ ఫ్లోర్‌లో 100 చ.అ.ల ఒక కార్ పార్కింగ్ ఏరియా మరియు 900 చ.అ.ల (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలుపుకొని) ప్లింత్ ఏరియా కలిగిన "సత్య లేక్ వ్యూ"లోని 5వ అంతస్తులో సగం పూర్తి అయిన ఫ్లాట్ నెం.503 యావదాస్తి. సరిహద్దులు: మొత్తం భూమి కొరకు సరిహద్దులు: ఉత్తరం: 33 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: ప్లాట్ నెం.37 (తూర్పు భాగం), పడమర: ప్లాట్ నెం.39 (తూర్పు భాగం) యొక్క భాగం. | | |

ప్రదేశం: హైదరాబాద్, తేది: 27.07.2025, (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర డిమాండ్లను పరిష్కరించాలి

**ఎంప్లాయ్ జేఏసి జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్**




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 26 (నినాదం):** ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర డిమాండ్లను పరిష్కరించాలనిఎంప్లాయ్ జేఏసి జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కోరారు. శనివారం హైదరాబాద్ నాంపల్లిలోని టీఎన్జీవో కేంద్ర కార్యాలయంలో ఎంప్లాయిస్ జే ఏ సి రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ అధ్యక్షతన ఎంప్లాయ్ జేఏసి రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నిజామాబాద్ జిల్లా పక్షాన ఎంప్లాయిస్ జేఏసి జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అజెండా అంశాలపై, ముఖ్యంగా పెండింగ్ బిల్లుల విషయంలో చాలా ఆలస్యం అవుతున్నందున, ఉద్యోగులందరూ అసహనానికి గురవుతున్నారని తెలియజేశారు. గత నెలలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించిన ప్రకారంగా త్వరితగతిన ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయాలకు, భవిష్యత్ కార్యాచరణను నిజామాబాద్ జిల్లా పక్షాన స్వాగతిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహ అధ్యక్షులు చిట్టి నవీన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా జాయింట్ సెక్రెటరీ జాఫర్ హుస్సేన్, టీఎన్జీవో ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీకి ఎంపికైన అంకంపాలెం ఆశ్రమ పాఠశాల విద్యార్థిని

**హర్షం వ్యక్తం చేసిన అధ్యాపకులు..**





**దమ్మపేట, జూలై 26(నినాదం):** గత పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రవేట్ పాఠశాలలకు దీటుగా అంకంపాలెం ఆశ్రమం పాఠశాలకు చెందిన విద్యార్థిని కావ్య జిల్లాలోని వంద శాతం ఉత్తీర్ణతో అత్యధిక మార్కులు సాధించి సంచలనం సృష్టించింది. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు పోటీపడే బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైంది. ఈ సందర్భంగా అంకంపాలెం ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయ బృందం శనివారం అత్యధిక మార్కులు సాధించిన కావ్యను ఘనంగా శాలువాతో సన్మానించి ఆశీస్సులు అందించి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి శారద మాట్లాడుతూ మా పాఠశాలకు చెందిన విద్యార్థిని ట్రిపుల్ ఐటీకి ఎంపిక అవటం పట్ల ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు ఎప్పుడైతే తమ లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగుతారో వారు తప్పకుండా విజయం సాధిస్తారన్నారు. కావ్య సాధించిన ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థినిలు ముందుకు సాగి మన ఆశ్రమ పాఠశాలకు రాష్ట్రస్థాయిలో అన్ని రంగాలలో విజయం సాధించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ విద్యార్థిని విజయం పట్ల మండల పరిధిలోని పలువురు ప్రజా ప్రతినిధుల గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

**అనంతరం విద్యార్థిని కావ్య మాట్లాడుతూ....**

విద్యతో పాటు క్రమశిక్షణ అందించిన ప్రధాన ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బందికి అలాగే ఇంతటి విజయాన్ని ప్రోత్సహించిన నా తల్లి దండ్రులకు రుణపడి ఉంటానని ఆమె బాగోద్వేగంతో అన్నారు. ఈ దిశలోనే అత్యధిక మార్కులు సాధించగలిగానని తెలిపారు. ప్రతి విద్యార్థిని విద్యార్థినిలు కృషి పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని చాలామంది తల్లిదండ్రులు విద్యార్థులను ప్రవేట్ పాఠశాలలో చదివించి ఫీజులు కట్టలేక మధ్యలోనే మానేపిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఎంతో నైపుణ్యం, ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగిన ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్నారని ఇట్టి విషయాన్ని తల్లిదండ్రులు గమనించి విద్యార్థులకు ప్రోత్సాహాన్ని కలిగిస్తే ఏదైనా సాధించగలిగి అన్ని రంగాల్లో రాణిస్తారని తెలిపింది. ఇంతటి విజయాన్ని సాధించడానికి కారణమైన నా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు నా విజయాన్ని అంకితం ఇస్తున్నానని తెలిపింది.

**విద్యార్థినికి మాజీ జడ్పిటిసి పైడి శుభాకాంక్షలు....**

మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే కాకుండా గిరిజన ఆశ్రమ పాఠశాలలో కూడా విద్యార్థినీలు టీపుల్ ఐటీ సాధించడం పట్ల మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని కావ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్ కాలంలో ఇటువంటి విజయాలు ఎన్నో సాధించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# నగర ప్రజలకు మెరుగైన వసతుల కల్పన

**పారిశుద్ధ్యాన్ని పకడ్బందీగా చేపట్టాలి**

**వందశాతం పన్నుల వసూలుకు కార్యాచరణ**

**అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి**

**ఖమ్మం నగరపాలక సంస్థ కార్యకలాపాలపై సమీక్షించిన కలెక్టర్ అనుదీప్**



**ఖమ్మం, జూలై26(నినాదం):** నగర ప్రజలకు మెరుగైన వసతుల కల్పన చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పన్నులు చెల్లించే ప్రజలకు మెరుగైన వసతుల కల్పన బాధ్యత నగరపాలక సంస్థ పై ఉందన్నారు. రహదారులు, పారిశుద్ధ్యం, వసతుల కల్పన పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.పారిశుద్ధ్యం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రోడ్లు, డివైడర్లు, కూడళ్లు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ప్రతిరోజూ పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. డివైడర్ల వెంబడి, రోడ్డు కిరువైపుల పిచ్చి మొక్కలు శుభ్రపరచాలన్నారు. మీడియన్స్ లో అతిగా పెరిగిన మొక్కలు కట్ చేయడం జరగాలన్నారు. సైన్ బోర్డ్, సూచికలు ఒరగడం, పడిపోవడం జరిగితే సరిదిద్దాలన్నారు. పబ్లిక్ టాయిలెట్‌ల నిర్వహణ పటిష్టంగా చేయాలన్నారు. ప్రతి పబ్లిక్ టాయిలెట్ వద్ద క్యూఆర్ కోడ్ ఏర్పాటుచేసి, ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని, ప్రజల్లో ఈ దిశగా అవగాహన కల్పించాలని అన్నారు. అందుబాటులో ఉన్న మెషినరీ, వాహనాలు రన్నింగ్ కండీషన్ లో ఉండాలని, సమర్థవంతంగా అంతటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్లాంటేషన్ చక్కగా చేపట్టాలన్నారు. అన్ని రోడ్లు, డివైడర్లలో వంద శాతం ప్లాంటేషన్ చేయాలన్నారు. ఈ సంవత్సరం పన్నుల డిమాండ్. 31 కోట్లు, బకాయిలు 14 కోట్లు, మొత్తం 57 కోట్లు ఉన్నట్లు కలెక్టర్ అన్నారు. బకాయిల వసూలుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. బకాయిదారులపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్థిక సంవత్సరం చివరి వరకు కాకుండా డిసెంబర్ లోగానే పన్నుల వంద శాతం వసూలుకు కార్యాచరణ చేసి, బిల్ కలెక్టర్ లకు రోజువారీ లక్ష్యం పెట్టి, ఆ దిశగా వసూలుకు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్ల విస్తరణ పనుల్లో వేగం పెంచాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. నగరంలో 4 మేజర్ రోడ్ల విస్తరణ పనులు పురోగతి లో ఉన్నట్లు, డిమాలిష్ పూర్తయి, డ్రయినేజీ నిర్మాణ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. పనుల్లో స్థలాలు కోల్పోతున్న అర్హులైన అందరికి పరిహారం అందజేయాలన్నారు. నిరుపేదలు స్థలాలు కోల్పోతే, డబల్ బెడ్ రూమ్ లు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాణిజ్య సముదాయాల దగ్గర ఫుట్ పాత్ ఉండాలన్నారు. నగరంలో 40265 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చినట్లు, దరఖాస్తు రుసుము చెల్లించిన దరఖాస్తుదారుల క్షేత్ర పరిశీలన పూర్తిచేయాలన్నారు. నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలన్నారు. పబ్లిక్ హెల్త్ విభాగంచే చేపడుతున్న అమృత్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. 100 కోట్లతో 68 వివిధ అభివృద్ధి పనులు మంజూరు కాగా, 24 పనులు పూర్తి అయినట్లు, 19 పనులు పురోగతి లో ఉండగా, 24 పనులు ఇంకనూ ప్రారంభం కాలేదన్నారు. ఖిలా రోప్ వె కి భూసేకరణ పూర్తయినట్లు అన్నారు. కబేలా కు రెవెన్యూ శాఖ సహకారంతో స్థల సేకరణ చేయాలన్నారు. నగరంలో 105.65 కోట్లతో 388 సివిల్ పనులు మంజూరు కాగా, 190 పనులు పూర్తి అయినట్లు, 112 పనులు పురోగతి లో ఉండగా, 30 పనులు ఇంకనూ ప్రారంభం కాలేదన్నారు. అగ్రిమెంట్ పూర్తయిన పనులు వెంటనే మొదలెట్టేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఒకే కాంట్రాక్టర్ కొన్ని పనులు చేస్తున్నప్పుడు, అన్ని పనులు సమాంతరంగా జరిగేలా చూడాలన్నారు. పనుల వెనుకబాటు, నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని కలెక్టర్ అన్నారు. నెల రోజుల్లో నగరంలో స్పష్టమైన మార్పు రావాలని, నగరం పరిశుభ్రంగా, పచ్చగా ఆహ్లాదకరమైన వాతావరణం లో ఉండాలని కలెక్టర్ అన్నారు. ఖమ్మం నగరం ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా అధికారులు వ్యక్తిగత శ్రద్ధ తో పనిచేయాలన్నారు. ఈ సమీక్షలో సహాయ మునిసిపల్ కమీషనర్ అనిల్, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, డిసిపి రాజ్ కుమార్, ఏసిపి వసుంధర, డిఇ లు, ఏఇ లు, సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, జవాన్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



**ఖమ్మం, జూలై26(నినాదం):** శ్రావణమాసంలో పెళ్లి ముహూర్తాలు ప్రారంభం కావడంతో ఇన్నాళ్లు వేచి చూసిన జంటలకు ముహూర్తాలు నిశ్చయమవుతున్నాయి. శనివారం నాడు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు పుచ్చకాయల కృష్ణ యాదవ్ – భద్రమ్మ ల కూతురు నవ్య– గిరిధర్. ఘనంగా జరిగింది. ఈ శుభ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొని కాబోయే నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం నాయకులు పుచ్చకాయల కోటయ్య యాదవ్, పుచ్చకాయల శ్రీనివాసరావు చిత్తారు రామకృష్ణ, బండారు ప్రభాకర్ యాదవ్, చిత్తారు వెంకటేశ్వరరావు గోసు చంద్రశేఖర రావు, చింతలచెరువు సుందరయ్య, భానోత్ నరసింహ నాయక్ శీలం పుల్లయ్య తదితర యాదవ బంధుమిత్రులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యూ పోరాట ఫలితంగా..
## యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 26 (నినాదం):** కొనేళ్లుగా తెలంగాణ విశ్వవిద్యాలయం లో ఇంజనీరింగ్ కోర్సులు పెట్టాలని పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం అనేక ఆందోళన కార్యక్రమాల ఫలితంగానే తెలంగాణ యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కోర్సులు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్,జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్ తెలిపారు. తెలంగాణ యూనివర్సిటీలో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కోర్సులు పెడుతున్న దృశ్య గర్ల్స్ కి హాస్టల్స్ సరిపోవడం కష్టమవుతుందని తొందరగా నూతన గర్ల్స్ భవనాన్ని నిర్మించాలని, సరిపోయే ఫ్యాకల్టీని భర్తీ చేయాలని, భవిష్యత్తులో మరిన్ని ఇంజనీరింగ్ కోర్సులు, మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఉపాధి కోర్సులు తీసుకురావడానికి యూనివర్సిటీ అధికారులు ప్రయత్నం చేయాలని అదేవిధంగా కొత్త భవనాలు, ఆడిటోరియం , స్టేడియం, నిర్మించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ అభివృద్ధి కోసం నిరంతరం పిడిఎస్ యూ విద్యా సంఘం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెయూ పిడిఎస్ యూ నాయకులు రాకేష్, కే.గౌతం రాజ్, రాజేందర్, రాము తదితదిరులు పాల్గొన్నారు.

**నిర్ణీత గడువులో అభివృద్ధి పనులు**

## పూర్తి చేయాలి

**పలు అభివృద్ధి నిర్మాణ పనులను**

**ఆకస్మికంగా తనిఖీచేసిన కలెక్టర్**



**ఖమ్మం, జులై26(నినాదం):** ఖమ్మం నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి శనివారం నగరంలో పర్యటించి కొనసాగుతున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఖానాపురంలోని నూతనంగా నిర్మిస్తున్న యు.పి.హెచ్.సి. భవన పనులు, బైపాస్ రోడ్, ఖానాపురం ప్రధాన రహదారి లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి (యుజిడి) పనులు, సర్దార్ పటేల్ స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అథ్లెటిక్ కోర్ట్స్, ఇండోర్ స్టేడియం పనులు, ఇల్లందు క్రాస్ రోడ్ లో ఫుట్ పాత్ పనులను కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, నగర ప్రజలే కాక, జిల్లా ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఇంకా శ్రద్ధ పెట్టి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం నగరం ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిచేలాగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్రింద మురుగు నీటి కాల్వ నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న క్రీడా వసతుల పనులను నాణ్యతతో ప్రజలకు అందుబాటులోకి తేవాలని తెలిపారు. స్టేడియాల ద్వారా ప్రజలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్ కుమార్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సైనికుల త్యాగాలను స్మరించుకోవాలి

**కార్గిల్ దివస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ అనుదీప్**



**ఖమ్మం, జూలై26(నినాదం):** సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలని, వారి సేవలను మనసులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం స్థానిక ఫ్రీడం పార్క్ లో చేపట్టిన కార్గిల్ విజయ్ దివస్ సిల్వర్‌జూబ్లీ వేడుకల్లో కలెక్టర్ పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జూలై 26న భారత దేశ అఖండ విజయాన్ని మననం చేసుకుంటూ కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటున్నామన్నారు. మనం ప్రశాంతంగా ఉండి, అభివృద్ధి పథంలో వెళుతున్నామంటే, సరిహద్దులో మన హద్దుల్ని కాపాడే సైనికుల వల్లే నని ఆయన తెలిపారు. కుటుంబాలకు దూరంగా, మనకోసం హద్దుల్లో చలికి, ఎండకి లెక్కచేయక కాపలాకాస్తున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. భారత దేశ సరిహద్దులో 25 సంవత్సరాల క్రితం మన సైన్యం అధికారులు, జవాన్లు ప్రాణాలకు తెగించి పోరాడి, ప్రాణాలు సైతం పోగొట్టుకొని దేశానికి కార్గిల్ యుద్ధ విహాయాన్ని అందించారని అన్నారు. సైనికులు నిబద్ధత, క్రమశిక్షణ కు మారుపేరని, మనం రోజువారీ చర్యల్లో క్రమశిక్షణ అలవర్చుకోవాలని తెలిపారు. సైనికుల స్ఫూర్తి యువతలో నిండి వుండాలన్నారు. మాజీ సైనికులు, సైనికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఫ్రీడమ్ పార్క్ లో కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి ఎం. చంద్రశేఖర్, ఇంటలిజెన్స్ అడిషనల్ డిసిపి రామోజీ రమేష్, వింగ్ కమాండర్ సురేంద్ర, జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ బాధ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చాలి

**ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 26 (నినాదం) :** వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చాలని, అవసరమైన అన్ని వసతులు సమకూరుస్తామని బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శనివారం వారుసందర్శించారు. అంతకుముందు కలెక్టర్ మాతాశిశు ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్), క్రిటికల్ కేర్ యూనిట్ లతో కూడిన భవన సముదాయాన్ని పరిశీలించారు. అనంతరం జీజీహెచ్ లో ఆసుపత్రి పనితీరుపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష జరిపారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. వివిధ వైద్య సేవల కోసం ప్రతిరోజు 1800 నుండి 2000 మంది వరకు అవుట్ పేషంట్ రోగులు జీజీహెచ్ కు వస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని విభాగాల పనితీరు మెరుగుపడేలా చూడాలన్నారు. అన్ని విభాగాలలో 180 మంది వైద్యులు, సరిపడా సిబ్బందితో పాటు అధునాతన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు జీజీహెచ్ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మేజర్, మైనర్ సర్జరీలతో పాటు షుగర్, బీపీ, డెంగ్యూ, మలేరియా, థైరాయిడ్ వంటి వ్యాధి నిర్ధారణ టెస్టులు ఉచితంగా చేస్తారని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వీటికి వేల రూపాయల రుసుము వసూలు చేస్తారని అన్నారు. అన్ని విభాగాలలో ప్రైవేట్ తో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నిపుణులైన వైద్యులు, వారికి అనుబంధంగా మెడికోలు ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా జీజీహెచ్ లో కీలు మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తుండడం జరుగుతోందని, డెంటల్ విభాగం ఆధ్వర్యంలో ఎంతో ఖర్చుతో కూడుకుని ఉన్న సర్జరీలను కూడా స్థానికంగా చేస్తున్నారని అన్నారు. విద్యారంగం తరహాలోనే వైద్య రంగం పనితీరును మరింతగా మెరుగుపర్చాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ మేరకు ఆసుపత్రికి అవసరమైన ఆధునాతన వైద్య పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయిస్తామని అన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను, టాయిలెట్లను చక్కదిద్దాలని, లీకేజీలను అరికట్టాలని, ఫ్లోరింగ్, ఆసుపత్రి ముందుభాగంలో కిటికీల అద్దాలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, నెల రోజుల లోపు పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులకు గడువు విధించారు. పదిహేను సంవత్సరాల క్రితం నిర్మించిన ఆసుపత్రి కావడం వల్ల నిర్వహణ పరమైన లోపాలను కూడా చక్కదిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జీజీహెచ్ తో పాటు బోధన్, ఆర్మూర్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొని ఉన్న చిన్న చిన్న ఇబ్బందులను అధిగమించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కార్గిల్ యుద్ధ అమరవీరులకు ఎమ్మెల్యే నివాళులు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 26 (నినాదం) :** కార్గిల్ విజయ దివస్ సందర్భంగా శనివారం అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ నగరంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలోని కార్గిల్ స్మారక స్తూపాన్ని సందర్శించి, కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు హృదయపూర్వక నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన అమర జవాన్లు మన దేశ గౌరవాన్ని అమరంగా నిలిపారని, వారి త్యాగాలను మనం ఎప్పటికీ మరచిపోలేమన్నారు.దేశ యువతలో దేశభక్తి, సమర్పణ భావన పెంచడానికి కార్గిల్ విజయ దివస్ ఒక స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలుస్తుందన్నారు." భారత భూభాగం నుండి కాశ్మీర్ ను వేరు చేయాలని ఉద్దేశంతో ఉగ్రవాద దేశమైన పాకిస్తాన్ కార్గిల్ జిల్లా పర్వతాల ఆక్రమణను ఆపరేషన్ విజయ పేరుమీద భారత సైన్యం తిప్పికొట్టిన విజయానికి , మన సైనికులు చూపిన వీరత్వానికి గుర్తుగా మనం కార్గిల్ విజయ దివస్ ను జరుపుకుంటున్నామన్నారు. పార్టీలు, అధికారం వస్తుంటాయి పోతుంటాయి మాకు మా దేశ భద్రతే ముఖ్యం అని భావించి ఆనాడు అటల్ బిహారీ వాజ్ పేయి తీసుకున్న నిర్ణయం పాకిస్తాన్ ఉగ్రవాద దేశానికి ఒక హెచ్చరికగా మారిందన్నారు. ఆనాడు జరిగిన భీకర యుద్ధంలో 527 మంది వీరుల ప్రాణత్యాగం వృధా పోలేదని వారి యొక్క తెగువను ఆదర్శంగా తీసుకోని మొన్న జరిగిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ ఉగ్రదేశానికే కాకుండా భారత్ వైపు చూడాలన్నా శత్రు దేశాలంటీకి ఒక హెచ్చరికను జారీ చేసామన్నారు. 2014 నుండి బిజెపి అధికారంలో వచ్చాక 370 ఆర్టికల్ రద్దు చేసి,బాంబు పేలుళ్లతో దద్దరిల్లే భూభాగాన్ని సుందర కాశ్మీరుగా తీర్చిదిద్ది పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి జరుగుతున్న క్రమంలో ఓర్వలేని పాకిస్తాన్ ఉగ్రవాదులు పహల్గాంలో అమాయక ప్రజల పైన దాడి చేసిందన్నారు. మోదీ సారధ్యంలో ఆపరేషన్ సింధూర్ పేరు మీద ఇద్దరే మహిళలతో పాకిస్థాన్ ఉగ్రదేశానికి చమటలు పట్టించి ఉగ్ర స్థావరాలను కూల్చివేసిన ఘనత మన భారత సైన్యం, మోదీకి దక్కుతుందన్నారు."ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని ఆనాడు కార్గిల్ యుద్ధంలో మన సైనికుల త్యాగాలు మరువలేదని " ఆక్రమిత పాకిస్తాన్ ఎల్ ఓ సి ని భారత్ స్వాధీనం చేసుకోవడమే మన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పాలన దేశానికి ప్రమాదకరం

**సీపీఐ ఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం**




**ఖమ్మం, జులై 26(నినాదం):** మోదీ పాలన దేశానికి ప్రమాదకరమని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం నగరంలోని సుందరయ్య భవన్ నందు జరిగిన ఖమ్మం డివిజన్ వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ బీజేపీ ఒక మతతత్వ పార్టీ అని విమర్శించారు. మోదీ అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల పాలనలో ఆర్థిక రంగంలో సంస్కరణలను వేగవంతం చేశారని, ముఖ్యంగా రైల్వే, రక్షణ, విద్య, వైద్య, బీమా రంగంలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారని చెప్పారు. కార్మిక చట్టాలను సవరించి వారి హక్కులను ప్రభుత్వం కాలరాసిందన్నారు. బీజేపీ మతతత్వాన్ని కార్పొరేట్ శక్తులు కూడా సమర్థిస్తున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరం అన్నారు. మైనారిటీల పై బీజేపీ దాడి చేస్తుందన్నారు. కొన్ని రాష్ట్రాల్లో మైనా తెలిపిన దాడులు చేస్తూ, పౌరసత్వం నిరూపించుకోవాలని చెప్తున్నారన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని బీజేపీ చూస్తున్నదన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి రావాలని చూస్తుందని,,, మనవాద సిద్ధాంతాలు అమలు చేస్తారన్నారు. వారి సిద్ధాంతం ప్రకారం దేశంలో ఇతర మతాలను రెండవ తరగతి పౌరులుగా గుర్తిస్తున్నారని అన్నారు. వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్మించాలన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్త కులగణనను వ్యతిరేకిస్తుంది. కానీ కులగణనకు, రిజర్వేషన్లకు అనుకూలంగా రాష్ట్రంలో బిజెపి నాయకులు మాట్లాడుతున్నారు. బిజెపి మంత్రులు ద్వంద్వ వైఖరితో మాట్లాడుతుండతున్నారన్నారు. దేశంలో ప్రభుత్వ రంగాలను పూర్తిగా అంబానీ, అదానీ లకు తాకట్టు పెడుతున్నారు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు,ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ విష్ణువర్ధన్, బండా రమేష్, ఏం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, షేక్ మీరా సాహెబ్, దొంగల తిరుపతిరావు, మండల కార్యదర్శి భూక్య శ్రీనివాస్, నాగుల మీరా, బత్తిని ఉపేందర్, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాస్ , పత్తిపకా నాగ సులోచన తదితరులు పాల్గొన్నారు.

## నార్ల సురేష్‌కు డాక్టరేట్ ప్రధానం




**అల్వాల్, జులై 26 (నినాదం):** ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ, రియల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంయుక్త ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రం హోసూర్ లోని ఫార్చ్యూన్ హోటల్ నందు వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ ప్రధాన ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సామాజికవేత్త నార్ల సురేష్ సేవాసమితి వ్యవస్థాపకుడు నర్ల సురేష్ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. నార్ల సురేష్ మాట్లాడుతూ గత 25 సంవత్సరముల నుండి చేస్తున్న సామాజిక సేవల్ని గుర్తించి గౌరవ డాక్టరేట్ ఎంతో సంతోషాన్ని కలిగించింది నిస్వార్థంగా చేసే సేవలు నిర్విఘ్నంగా కొనసాగుతాయని మనం సంపాదించిన ధనంలో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా కార్గిల్ విజయ్ దినోత్సవ వేడుకలు



**అల్వాల్, జులై 26 (నినాదం):** కార్గిల్ విజయ్ దివస్ పురస్కరించుకొని కార్గిల్ యుద్ధంలో దేశం కోసం పోరాడి అమరులైన రామ్ చందర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మోయ్యి సుజాత, తెలంగాణ బిజెపి ఓ బి సి స్టేట్ పబ్లిసిటీ సెక్రటరీ ,మరిపి ప్రసన్న ,మొయి ప్రదీప్. తదితరులు పాల్గొన్నారు.

# కాల్పోల్‌లో పర్యటించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**డెంగ్యూ, జ్వరం సోకిన బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి**





**నిజామాబాద్ ప్రతినిధి, జులై 26 (నినాదం):** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని మోపాల్ మండలం కాల్పోల్ గ్రామంలో ప్రజలు డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నరాని విషయం తెలుసుకున్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి శనివారం రోజు డెంగ్యూ జ్వరం సోకిన బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కాల్పోల్ గ్రామంలో వాడ వాడ, ఇంటింటికి తిరుగుతూ డెంగ్యూ సోకిన బాధితులను పరామర్శిస్తూ, నేనున్నానంటూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల తో మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే జలుబు, సాధారణ జ్వరం,మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే ప్రతి రోజు రోజువారి దినచర్యలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించి, స్వీయ జాగ్రత్తలు తీసుకుంటే కాలానుగుణంగా వ్యాధులు నుండి తప్పించుకోవచ్చని అన్నారు. గ్రామాల్లో డ్రైనేజీ సౌకర్యాలు లేకపోవడంతో రోడ్ల పైన మురుకు నీరు నిలుస్తుందని, దీనివల్ల దోమలు వ్యాప్తి చెంది ప్రజలకు సీజన్ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు. దోమలు రాకుండా ఇండ్లలోని మంచినీటి తొట్టెలలో మీరు నిల్వ ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈగలు దోమలు మునరకుండా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కాల్పోల్ గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు డాక్టర్లు, సిబ్బంది పని చేస్తున్నారని అన్నారు. ఎవరికైనా జ్వరం వస్తే వెంటనే డాక్టర్ల సలహా తీసుకోవాలని అన్నారు. డెంగ్యూ వ్యాధి బారినపడిన బాధితులకు కొన్ని జాగ్రత్తలు ఎమ్మెల్యే సూచించారు.

ఈ పర్యటనలో డి ఎం హెచ్ ఓ రాజశ్రీ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ రాథోడ్,మోపాల్ మండల ఎంపీడీవో, ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, పిసిసి డెలికెట్ శేఖర్ గౌడ్, మోపాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు యాదగిరి, ప్రతాప్ నాయక్, బార్మాల్ నాయక్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళనకరంగా ఎపి ఆర్థిక పరిస్థితి

**కాగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఎక్స్‌లో పోస్ట్**



**అమరావతి, జులై 26 (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాయాలు లేకపోగా, శరవేగంగా అప్పులు పెరగటంపై జగన్ ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా కాగ్ నివేదికను తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. ప్రభుత్వ విధానాల తో రాష్ట్రం మరింత అప్పుల్లో కూరుకుపోయింది.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనే రాష్ట్రంపై తీవ్రమైన ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది.. ఈ విషయాన్ని కాగ్ తన నివేదికలోనే స్పష్టం చేసింది.. రాష్ట్రంలో ఆర్థిక స్థిరత్వం, నిర్వహణ సరిగా లేనేలేదు.. రాష్ట్ర విభజనతో మొదలైన సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఇక, దీనికి తోడు రాష్ట్రంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయింది అని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్. ఖజానాకు రావాల్సిన ఆదాయం రాకుండా పోతోంది.. పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయాలు పేలవంగా ఉన్నాయి.. కొన్ని శాఖల్లోనైతే అత్యంత అధ్వాన్న మైన వృద్ధిరేటు- కనిపించింది.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఏ\ ఆదాయాలు, అమ్మకపు పన్ను ఆదాయాలు గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో రాష్ట్ర సొంత ఆదాయాలు కేవలం 3.47 శాతం మాత్రమే పెరిగాయి.. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ఆదాయాలతో సహా మొత్తం ఆదాయాలు 6.14శాతం మాత్రమే పెరిగింది.. అప్పులు మాత్రం ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఏకంగా 15.61శాం వేగంతో పెరిగాయని వైఎస్ జగన్ తెలిపారు.

# భూ ఉపరితలంలో జార్ఖండ్ వద్ద వాయుగుండం

**ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాలకు భారీ వర్ష సూచన**



**అమరావతి,జూల్కై26(నినాదం):** ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే సూచన ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగ్లాదేశ్- పశ్చిమ బెంగాల్ తీరాల మధ్యన ఏర్పడిన వాయుగుండం భూ ఉపరితలంలోకి ప్రవేశించింది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం .... ఈ వాయుగుండం మరికొద్ది గంటలపాటు- ఉత్తర భారతదేశంపై కొనసాగుతూ బలహీనపడే అవకాశం ఉందని తెలిపింది. ఇక, ఈ వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. మరి కొన్ని జిల్లాల్లో ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ చేసింది. అయితే, గంటకు 50 కిలోవీరీటర్ల గరిష్ఠ వేగంతో గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావం కారణంగా పోర్ట్ అధికారులు 3 వ నెంబర్ ప్రమాద హెచ్చరికలను కొనసాగిస్తున్నారు. తీర ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు, వచ్చే వారం బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. దీని వల్ల రానున్న వారం కూడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు అధికారుల సూచనలను పాటించాలి, తీరప్రాంతాల వారు అలర్టుగా ఉండాలని ఐఎండీ తెలిపింది.

# కర్నూలు జిజిహెచ్‌లో విశ్రాంతి భవనం

**రూ.14.15 కోట్లతో నిర్మించనున్న పవర్ గ్రిడ్ కార్పోరేషన్**




**కర్నూలు,జూలై26(నినాదం):** కర్నూలు సర్వజనాసుపత్రిలో ప్రతిరోజూ అధిక స్థాయిలో చికిత్సల కోసం ఇన్‌పేషెంట్లుగా చేరే రోగుల సహాయకుల అవసరాల నిమిత్తం రూ.14.15 కోట్ల ఖర్చుతో అన్ని సౌకర్యాలతో కూడిన విశ్రాంతి భవనాన్ని నిర్మించనున్నారు. ఈ వ్యయం మొత్తాన్ని భరించడానికి సికింద్రాబాద్ కేంద్రంగా పనిచేసే పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ముందుకొచ్చింది. ఈ మేరకు వచ్చిన ప్రతిపాదనను సమగ్ర పరిశీలనానంతరం వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదించారు. ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలుపుతూ...రోగులకు వసతి కేటాయించడానికి తగు ప్రాధాన్యతలు, లాభాపేక్ష లేకుండా రుసుం నిర్ణయం, వసతి కాలపరిమితి, ఈ సౌకర్యాన్ని దుర్వినియోగం కాకుండా నివారించడం, రుసుం వసూలు మరియ జమ చేయడం, నిర్వహణ సంస్థ ఎంపికలకు సంబంధించి స్పష్టమైన విధి విధానాలను రూపొందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. కర్నూలు సర్వజనాసుపత్రిలో ఇన్‌పేషెంట్ల కోసం 1700 పడకలున్నాయి. ఇందులో 150 క్యాన్సర్ పేషెంట్ల కోసం కేటాయించారు. సగటు-న ప్రతి రోజూ 90 శాతానికి పైగా రోగులతో నిండుతున్నాయని, ఈ నేపథ్యంలో రోగుల సహాయకుల అవసరాల కోసం అన్ని వసతులతో కూడిన విశ్రాంతి భవనం అవసరముందని సర్వజనాసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు తాము పంపిన ప్రతిపాదనను శీఘ్రమే ఆమోదించినందుకు మంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# మహిళల స్వావలంబన లక్ష్యంగా కృషి

**ఆర్థికంగా వారిని బోపేతం చేసేందుకు చర్యలు**

**తృప్తి క్యాంటీన్ ప్రారంభంలో ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్**



**విజయవాడ,జూలై26(నినాదం):** రాష్ట్రంలోని పేద మహిళల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి, స్వావలంబన సాధించే దిశగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. శనివారం వన్ టౌన్ పంజా సెంటర్ లో తృప్తి క్యాంటీన్ ను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ర హెచ్‌ఎమ్ లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలగా ప్రోత్సహించేందుకు తృప్తి క్యాంటీన్లను ప్రారంభించిందన్నారు. మెప్మా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 750 క్యాంటీ-న్లను ప్రారంభించనున్నామన్నారు. ఇప్పటికే నెల్లూరులో తృప్తి క్యాంటీ-న్లను ఏర్పాటు- చేస్తే అది దిగ్విజయంగా రోజుకు రూ. 10,000-15,000 వరకు ఆదాయం డ్వాక్రా మహిళలకు వస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 30 వేల మంది మెప్మా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు మాకు లక్ష్యాన్ని ఇచ్చారని అందులో భాగంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న డ్వాక్రా మహిళలకు తృప్తి క్యాంటీ-న్ల నిర్వహణ బాధ్యతను అందిస్తున్నామన్నారు. నెల్లూరులో తొలి క్యాంటీ-న్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారు. తక్కువ ధరలకే ప్రజలకు భోజనం అందించడంతో పాటు- మహిళలకు ఉపాధి కల్పించడమే ఈ క్యాంటీ-న్ల ముఖ్య ఉద్దేశమన్నారు. పట్టణ ప్రాంతాల్లో 28 లక్షల డ్వాక్రా మహిళా సంఘాలు ఉన్నాయని వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా చేయూతను అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళల రూ. 10 లక్షలు కంటే ఎక్కువ ఆదాయం వచ్చేలా చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేస్తూ, డ్వాక్రా మహిళల జీవనోపాధులు పెంచేలా కృషి చేస్తున్నామన్నారు. నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను తక్కువ ధరలకే ప్రజలకు ఆహారం అందించే లక్ష్యంతో తృప్తి క్యాంటీ-న్లు ప్రారంభించామన్నారు. నగరంలో మరికొన్ని చోట్ల కూడా అన్న క్యాంటీ-న్ల మాదిరిగా తృప్తి క్యాంటీ-న్లను ఏర్పాటు- చేసి డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పిస్తామన్నారు. జీఎస్టీ తో కలుపుకుని ప్రాజెక్ట్ వ్యయం రూ. 14,51,400 అవుతుందన్నారు. ఇందులో 75శాతం డ్వాక్రా మహిళలు, 25శాతం సారాస్ ఏజెన్సీ లోన్ ద్వారా సమకూర్చుతారన్నారు. ఆదాయం కూడా అదేవిధంగా పొందుతారన్నారు. నలుగురు మహిళా సభ్యులను ఒక యూనిట్‌గా ఏర్పాటు- చేసి క్యాంటీన్లను అప్పగిస్తారన్నారు. క్యాంటీన్ నిర్వహణ కోసం కంటెయినర్ ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. పరోక్షంగా మరికొందరికి కూడా ఉపాధి లభిస్తుందన్నారు. వంట చేయడం, నిర్వహణ వంటి అంశాలపై శిక్షణ అందిస్తామన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ఆహారాన్ని తనిఖీ చేసి సూచనలు ఇస్తారన్నారు.. వినియోగదారుల అభిప్రాయాలను తెలుసుకొని క్యాంటీ-న్లను సమర్థవంతంగా నడిపిస్తారన్నారు. కస్టమర్లకు సంతృప్తి కలిగేలా ఆహారాన్ని అందిస్తారన్నారు. ఈ క్యాంటీ-న్లను ముఖ్యమైన కూడళ్లలో, హైవేలకు దగ్గరగా ఉన్న ప్రదేశాలలో ఏర్పాటు- చేస్తారన్నారు. సారా ప్రాజెక్ట్స్ మేనేజింగ్ పార్టనర్ జే. సాయినాధ్ వీటి నిర్వహణా బాధ్యతలు చూస్తారన్నారు. మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త, ఒక ఉద్యోగి ఉండాలనే ముఖ్యమంత్రి కార్యాచరణకు అనుగుణంగా తృప్తి క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. 30,000 మంది డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా ఎదిగేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఫుడ్ సెక్టార్ లో మహిళలకు అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. తృప్తి క్యాంటీ-న్ల ప్రారంభంతో డ్వాక్రా మహిళలు కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నారన్నారని, వారు మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన్ చంద్ర హెచ్‌ఎమ్ మాట్లాడుతూ నగరంలో 11 అన్న క్యాంటీ-న్లు నడుస్తున్నాయని, వీటికి అనుగుణంగా డ్వాక్రా మహిళలతో నేడు తృప్తి క్యాంటీ-న్లు ప్రారంభించామన్నారు. ఈ క్యాంటీ-న్లలో రకరకాల ఫుడ్ ఐటెమ్స్ అందుబాటులో ఉంటాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వీటిని తీసుకొస్తున్నమన్నారు. నగరంలో ఇంకా రెండు తృప్తి క్యాంటీన్లు రాబోతున్నాయ న్నారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు అందించిన రూ. 10,88,550 లోన్ చెక్ ను డ్వాక్రా మహిళలకు అందించారు. కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు రీజినల్ మేనేజర్ హర్షిత్ సింగ్, డ్వాక్రా మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై కూటమి నిర్లక్ష్యం

**పొగాకు పంటలకు పడిపోయిన ధరలు**

**ఎరువుల సరఫరాలో పూర్తి నిర్లక్ష్యం**

**రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి**



**కర్నూలు, జులై 26(నినాదం):** రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కార్మిక కర్షక భవన్లో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత రెండు సంవత్సరాల నుండి పొగాకు పంటను విస్తారంగా సాగు చేస్తున్నారు. గత సంవత్సరం బాగా రేటు- పలకడంతో రైతులు పొగాకు పంట వైపు మల్లారని చెప్పారు. అయితే ఈ సంవత్సరం అత్యధికంగా రైతులు పొగాకు పంట సాగు చేయడం వలన కంపెనీ వారు రేటు- పూర్తిగా దిగ్గొచారని ఇది చాలా అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 18 వేల రూపాయలు గతంలో రేటు- ఉండగా ఈ సంవత్సరం 15000 ఇస్తామని అది కూడా ఇవ్వకుండా 5000, 4000 ,6000 మాత్రమే ఇచ్చారు. ఇప్పుడు చాలామంది రైతుల దగ్గర పూర్తిగా కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ప్రభుత్వం పై విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు మాటల్లో స్వర్గం చూపిస్తున్నారు తప్ప ఆచరణలో రైతులకు మేలు చేసింది లేదని ఆయన ధ్వజమెత్తారు. కర్నూలు జిల్లాలో ప్రధానంగా మూడు మండలాల్లో పంట విస్తారంగా వేశారు. అక్కడక్కడ కొన్ని మండలాల్లో వందల ఎకరాల్లో సాగు చేయడం జరిగినది .కంపెనీ వారు ప్రచారం చేయడం వల్ల పంట విస్తారంగా వేశారని వేసిన పంటను పూర్తిగా కొనుగోలు చేయక పోవడం దుర్మార్గమని ఇప్పటి-కై-నా మిగిలి ఉన్న పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు-చేసి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంటలు లేక ధరలు లేక ఎరువులు పురుగుల మందులు అందక ఇబ్బందులకు గురవుతున్నారని వాటిని ప్రభుత్వం పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. యూరియా రైతులకు అవసరమైనంత అందించడంలో విఫలమైందని రైతులకు అవసరమైనటు-వంటి డి ఏ పి, యూరియా అందజేయాలని, అవసరంలేని ఎరువులు అంట కట్టకూడదని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యపై సంఘటితమై రైతు వ్యతిరేక విధానాలపైన పోరాడాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో పండిన పొగాకుపంటను పూర్తిగా కొనుగోలు చేయాలని ఇప్పటికే అనేక రూపాలలో ఆందోళన చేసినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు- వ్యవహరిస్తుందని, కంపెనీలకు వత్తాసు పలుకుతుందని, ప్రైవేటు- వ్యక్తులను పంపించి 1000 2000 ఇవ్వాలని డిమాండ్ చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. ఈ సమస్యపై పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డికి విజ్ఞాపన పత్రం ఇచ్చారు. విజ్ఞాపన పత్రం అందుకున్న పాణ్యం ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కానీ హామీ హామీగానే మిగిలిపోయింది తప్ప ఇంతవరకు పొగాకు రైతుల సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఇదే సమస్యపై కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి విజ్ఞాపన పత్రం ఇవ్వాలని వెళ్లగా రైతుల పట్ల, రైతు సంఘం నాయకుల పట్ల చాలా దురుసుగా, అనుచితంగా ప్రవర్తించారని ఎక్కువసేపు నిలబడితే మక్కిలు ఇరుగుతాయని అని అనడం ఒక ప్రజాప్రతినిధిగా తగునా అని అన్నారు.రైతు సంఘం కార్యకర్తలపై ఎమ్మెల్యే అనుచరులు చెయ్యి చేసుకోవడానికి పోగా అక్కడున్న పోలీసులు నివారించడంతో సద్దుమణిగిందని ఆయన అన్నారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పొగాకు పంటను కర్నూలు కల్లూరు, ఓర్వకల్లు, వెల్దుర్తి, ఎమ్మిగనూరు మండలాల్లో పంటను సాగు చేశారని మంచి పంట వచ్చినప్పటికి అమ్ముడు పోక పోవడం వల్ల ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడానికి అనేక రకాలుగా ఇప్పటికే ఆందోళనలు చేయడం జరిగింది. అయినా సమస్య పరిష్కారం కాలేదు రైతుల దగ్గరనే పొగాకు మిగిలి ఉన్నది రైతుల దగ్గర ఉన్న పొగాకును కొనుగోలు కేంద్రం ఏర్పాటు- చేసి పూర్తిగా కొనుగోలు చేయాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా కలెక్టర్ దృష్టికి మరొకసారి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపునిస్తున్నది. కార్యక్రమంలో పొగాకు రైతులందరూ పాల్గొనాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# టీచర్లపై బోధనేతర బాధ్యతలు

**పనికిరాని కార్యక్రమాలతో నెత్తిన భారం**

**యూటిఎఫ్ ఆధ్వర్యంలో టీచర్ల నిరసన**




**చిత్తూరు,జూలై26(నినాదం):** రెండు నెలలుగా నిర్లక్ష్యానికి గురవుతున్న క్యాడర్ స్ట్రెంత్ సమస్య వెంటనే పరిష్కరించి జీతాలు చెల్లించాలని చిత్తూరు డీఈఓ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ నిరసన తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటి నుండి ఉపాధ్యాయులు బోధనకంటే బోధనేతర పనులకే ఎక్కువ సమయం కేటాయించవలసి వస్తున్నదన్నారు. ముఖ్యంగా యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం, శిక్షణా తరగతులు పేరుతో అనేక కార్యక్రమాలు ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసాయని తెలిపారు. ఇవి కాకుండా ప్రతీరోజూ ఏదో ఒక సమాచారం విద్యాశాఖ అత్యవసరమంటూ యాప్లలో అప్లోడ్ చేయమంటున్నదని తెలిపారు. విద్యా కిట్లు పంపిణీ అప్లోడ్ చేయాలంటూ చేసిన ఒత్తిడి, ఇవికాక ఉపాధ్యాయులకు ఏ మాత్రం సంబంధంలేని 'పి 4' వంటి విషయాలు కూడా ఉపాధ్యాయులపై మోపుతున్నారని పేర్కొన్నారు. యాప్‌ల భారం తగ్గిస్తామని చెబుతూనే ఒకే యాప్లో అనేక సమాచారాలు పెట్టమంటున్నారన్నారు. క్రిందిస్థాయి అధికారుల ఒత్తిడి తట్టుకోలేకున్నారని పేర్కొన్నారు. బదిలీలు గడచి నెలరోజులు గడవినా ఇప్పటికీ వేలా దిమంది ఉపాధ్యాయులు రిలీవింగ్కు నోచుకోలేదని అన్నారు. వేలాది పాఠశాలలు సింగిల్ టీ-చర్ స్కూల్సుగానే పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. పేరుకు 5గురు టీచర్లు ఇచ్చినా పలు పాఠశాలల్లో ఇద్దరే పనిచేస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులపై బోధనా భారం ఎక్కువగా ఉందని, మరోవైపు ఉపాధ్యాయులు సెలవులు వినియోగించుకునే స్వేచ్ఛ లేకుండా ఆంక్షలు విధిస్తున్నారని ఆగ్రహించారు. ఆప్షనల్ సెలవులు, లోకల్ సెలవులు వినియోగించుకోవడంపై ఉన్నత అధికారుల ఆంక్షలు ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రతీ పని అర్జంటుగా గంటల్లో పూర్తి చేయాలనే అధికారులు, దాదాపు 25 వేలమంది ఉపాధ్యా యులు 2 నెలలుగా జీతాలు లేకున్నా పట్టించుకోవడంపై ఉపాధ్యాయుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. బదిలీలు గడచి 45 రోజులు కావస్తున్నా బదిలీ ఉత్తర్వులలో చేసిన మార్పులపై ఇంతవరకు ఆర్థికశాఖ అనుమతి పొందకపోవడం, కేడర్ స్ట్రెం÷-రత్, పొజిషన్ ఐడిల సమస్య పరిష్కారం కాకపోవడం, ఉపాధ్యాయుల పట్ల విద్యాశాఖ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని భావన సర్వత్ర నెలకొని ఉందన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా విద్యాశాఖ కార్యాలయాల ఎదుట నిరసన చేపట్టమని తెలిపారు. కాబట్టి తమ ఆందోళన గమనించి బోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని, ఉపాధ్యాయులకు 2 నెలలుగా చెల్లించవలసిన జీతాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు ఎం. సోమశేఖర్ నాయుడు, ఎన్. మణిగండన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి

**6 వేల కోట్లతో ప్రధాని మోడీ దృష్టికి ప్రతిపాదనలు**

**ఎంపీ వల్లభనేని బాలసౌరి బాలశౌరి వెల్లడి**



**మచిలీపట్నం, జూలై 26(నినాదం):** బందరు పార్లమెంటు పరిధిలో రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ఢిల్లీ స్థాయిలో కృషి చేస్తున్నామని ఎంపీ వల్లభనేని బాలసౌరి అన్నారు. ప్రజల త్రాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి 6 వేల కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలను ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ వెల్లడించారు. మండలంలోని అంగులూరు గ్రామంలో ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.32 లక్షల ఎన్ హెచ్ పి సి సంస్థ సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ- హాల్ ను ఎమ్మెల్యే రాముతో కలిసి, ఎంపీ బాలసౌరి ప్రారంభించారు. పర్యటనలో భాగంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ బాలసౌరి మీడియాతో మాట్లాడారు.. పార్లమెంటు- పరిధిలోని రోడ్లు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దఅష్టి పెట్టినట్లు- తెలిపారు. ముఖ్యంగా కృష్ణానదికి ఆనుకొని ఉన్న ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రజాప్రతి నిధులందరం ఉమ్మడిగా కఅషి చేస్తున్నామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా రూరల్ డెవలప్మెంట్ శాఖ ఆధ్వర్యంలో 6వేల కోట్లతో వాటర్ ప్రాజెక్టు నిర్మాణానికి అంచనాల రూపొందించామని, ఈ ప్రాజెక్టును ప్రధాని మోడీ దఅష్టికి తీసుకెళ్లగా ఆయన కూడా సానుకూలంగా స్పందించినట్లు- ఎంపీ బాలసౌరి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం, కేంద్ర సంస్థల సహకారంతో ఈ మెగా ప్రాజెక్టు కార్యరూపం దాల్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. మచిలీపట్నం పార్లమెంటు- పరిధిలోని రోడ్ల సమస్యలను సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు- పేర్కొన్నారు. రాబోవు రెండేళ్లలో అన్ని రహదారులతో పాటు-గా, రైతులకు ఉపయోగపడేలా డొంక రోడ్లను కూడా అభివఅద్ధి చేసేందుకు ప్రతిపాదనల రూపొందించినట్లు- ఆయన చెప్పారు. ప్రజల విజ్ఞప్తుల మేరకు రైల్వే సమస్యలపై త్వరలో అధికారులతో సమావేశం నిర్వహించి... పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కొన్ని కారణాలతో ఆగిన మచిలీపట్నం తిరుపతి -ట్రైన్ త్వరలో తిరిగి ప్రారంభం అవుతుందని ఎంపీ బాలసౌరి వెల్లడించారు. 18 కోట్ల నిధులతో గుడివాడ మెయిన్ రోడ్డు అభివఅద్ధి పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, బైపాస్ రోడ్డు సమస్యను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దఅష్టికి తీసుకెళ్లానని ఆ సమస్యను కూడా పరిష్కరిస్తానన్నారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ సోదరుడు ఎంపీ బాలసౌరి సహకారంతో రానున్న రోజుల్లో గుడివాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా అపరిష్కఅతంగా ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటు-న్నట్లు- పేర్కొన్నారు. గుడివాడ అభివఅద్ధికి సహకరిస్తున్న ఎంపీ బాలసౌరికు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు. రాబోవు రోజుల్లో గుడివాడ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము తెలిపారు. గ్రామ పర్యటనలో పాల్గన్న ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము వెంట పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొనగా.... వీధి వీధినా ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా గ్రామంలోని స్వర్గీయ భారతరత్న అంబేద్కర్, స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాలకు నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి నాయకులు సాయన పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలు అందించాలి

**నూతన మార్కెట్ కమిటీకి ఎమ్మెల్యే గిడ్డి సూచన**

**కోనసీమ,జూలై26(నినాదం):** నూతన ఒరవ డితో రైతులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గం తగిన గుర్తింపు తీసుకురావాలని ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ కోరారు. నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ- కార్యాలయంలో శనివారం ఎఎంసి ఛైర్మన్ పెనుమాల లక్ష్మి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ డైరెక్టర్లు అంతా రైతుల దీర్ఘకాల సమస్యలు గుర్తించి ప్రణాలికలు సిద్ధం చేసుకోని వాటి పరిష్కారానికి కృషి చేసి మెరుగైన సేవలు అందించాలన్నారు. కార్యదర్శి జి. ప్రదీప్ మే, జూన్ నెలల ఆదాయ వ్యయాలు వివరించారు. ఛైర్మన్ లక్ష్మి మాట్లాడుతూ అధికారులు, డైరెక్టర్లు, రైతులు సలహాలు, సూచనలతో మెరుగైన సేవలందిస్తామన్నారు. మార్కెట్ కమిటీ- ప్రధాన కార్యాలయం ఉత్తరం వైపు ప్రహరీ నిర్మాణం, సిసి రోడ్లను ఆనుకుని ఉన్న స్థలం గ్రావెల్ ఫిల్లింగ్ చేయుట, సైకిల్ షెడ్ నిర్మాణం, విద్యుత్ స్తంభాలు మరమ్మతులు చేసి మార్కెట్ యార్డ్ చుట్టూ విద్యుత్ లైట్లు- ఏర్పాటు- చేయుటకు సమావేశం తీర్మానించడమైయినది. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ గుడాల వెంకటరమణ, డైరెక్టర్లు బండారు శ్రీను, బొక్కా లలితా దేవి, కందిబోటి సత్య ఈశ్వరి, కుంపట్ల మల్లికార్జునరావు, లంకె వెంకటలక్ష్మి, లూటు-కుర్తి సత్యనారాయణ, నిమ్మకాయల వెంకటలక్ష్మి, నూకల విశ్వేశ్వరరావు, పెంట ఏసు కుమారి, పినిశెట్టి రామచంద్రశేఖర్ పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న ఐదుగురి అరెస్ట్

**గుడివాడ, జూలై 26(నినాదం):** గంజాయి అమ్మకాలు నిర్వహిస్తున్న ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1.3 కేజీలు స్వాధీనం చేసుకున్నట్లు- 1 టౌన్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. శనివారం స్థానిక 1టౌన్ పోలీసు స్టేషన్‌లో సిఐ మాట్లాడుతూ కృష్ణా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గంగాధర్‌రావు ఆదేశాల మేరకు గుడివాడ సబ్-డివిజనల్ పోలీసు ఆఫీసర్ ధీరజ్ వినీల్ పర్యవేక్షణలో శుక్రవారం స్థానిక ధనియాలపేట సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్న డొంక రోడ్డులో గంజాయి అక్రమంగా అమ్మకాలు నిర్వహిస్తున్న ఐదుగురిని అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుండి 1.3 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించామన్నారు.

# లిక్కర్ కేసులో అవినీతిపరులకు శిక్ష తప్పదు

**మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

**కోనసీమ,జూలై26(నినాదం):** ప్రజాస్వామ్యంలో తప్పు చేసిన వారెవరైనా శిక్ష తప్పదని ఏపీ రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. తప్పుచేసి తప్పించుకుందామంటే కుదరదని అన్నారు. గత పాలకులు మద్యంలో రూ.4 వేల కోట్లు- అవినీతి చేసి జైలుపాలయ్యారని ఎద్దేవా చేశారు. మద్యం కేసులో నిజాలు బయటకు వస్తున్నాయని, వైకాపా నేతల బండారం బయటపడుతోందన్నారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం గోపాలపురంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఆయా గ్రామాల్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైకాపా హయాంలో తెదేపా నాయకులు, కార్యకర్తలపై పెట్టిన కేసులపై విచారణ జరిపించి న్యాయం చేస్తామన్నారు.

# మైనర్ బాలిక హత్య కేసు

**కడప,జూలై24(నినాదం):** మైనర్ బాలిక హత్య కేసు విచారణ కొనసాగుతుందని డిఐజి కోయ ప్రవీణ్ తెలిపారు. శనివారం కడపలో ఆయన మీడియాతో మాట్లాడారు. సెల్ టవర్ ఆధారంగా 350 మందిని గుర్తించామని తెలిపారు. అదే రోజు పక్కనే ఉన్న గ్రామంలో ఒక జాతర జరిగిందని చెప్పారు. రెండు సెల్ టవర్లు ఒకే ప్రాంతంలో ఉండడంతో ఆ ప్రాంతంలో ఉన్న 300 మందిని విచారించామని పేర్కొన్నారు. మిగిలిన 50 మందిని విచారించాల్సి ఉందన్నారు. దర్యాప్తులో వేగం పెంచుతామని తెలిపారు.

భాగ్యనగర సౌభాగ్యం

# నిలిపేదెలా? !

చిన్న వర్షం వచ్చినా హైదరాబాద్ రోడ్లు వరదలను తలపిస్తున్నాయి. మామూలు రోజుల్లో ట్రాఫిక్ చిర్రెత్తు కొచ్చేలా చేస్తోంది. ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బందిగా మారుతోంది. వర్షాం వస్తే నరకం కనిపిస్తోంది. హైదరాబాద్ విస్తరిస్తున్నా అందుకు తగ్గట్లుగా డ్రైనేజీని ఆధునీకరించడం లేదు. అలాగే వానవస్తే నీరు పోయేలా చేయడం లేదు. వేలకోట్ల ఆదాయం వస్తున్నా నగరం అభివృద్ధి విషయంలో పాలకులు శ్రద్ధ వహించడం లేదు. కెసిఆర్ హైదరాబాద్ గురించి కాకమ్మ కబుర్లు ఎన్నో చెప్పారు.హుస్సేన్ సాగర్‌ను కొబ్బరినీళ్లలా తయారు చేస్తానని ప్రగల్భాలు పలికారు. దాదాపు పదేళ్లు అధికారంలో ఉన్నా ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. అయినా ఎలాంటి పురోగతి కానరావడం లేదు. ప్రలను బుజ్జగించే పనులు తప్ప కఠినంగా నగర సుందరీకరణ, ట్రాఫిక్ ఫ్రీ రోడ్లను అభివృద్ధి చేయడం లేదు. హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కావాలి. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు,దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్యలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. వీటి గురించి ఏ పార్టీ వారు కూడా మాట్లాడడం లేదు. మత కట్టడాలను తొలగించడం పాపమనా లేక, పార్టీలకు భయపడో కానీ వాటి జోలికి వెళ్లడం లేదు. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణ, విస్తరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కు పాదం మోపాలి. హైడ్రా కొంతమేర కూల్చివేతలు చేపట్టడం ఆహ్వానించదగ్గదే. అయితే నాలాల ఆక్రమణలను పెద్ద ఎత్తున తొలగించాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి నుంచి బయటపడేలా ప్రణాళికలు సిద్ధం చూసుకోవాలి. హైదరాబాద్ రూపు రేఖలు మారబోతున్నాయన్న విశ్వాసం ప్రజల్లో కలగాలి. ప్రజలను కూడా ఇందులో బాధ్యులను, భాగస్వాములను చేయాలి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పడం కాకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి. నగరంలో పారిశుద్ధ్య, మురుగు నీటి, తాగునీటి సమస్యలు గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు ఎవరైనా అంగీకరించాల్సిందే. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన డానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం చేసుకోవాలి. ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడం కలసి వస్తోంది. అలాగే అన్యక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్ధతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చేస్తామని సిఎం రేవంత్ పదేపదే ప్రకటించారు. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించు కుంటాయి. ఇకపోతే జిహెచ్ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణ సాకారమయితే మరింత సౌకర్యంగా ఉంటుంది. పాత నగరానికి మెట్రో విస్తరణ, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ వంటివన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్ఓ, వీఆర్ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్టయ్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు హైడ్రా చేస్తున్న కృషికి అందరూ తోడ్పాటు అందించాలి. జీహెచ్ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరిం చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి వచ్చాయి. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జాల పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం హైడ్రా చేపట్టిన పనులను స్వాగతించాలి. ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది. హైదరాబాద్ నగరంలో శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాలతో ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకొని హైడ్రా అధికారులు నీటిపారుదల, రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ఎలానింగ్ అధికారులతో కలిసి సర్వే చేసి ఆక్రమిత భూముల వివరాలను వెలికితీసి, అక్రమ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేలా పోలీసులతో సమన్వయం చేయాలి. ప్రధాన రహదారుల పక్కన ఫుట్‌పాత్‌లపై శాశ్వత ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టిసారించాలి. వరద నిర్వహణకు జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బృందాల పనితీరును క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తం చేయాలి. నిర్దిష్టమైన బృహత్ లక్ష్యాలతో సాగితేనే హైదరాబాద్ మంచి నగరంగా రాణించగలదు.

ఎడిటోరియల్

## జూదంతో సర్వ నాశనం!

( ఆధ్యాత్మిక చింతన )



తిరుమల,(నినాదం): చెడు వ్యసనాలను, దురాచారాలను ఏ సందర్భంలోనూ ఎవరూ ప్రోత్సహించ కూడదు. జూదం, వేట, స్త్రీ, మద్యపానం, దేశదిమ్మరి తనం, నిద్ర... ఈ వ్యసనాలు కలిగిన ప్రభువులు శీఘ్రంగా వినాశనం చెందు తారని చాణక్యుడి సూక్తి. నిజానికి ఏ వ్యసనమైనా మనిషికి మేలు చేయదు. మనిషిలోని చెడుగుణాలు ఎప్పుడూ అతడి పతనానికి దారితీస్తాయి. దుర్యోధనుడిలో ఎన్నో సుగుణాలు ఉన్నాయి. వాటిలో అక్షరాక్షరం అని ఒకటుంది. దాంట్లో జూదగాణ్ని ఉద్దేశించి వేదం 'ఓ జూదరీ, నీకు విలువ ఉండదు... నీ జూదం కారణంగా నీ సంతానానికి గౌరవం ఉండదు. నీకు బంగారం కూడా ఇసుక వస్తువుల కనిపిస్తుంది. జూదం కారణంగా మొత్తం కుటుంబాన్ని నాశనం చేసుకున్న నిన్ను బంధువులు, స్నేహితులు... అందరూ సంతలో అమ్మకానికి పెట్టిన బక్కచిక్కిన ముసలి గుర్రంలాగా చూస్తూ నవ్వుకుంటారు తప్ప- ఒక్కరూ సహాయం చేయడానికి ముందుకు రారు. మానుకో ఆ వ్యసనాన్ని, కాపాడుకో కుటుంబాన్ని' అంటుంది. ఎంత మంచిమాట అది! మద్యపాన సేవనం ప్రమాదం, అనారోగ్య హేతువే కాదు సంఘంలో పరువు ప్రతిష్ఠలను సైతం అది దిగజారుస్తుంది. అందుకే 'మనసు స్వభావం చంచలత్వం. కేవలం అభ్యాసం ద్వారానే దాన్ని నియంత్రించగలం' అని గీతలో శ్రీకృష్ణుడు ఉపదేశించాడు. నిత్యం బాహ్యవిషయాల వైపు పరుగులిడుతూ చెడు అలవాట్లకు బానిసైన మనసును సన్మార్గంలో పయనించేలా అభ్యాసం చేయాలి. మనలోని ప్రశాంతతను, బుద్ధిని, ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేసే దేన్నయినా సరే మనిషి విడిచిపెట్టాలి అన్నారు స్వామి వివేకానంద. ఇలా చేస్తేనే మనిషి మనిషిగా మంచివాడుగా నిలబడతాడు.

# భారత సైనిక వ్యవస్థ మరింత పటిష్టం

భవిష్యత్ ముప్పును ఎదుర్కొనేలా వ్యూహం

దళాలతో కలిపి ప్రత్యేకంగా రుద్ర విభాగం

సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి



న్యూఢిల్లీ,(నినాదం): పాక్‌తో యుద్ధం, చైనాతో సరిహద్దు వివాదాల నేపథ్యంలో భారత సైన్యం ఎప్పటికప్పుడు వ్యూహాలను మారుస్తూ బలోపేతం అవుతోంది. ఇటీవల ఆపరేషన్ సిందూర్‌లో మన బలగాల సత్తా చాటాయి. అయితే దీనిని మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతునే ఉన్నాయి. ఈ క్రమంలో శత్రుమూకల ఆట కట్టించేలా భారత సైన్యంలో ఓ శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. భవిష్యత్తు ముప్పును ఎదుర్కొనేలా 'ఆల్ ఆర్మ్స్ బ్రిగేడ్‌'ను ఏర్పాటుచేసినట్లు సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేదీ వెల్లడించారు. దీనికి 'రుద్ర' అని పేరు పెట్టినట్లు తెలిపారు. శనివారం 'కార్గిల్ విజయ్ దివస్' సందర్భంగా ఆయన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుద్ర ఏర్పాటును ప్రస్తావించారు. భారత సైన్యం ప్రస్తుత సవాళ్లను విజయవంతంగా ఎదుర్కోవడంతో పాటు- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉండేలా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు- జనరల్ ద్వివేదీ వెల్లడించారు. పదాతిదళం, యాంత్రిక పదాతిదళం, సాయుధ యూనిట్లు- ఫిరంగిదళం, ప్రత్యేక దళాలు, మానవరహిత వైమానిక వ్యవస్థలు వంటి వ్యవస్థలతో కూడిన దళం ఇదని వెల్లడించారు. అన్ని దళాలకు ఇందులో భాగస్వామ్యం ఉంటుంది. సరిహద్దుల్లోని శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేందుకు భైరవ్ అనే లైట్ కమాండో బెటాలియన్ యూనిట్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా.. ఇప్పటికే రెండు పదాతిదళ బ్రిగేడ్లు రుద్రలో భాగమైనట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలచివేసిందన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదాన్ని సహించేది లేదనే గట్టి సందేశాన్ని పాకిస్థాన్‌కు ఇచ్చామన్నారు. దేశ ప్రజల విశ్వాసం, ప్రభుత్వం ఇచ్చిన స్వేచ్ఛ కారణంగా ఇది సాధ్యమైందన్నారు. మన ఐక్యత, సార్వభౌమత్వాన్ని సవాలు చేయడంతో పాటు- ప్రజలను హాని చేయాలని చూసేవారికి ఇది సరైన సమాధానం చెప్పిందన్నారు. పాక్‌లోని ఉగ్రమూకల సదుపాయాలను నేలమట్టం చేయడంతో పాటు- ఆ దేశ దుందుడుకు చర్యలను కూడా అరికట్టామన్నారు. భారత్ నిర్ణయాత్మకమైన విజయం సాధించిందని వ్యాఖ్యానించారు.

ఇదిలావుంటే కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు భారత వాయుసేన ఘనంగా నివాళులర్పించింది. కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియోను రూపొందించింది. ఆ వీడియోను వాయుసేన తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకుంది. అమరవీరుల ధైర్యం, త్యాగం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొంది. 1999 మే-జులై మధ్య భారత్, పాకిస్తాన్ మధ్య కార్గిల్ యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. ముజాహిదీన్ ముసుగులో నియంత్రణ రేఖ దాటి భారత భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన శత్రు సైన్యాలు కార్గిల్‌లో ఖాళీగా ఉన్న కీలక స్థావరాలను వశం చేసుకున్నాయి. వీరి ఆక్రమణను తెలుసుకున్న భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్'ను ప్రారంభించింది.. ఎదురుదాడి చేసి స్థావరాలను తిరిగి సొంతం చేసుకుంది. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటూ అమరవీరులకు నివాళులర్పిస్తున్నారు.

# అత్యంత విశ్వసనీయ నేతగా మోడీ

## గ్లోబర్ లీడర్ సర్వేలో ప్రధాని టాప్



న్యూఢిల్లీ, (నినాదం): ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధానిమోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో అత్యధికుల ఆమోదంతో ఆగ్రస్థానంలో నిలుపుకున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంతో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వహించారు.ఈసర్వేలో ప్రధాని నెం.1గా నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వియ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు- ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు.అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉన్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా ఉందని కామెంట్ చేశారు. మార్నింగ్ కన్సల్ట్ నిర్వహిస్తున్న సర్వేల్లో మోదీ 2021 నుంచి ప్రథమ స్థానంలోనే కొనసాగుతున్నారు. సర్వేల్లో ప్రధానికి మద్దతుగా నిలుస్తున్న వారి సంఖ్య 70 శాతానికి పైగానే ఉంటోంది. 2022 సర్వేలో కూడా 13 ప్రపంచ నేతల్లో జనాదరణ పరంగా ప్రధాని టాప్‌లో నిలిచారు. ఇక 2023 నాటి సర్వేలో ఆయన అప్రూవల్ రేటింగ్స్ 76 శాతానికి ఎగబాకాయి. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన సర్వేలో విశ్వసనీయత రేటింగ్స్ గరిష్టంగా 78 శాతాన్ని తాకాయి. ఇక తాజా సర్వేలో ప్రధాని తర్వాతి స్థానంలో దక్షిణ కొరియా నేత లీ జే మ్యుంగ్ ఉన్నారు. 59 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో రెండో స్థానంలో నిలిచారు. ఆ తరువాతి స్థానాల్లో అర్జెంటీనా నేత జేవియర్ మైలీ (57 శాతం), కెనడా అధినేత మార్క్ కార్నీ (56 శాతం) ఉన్నారు. ఇక ఈ జాబితాలో 44 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

# వృద్ధాప్యంలో అమ్మనాన్నలకు పిల్లలు ఊత కర్రలు కావాలి !

(27 జూలై "నేషనల్ పేరెంట్స్ డే" లేదా "జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం" సందర్భంగా)

"మాతృదేవోభవ, పితృదేవోభవ" అంటున్నది హిందూ సమాజం. అమ్మ లేనిదే జన్మ లేదు. నాన్న లేనిదే లోక జ్ఞానం కలగదు. అమ్మ బుడిబుడి అడుగులు వేయిస్తే, నాన్న బిడ్డ చేయి పట్టి లోకాన్ని పరిచయం చేస్తాడు. అమ్మ నాన్నలే ఆది దేవతలు. శిశువుకు తొలి గురువు అమ్మ అయితే రెండవ గురువుగా నాన్న నిలుస్తాడు. పిల్లల్ని కనడానికి ముందు నుంచే అమ్మనాన్నలు సంతానవృద్ధి కోసం తమ జీవితాలను అంకితం చేస్తారు. గర్భం దాల్చిన అమ్మ నవ మాసాలు కడుపులో బిడ్డను మోసి, పోషించి, ప్రసవ వేదనను అనుభవించి, బిడ్డను కని, తను పునర్జన్మను పొంది మురిసి పోతుంది. శిశు దశ నుంచి పెరిగే ప్రతి క్షణం నాన్న పాత్రతో పాటు త్యాగం అనన్యసామాన్యంగా ఉంటుంది. అమ్మనాన్నలకు పిల్లలే ప్రపంచం, వారి అభివృద్ధే ఆనందం, వారి నవ్వులే తమ అంతిమ లక్ష్యం అని తెలుసుకోవాలి. తల్లిదండ్రులు అయ్యే వరకు అమ్మనాన్నల పాత్ర మనకు పూర్తిగా అవగతం కాదు.



2025 రోజున "నేషనల్ పేరెంట్స్ డే లేదా జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం" పాటించడం 1995 నుంచి ఆనవాయితీగా మారింది. తల్లిదండ్రులు పంచే ప్రేమ, పెంపకంలో చూపే ప్రత్యేక శ్రద్ధ, పిల్లల ఎదుగుదలలో చూపే అలుపెరుగని ప్రయత్నాలను ప్రశంసిస్తున్నాయి కూడా.

జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం:

నేటి డిజిటల్ యుగంలో పిల్లలకు, తల్లిదండ్రులకు మధ్య ఏదో తెలియని తెరలు అడ్డుపడుతున్నాయి. తల్లిదండ్రులు పిల్లలతో గడిపేందుకు విలువైన సమయమే సన్నగిల్లుతోంది. తల్లిదండ్రుల ప్రాధాన్యాన్ని గ్రహించి, వారితో జీవితకాలం చేతులో చేయి వేసి నడవడం, పిల్లలతో తల్లిదండ్రుల సంబంధాలను బలపడడం, జీవిత చరమాంకంలో తల్లితండ్రులకు ఆసరాగా ఊతకర్ర లాగా నిలవడం అనే లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని నాటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి ఏట నాలుగవ ఆదివారం, అనగా 27 జులై తల్లితండ్రులు తమ పిల్లలకు జీవితకాలం పాటు రక్షణ గొడుగులు. కుటుంబానికి ఇల్లు తండ్రి అయితే ఆ ఇంటి దర్వాజకు ఆకు పచ్చ తోరణం, గడపకు పసుపు పారాణి లాంటి శుభం అమ్మ అవుతుంది. 2025 జాతీయ తల్లితండ్రుల దినం వేదికగా ఎదిగిన పిల్లలకు తల్లితండ్రులను చూసుకునే బాధ్యతను వివరించడం జరగాలి. తల్లితండ్రులు పిల్లలకు భావోద్వేగ మద్దతు, అవసరమైన పోషణను అందించడం, ఉజ్వల భవితకు బాటలు వేయడం, లోక జ్ఞానాన్ని అందించడం, సంస్కారాలను నూరి పోయడం, క్రమశిక్షణ కల్పించగలగడం లాంటి ప్రధాన అంశాలపై దృష్టి పెడతారు. వృద్ధ తల్లిదండ్రులు పిల్లల నుండి ఆప్యాయతను మాత్రమే కోరుకుంటారని నేటి యువత తెలుసుకోవాలి.

పిల్లల శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక అభివృద్ధికి అమ్మనాన్నల హద్దులు లేని మద్దతు ఇస్తారు. పిల్లల కనీస అవసరాలను తీర్చడం, విద్యాబుద్ధులు నేర్పించడం, సంరక్షణ బాధ్యతలు తీసుకోవడం, నైతిక శిక్షణను ఇవ్వడం, ప్రోత్సాహ స్ఫూర్తిని అందించడం, వివిధ సమయాల్లో అవసర సహాయం చేయడం, అవ్యాజమైన ప్రేమ - అనంతమైన ఆప్యాయతలను పంచడం, మానవ సంబంధాలను ఏర్పరచడం లాంటి గురుతర బాధ్యతలను తల్లిదండ్రులు స్వచ్ఛందంగా, తమ జీవిత ఏకైక లక్ష్యంగా తీసుకుంటారు. అలాంటి అమ్మనాన్నలను ఎదిగిన పిల్లలు చక్కగా, గౌరవంగా, భద్రంగా, ఆప్యాయంగా చూసుకోవడం, వారి త్యాగాలకు ధీటుగా పిల్లలు తిరిగి రుణం తీర్చుకోవడం కనీస కర్తవ్యం అని తెలుసుకొని మసలు కోవాలి. అమ్మనాన్నలను ఆది దేవతలుగా భావించాలి, వారి రుణాన్ని కొంతైనా తీర్చుకునే విశ్వ ప్రయత్నం చేయాలి.

పేగు బంధం పరమ పవిత్రం:


తల్లి ప్రత్యక్ష పేగు బంధం పరమ పవిత్రం. తండ్రి తెర వెనుక త్యాగాలు పిల్లల ఎదుగుదలకు మూల స్తంభాలు. జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం రోజున తమ జన్మ ప్రదాతలను తగు రీతిలో ఘన సమానంగా సన్మానించుకోవాలి. కుటుంబం పెద్దలుగా తమ పిల్లలకు ... అమ్మనాన్నల రుణం కొంతైనా తీర్చుకునే ప్రయత్నాలు చేయాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

కార్గిల్ యుద్ధవీరుల

# సంస్మరణ

నివాళి అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని




న్యూఢిల్లీ, (నినాదం): కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ.. అమర జవాన్లకు నివాళులు అర్పించారు. నాటి యుద్ధంలో పాక్‌పై విజయం కోసం జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రధాని, రాష్ట్రపతితోపాటు త్రివిధ దళాధిపతులు కూడా అమర జవాన్లకు నివాళులు అర్పించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్లకు నివాళులు అర్పిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్ వేదికగా స్పందించారు. దేశ సైనికుల ధైర్య సాహసాలు, సదలని పట్టుదలకు ఈ రోజు చిహ్నమని వ్యాఖ్యానించారు. వారి త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి నిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కూడా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత మాత బిడ్డల ధైర్యసాహసాలు, త్యాగాలను ఈ రోజు గుర్తుకు తెస్తోందని అన్నారు. భారత్ సగర్వంగా తలెత్తుకునేలా జవానులు తమ జీవితాలను అంకితం చేశారని వ్యాఖ్యానించారు. 1999లో పాక్‌పై యుద్ధంలో విజయాన్ని, అమర జవానుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా జులై 26న భారత్‌లో కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 1999 మేలో పాక్ సైనికులు ఉగ్రవాదుల వేషాల్లో భారత్‌లోకి చొరబడ్డారు. కార్గిల్ ప్రాంతంలోని ఎత్తైన భూభాగాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. పాక్ ఆట కట్టించేందుకు భారత్ ఆపరేషన్ విజయ్‌ను ప్రారంభించింది. కఠిన వాతావరణ పరిస్థితులకు ఎదురు నిలిచిన భారత జవాన్లు అద్భుత పోరాట పటిమతో పాక్ సైనికులను తరిమి కొట్టి భారత భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రెండు నెలల పాటు- ఈ ఆపరేషన్ సాగింది. విజయ సాధించామని భారత్ జులై 26న అధికారికంగా ప్రకటించింది. ఇక ఈ ఆపరేషన్ సందర్భంగా 527 మంది సైనికులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు.

# భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అబ్దుల్ కలామ్

## మిస్సైల్ మ్యాన్ వర్ధంతి

ప్రపంచ విద్యార్థుల దినోత్సవం

అబ్దుల్ కలామ్.. ఈ పేరు తెలియని భారతీయుడు ఉండడంటే ఆశ్చర్యం లేదు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఆయన. ఓ మధ్య తరగతి కుటుంబంలో జన్మించి.. నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలు అధిరోహించిన ఆయన జీవిత ప్రస్థానం నిజంగా అద్భుతం. దేశం కోసం పెళ్లి చేసుకోకుండా బ్రహ్మచారిగా ఉండిపోయిన ఆయన జీవితం ఆదర్శం. అనితర సాధ్యమైన విజయాలను తన ఖాతాలో వేసుకోవడం గొప్పతనం. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన కలాం. హార్ట్ స్టెంట్ రూపొందించడం లోనూ పాత్ర పోషించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం. భారతదేశంలో ఉన్న అతికొద్దిమంది గొప్ప శాస్త్రవేత్తల్లో ఏపీజే అబ్దుల్ కలాం ఒకరు. ఆయన జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటారు. అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం లో ఓక ముస్లిం కుటుంబంలో 1931 అక్టోబర్ 15న జన్మించారు. తండ్రి పేరు జైనులబుద్దీన్ మరకాయర్, తల్లి పేరు ఆషియమ్మ జైనులబుద్దీన్. అబ్దుల్ కలాం పూర్తి పేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం ఆర్థికంగా వెనుకబడిన, కుటుంబానికి సహాయం చేయడానికి చిన్న వయసు లోనే న్యూస్ పేపర్లు వేసేవాడు. రామేశ్వరంలోని శ్వార్జ్ మిషన్ హైస్కూల్లో ఆయన రామనాథపురంలోని స్క్వార్ట్ మెట్రిక్యులేషన్ స్కూల్లో పదో తరగతి వరకు చదువు కున్నాడు. చదువు అంత అంత మాత్రమే అయినప్పటికీ నేర్చుకోవాలనే తపన ఎక్కువగా ఉండేది. స్కూల్లో ఉపాధ్యాయుడు ఒకసారి సముద్రపు ఒడ్డుకు తీసుకువెళ్లి పక్షి ఎలా ఎగురుతుందో చూపించాడు. అప్పటి నుండి కలాం కూడా పక్షిలా ఎగరాలను కున్నాడు. ఎలాగైనా పైలెట్ కావాలని అనుకున్నాడు. తరువాత తిరుచ్చిలో సెయింట్ జోసెఫ్ కళాశాలలో డిగ్రీ పట్టా పొందాడు. కలాం తన చిన్ననాటి కోరిక నిజం చేసు కోవడానికి మద్రాసులోని ఎమ్ఐటీలో చేరాడు. ఐతే ఇన్స్టిట్యూట్ లో చేరాలంటే వెయ్యి రూపాయలు ఫీజు కట్టాల్సి వచ్చింది. కానీ ఆయన తండ్రి దగ్గర లేనప్పుడు కలాం అక్క తన రెండు గాజులు అమ్మి ఫీజ్ కట్టింది. ఎలాగైనా బాగా చదివించాలని ఉన్నతమైన స్థానంలో చూడాలని తన కుటుంబ సభ్యులు పడుతున్న కష్టాన్ని తన మీద వాళ్లకు నమ్మకాన్ని చూసి చలించి పోయాడు. చివరకు స్కాలర్‌షిప్ సహాయంతో ఎంఐటీ లో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేయగా, అందులో నాటికల్ ప్రవేశ పరీక్షల్లో 8 ఉద్యోగాలు ఉంటే తనకు 9వ స్థానం రావడంతో తృటిలో పైలెట్ అయ్యే అవకాశాన్ని కోల్పోయాడు. కలాం తన చిన్ననాటి కల చేజారి పోయింది. 1960 కలాం డీఆర్డీఓ (%ఆ=ఖా%)లో ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ లో శాస్త్రవేత్తగా చేరారు. అక్కడ భారత సైన్యం కోసం ఒక చిన్న హెలికాప్టర్ డిజైన్ చేయడం ఆయన పని. కొన్ని రోజులకి ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ నుండి కలాం కి ఇంటర్వ్యూ రమ్మని పిలుపు వచ్చింది. ఇప్పుడు దీనినే ఇస్రో (%ఖా%) పిలుస్తున్నారు. ప్రొఫెసర్ విక్రం సారాభాయ్ ఇంటర్వ్యూ చేశారు. అలా కలాం రాకెట్ ఇంజనీరుగా సెలెక్ట్ అయ్యారు. విక్రం సారాభాయ్, కలాం కలిసి ఇస్రో ను ఎంతగానో అభివృద్ధి చేశారు. 1962లో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోలో చేరి, ఇతర శాస్త్రవేత్తలతో కలసి అనేక కృత్రిమ ఉపగ్రహాలను విజయ వంతంగా ప్రయోగించారు. రోహిణి ఉపగ్రహాన్ని జులై 1980లో విజయవంతంగా భూమి సమీప కక్ష్యలోకి పంపిన భారత దేశపు తొలి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం (%ఖా-×××%) ని అభివృద్ధి చేయడంలో ప్రాజెక్టు డైరెక్టరుగా ఆయన కృషి ఎంతో ఉంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం. క్రమంలో ఆరు నెలలపాటు రాకెట్ లాంచింగ్ టెక్నిక్ మీద ట్రైనింగ్ కోసం అమెరికాలోని "నాసా" వెళ్లే అవకాశం దక్కింది. భారత్ నుండి అంతరిక్షంలోకి శాటిలైట్ పంపాలనేది ప్రొఫెసర్ సారాభాయ్ కోరిక. శిక్షణ పూర్తి అయిన తర్వాత కలాం... సారాభాయ్ మరియు సతీష్ సహకారంతో "రోహిణి" అనే శాటిలైట్ ని అంతరిక్షంలోకి పంపడానికి ఎస్ఎల్వి-3 అనే రాకెట్ ని అభివృద్ధి చేశారు. దేశంలోని ప్రజలందరికీ ఎస్ఎల్వి-3




మీదే కళ్లు ఉన్నాయి. కలాంతో పాటుగా అక్కడ ఉన్న ఎంతోమంది కష్టపడి నిర్మించిన 22 మీటర్ల పొడవైన ఎస్ఎల్వి-3 లాంచ్ అయింది. 315 సెకండ్ల తర్వాత సెకండ్ స్టేజ్ ఫెయిల్ అయి సముద్రంలో కుప్పకూలి పోయింది. కలాంకు ఏదో తెలియని ఆవేదన. దేశ ప్రజల అందరి కళ్లు ఆగిపోయాయి. మళ్లీ తిరిగి 1980 2 వ ఎస్ఎల్వి-3 రెడీ చేశారు. మొదటి దాని లాగానే ఇది కూడా ఫెయిల్ అవుతుందని వ్యాఖ్యానించారు. 18 జులై 1980 లో ఎస్ఎల్వి-3 రోహిణి విజయ వంతంగా ప్రవేశపెట్టింది. అంతరిక్షం లోకి శాటిలైట్ ని పంపగలిగే కెపాసిటీ ఉన్న దేశాల లిస్టులో భారతదేశం కూడా చేరింది. భారత అంతరిక్ష ప్రయోగాలు పునాదులు పడ్డాయి. ఆ నాటి ప్రధానమంత్రి గాంధీ ఫోన్ చేసి ప్రత్యేకంగా అభినందించారు. ఆ తర్వాతి సంవత్సరం 1981లో కలాంకు పద్మభూషణ్ అవార్డు దక్కింది. ఆ తరువాత మన ఆర్మీ కోసం అగ్ని, పృథ్వీ, నాగ్, ఆకాశ్ త్రిశూల్ వంటి శక్తివంతమైన మిస్సైల్ లు తయారు చేసి మన దేశాన్ని ఎవరి మీద ఆధారపడని ఒక శక్తివంతమైన దేశంగా మార్చారు. అందుకే కలాంను మిస్సైల్ మ్యాన్ అంటారు. ఆయన నాయకత్వంలో ఇస్రో ఎంతో అభివృద్ధి చెందింది. 1982లో, ఆయన డీఆర్డీవో డైరెక్టరుగా తిరిగి బాధ్యతలు చేపట్టి గైడెడ్ మిస్సైల్స్‌పై దృష్టి కేంద్రీకరించారు. అగ్ని, పృథ్వి క్షిపణి మిస్సైళ్ల అభివృద్ధి చేసి ప్రయోగించడంలో కీలక పాత్ర పోషించారు. అంతే దేశానికి తొలి మిస్సైల్ను అందించిన ఘనత ఆయనదే. అందుకే ఆయనకు "మిస్సైల్ మాన్" అనే పేరు కూడా వచ్చింది. ఆ తరువాత జులై 1992లో దేశ రక్షణ మంత్రికి సాంకేతిక సలహాదారుగా నియమితులయ్యారు. అలాగే, భారత ప్రభుత్వానికి ప్రధాన సాంకేతిక సలహాదారుగా కేబినెట్ హోదాలో కొనసాగారు. అబ్దుల్ కలాం కృషి ఫలితంగా 1998లో పోఖ్రాన్-%××% అణుపరీక్షలు విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ అణు పరీక్షతో భారతదేశాన్ని అణ్వస్త్ర దేశాల సరసన చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగస్వామిగా ఆయన్ను "మిస్సైల్ మాన్" అని పిలుస్తారు. 1998లో వాజ్ పేయి ప్రధానమంత్రి సమయంలో అమెరికన్ శాటిలైట్స్ కి దొరకకుండా "పోఖ్రాన్" అనే ప్రదేశంలో "ఆపరేషన్ శక్తి" అనే పేరుతో విజయవంతంగా న్యూక్లియర్ టెస్ట్ చేయడంలో కలాం పాత్ర ఎంతగానో ఉంది. గత ఎన్డీయే ప్రభుత్వ హయాంలో వాజ్‌పేయి ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో అంటే 2002 జులై 18న దేశ భారత రాష్ట్రపతిగా ఎన్నిక కాగా, జులై 25న రాష్ట్రపతి భవన్‌లో అడుగు పెట్టారు. ఆయనకు నాటి ఎన్డీయే మిత్రపక్షాలతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ఇవ్వడంతో 90 శాతానికి పైగా ఓట్ల మెజార్టీతో రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. అబ్దుల్ కలాం మన దేశానికి ఏ రాజకీయ అనుభవం లేకుండా పదకొండవ రాష్ట్రపతిగా ఎన్నికైన జ్ఞాని. కలాం సమయంలో ఎక్కువ మందిని కలుసుకున్న రాష్ట్రపతిగా, ప్రజల రాష్ట్రపతి అని అంటారు. అబ్దుల్ కలాం గారు పెళ్లి చేసుకోలేదు. అంతేకాదు, వైద్య రంగంలో పోలియో బాధితుల కోసం, తేలికపాటి ఫరకాల రూపకల్పన చేయడానికి ఎంతో కృషి చేశారు. ఆయన చేసిన కృషికి గాను "భారతరత్న" "పద్మవిభూషణ్", "పద్మభూషణ్" పురస్కారాలతో గౌరవించింది. అబ్దుల్ కలాం పూర్తిగా శాకాహారి. మద్యపాన వ్యతిరేకి. బ్రహ్మచారి. మత ఘర్షణలను నిరసించే శాంతి కాముకుడిగా పేరు గడించారు.




**ఈ నెల 29కే గడువు**
**డిసెంబర్ 13న ప్రవేశపరీక్ష**
**ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో నవోదయ విద్యాలయాలు**

# నవోదయకు ఆన్‌లైన్ అప్లై చేసుకోండిలా

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలోని చొప్పదండి, మామునూర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అయితే 2026–27 విద్యా సంవత్సరంలో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 29తో గడుగు ముగుస్తుండగా డిసెంబర్ 13న ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు దరఖాస్తుల ఆహ్వానంపై ఆయా విద్యాలయాల ప్రిన్సిపాల్స్ ప్రకటనల్లో వెల్లడించారు. నవోదయకు దరఖాస్తు చేసుకోండిలా...




– ఉమ్మడి కరీంనగర్ జిల్లా చొప్పదండి, ఉమ్మడి వరంగల్ జిల్లాలో మామునూరు జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఇలా చేసుకోవాలి.
– ఆన్లైన్ దరఖాస్తు కొరకు అభ్యర్థులు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.
– ఆన్లైన్ దరఖాస్తు www.navodaya.gov.in లో అందుబాటులో ఉంటుంది. అభ్యర్థి ఆధార్ కార్డు, రెసిడెన్సీ సర్టిఫికెట్ ఉండాలి. అభ్యర్థి ఫోటో తీసుకుని వెళ్ళవలెను. స్కాన్ చేసి అప్లోడ్ చేయవలసి ఉంటుంది.

(డాక్యుమెంట్లు అన్నీ జెపిజి ఫార్మాట్లో ఉండాలి).
– అభ్యర్థి, అభ్యర్థి తండ్రి సంతకం (సిగ్నేచర్) తీసుకొని వెళ్ళవలెను.
– అభ్యర్థి చదువుచున్న పాఠశాల గ్రామ పరిధిలో ఉన్నదా లేదా పట్టణ పరిధిలో ఉన్నదా సంబంధిత అధికారి సంప్రదించి ధృవకరించవలెను.
– అభ్యర్థి చదువుచున్న పాఠశాల ప్రాంతం, తల్లిదండ్రుల నివాసం రెండూ ఆయా ఉమ్మడి జిల్లాలోనివై ఉండవలెను.
– రెపరెన్స్ ఐ.డి. పాస్వర్డ్ కొరకు అభ్యర్థి తండ్రి ఫోన్ నెంబర్ ఇవ్వవలసిన ఉంటుంది.
– అభ్యర్థి 3,4,5 తరగతులు చదివిన పాఠశాల ప్రభుత్వ/ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల అయి ఉండవలెను.
– ప్రస్తుతం 5వ తరగతి 2025–26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ/ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదువుతూ ఉండవలెను.
– అభ్యర్థి 01-05-2014 నుండి 31-07-2016 మధ్య జన్మించి ఉండవలెను. అభ్యర్థి పూర్తి విద్యా సంవత్సరంలు చదివి ఉండవలెను. 5వ తరగతి ప్రస్తుతం ఏ జిల్లాలోచదువుతున్నారో తప్పనిసరిగా ఆ జిల్లాలోనే దరఖాస్తు చేయవలెను.
– అభ్యర్థి పాఠశాల మండలం ఏ బ్లాక్ పరిధిలోకి వస్తుందో వెబ్సైట్ చెక్ చేసి ఎంచుకోవలెను. గతంలో నవోదయ పరీక్షకు దరఖాస్తు చేసిన/ వ్రాసిన వారు పరీక్షకు అనర్హులు.


**29లోగా దరఖాస్తు చేసుకోండి...**



**మంగతయారు, ప్రిన్సిపాల్.**
**జవహర్ నవోదయ విద్యాలయం, చొప్పదండి**

2026–27 విద్యాసంవత్సరానికి నవోదయలో ఆరో తరగతిలో ప్రవేశం కోరే విద్యార్థులు ఈ నెల 29లోగా ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలి. జవహర్ నవోదయ పాఠశాలలో మంచి విద్యాబోధన ఉంటుంది. విద్యార్థుల బంగారు భవిష్యత్‌తో నవోదయ మరో మైలురాయి లాంటింది. అర్హత కల్గిన, ఆసక్తి కల్గిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి. డిసెంబర్ 13న ప్రవేశ పరీక్ష ఉంటుంది.

# మెదడుకు మేత



భూమిపై ఉన్న జీవకోటిలో మనిషిని ప్రత్యేకంగా నిలిపేది.. అతని మెదడు మాత్రమే! తనకున్న అదనపు అర్హత.. అతని తెలివితేటలే! వాటి సాయంతోనే.. అన్ని జీవులపైనా ఆధిపత్యాన్ని చూపుతున్నాడు. ఈ క్రమంలో మనిషి మనుగడలో 'మెదడు' కీలకంగా మారుతున్నది. తాజాగా, వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగా.. 'మెదడు ఆరోగ్యం'పై 'హార్వర్డ్ హెల్త్ పబ్లిషింగ్' కొన్ని సూచనలు చేసింది. వాటిని పాటిస్తే.. మెదడు ఆరోగ్యంతోపాటు మానసిక స్థితిని మెరుగుపరుచుకోవచ్చు.

బ్రెయిన్‌ను నిత్యం పనిచేయిస్తూనే ఉండాలి. అప్పుడే దానిలో కొత్తకొత్త కనెక్షన్లు పుట్టుకొస్తాయి. కాబట్టి.. ఎప్పుడూ ఏదో ఒకటి చదువుతూ ఉండండి. క్రాస్‌వర్డ్, సుడోకు లాంటి పజిల్స్‌ను పూర్తిచేయండి. చదరంగం ఆడటం, వేరే భాష నేర్చుకోవడం.. ఇలా సరికొత్త సమాచారంతో మీ మెదడు కుస్తీ పడేలా చూసుకోండి. క్రమంతప్పని వ్యాయామం.. మీ శరీరంతోపాటు మెదడునూ కాపాడుతుంది. రోజూ కనీసం 30 నిమిషాలపాటు నడిస్తే.. మెదడుకు కావాల్సిన ఆక్సిజన్ అందుతుంది. ఇది బ్రెయిన్‌లో కొత్త న్యూరాన్ల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. వ్యాయామంతో రక్తపోటు, ఒత్తిడి కూడా తగ్గుతుంది. భోజనంలో అన్నిరకాల పదార్థాలు ఉండేలా చూసుకోండి. ఆకుకూరలు, బెర్రీలు, గింజలు, చేపలు, బీన్స్‌ను ఎక్కువగా తీసుకోండి. ఇవన్నీ మెదడు ఆరోగ్యానికి భరోసా ఇచ్చే ఒమేగా–3, ఫోలేట్, యాంటి ఆక్సిడెంట్లను అందిస్తాయి. రక్తపోటును అదుపులో ఉంచుకోండి. ముఖ్యంగా, మధ్య వయసులో అధిక రక్తపోటు.. చిత్తవైకల్య ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది.

అవని

# యాపిల్ పండ్లను తొక్కతో సహా తినాల్సిందే



రోజుకో యాపిల్ పండును తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే రాదు అన్న విషయం అందరికీ తెలిసిందే. ఎందుకంటే మన శరీరానికి అవసరం అయిన అనేక పోషకాలు యాపిల్ లో ఉంటాయి. ఈ పండ్లు మనకు సంపూర్ణ పోషణను అందిస్తాయి. దీంతో ఎలాంటి రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. అందుకనే యాపిల్‌ను రోజుకు ఒకటి చొప్పున తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉండదని అందరూ చెబుతుంటారు. అయితే ఇది వాస్తవమే అయినప్పటికీ చాలా మంది యాపిల్ పండ్లపై ఉన్న తొక్క తీసేసి తింటారు. కానీ ఇలా తింటే అనేక పోషకాలను కోల్పోవాల్సి వస్తుంది. యాపిల్ పండ్ల తొక్కలో అనేక విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కనుక యాపిల్ పండ్లతో పూర్తి ప్రయోజనాలు పొందాలంటే తొక్కతో సహా తినాల్సిందే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. యాపిల్ పండ్ల తొక్కలో పండులో కన్నా విటమిన్ కె 332 శాతం అధికంగా ఉంటుంది.

**అధికంగా విటమిన్ ఎ..**

విటమిన్ కె వల్ల ఎముకలు బలంగా మారడంతోపాటు గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకడుతుంది. దీంతో తీవ్ర రక్త స్రావం జరగకుండా ఆపవచ్చు. పొట్టు తీసిన యాపిల్ కన్నా పొట్టుతో ఉన్న యాపిల్ పండులోనే విటమిన్ ఎ 142 శాతం అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. పొట్టు తీసిన యాపిల్‌తో పోలిస్తే పొట్టు ఉన్న యాపిల్‌లో విటమిన్ సి 115 శాతం అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. కొల్లాజెన్ అధికంగా ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో చర్మం సురక్షితంగా ఉంటుంది. అలాగే పొట్టు కలిగిన యాపిల్ లో క్యాల్షియం 20 శాతం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది.

**పొటాషియం కూడా ఎక్కువే..**

పొట్టు కలిగిన యాపిల్ లో పొటాషియం 19 శాతం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని తగ్గిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. యాపిల్‌ను పొట్టుతో సహా తింటేనే ఫైబర్ అధికంగా లభిస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి బయట పడేస్తుంది. కనుక యాపిల్‌ను పొట్టుతో సహా తినాల్సిందే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. యాపిల్ పండ్లను తింటే ఫైబర్ అధికంగా లభించి కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి అనిపించదు. దీంతో జంక్ ఫుడ్, ఇతర ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. యాపిల్‌ను పొట్టుతో సహా తింటేనే ఈ ప్రయోజనం లభిస్తుంది.



**ఇలా చేయండి..**

యాపిల్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. క్వర్సెటిన్, కాటెకిన్, క్లోరోజెనిక్ యాసిడ్, ఫ్లేవనాయిడ్స్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు యాపిల్‌లో సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉండడంతోపాటు టైప్ 2 డయాబెటిస్ రాకుండా చూసుకోవచ్చు. అలాగే క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకోవచ్చు. దీంతో క్యాన్సర్లు రాకుండా ఉంటాయి. ఇలా యాపిల్ పండ్లను పొట్టుతో సహా తింటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే ప్రస్తుతం మనకు మార్కెట్‌లో సేంద్రీయ పద్ధతిలో పండించిన పండ్లు లభించడం లేదు. రసాయనాలు వాడి పండించిన పండ్లే అధికంగా లభిస్తున్నాయి. పైగా కొందరు వ్యాపారులు యాపిల్ పండ్లు మెరిసేలా కనిపించేందుకు వాటిపై రసాయనాలు, మైనం రాస్తున్నారు. కనుక చాలా మంది యాపిల్ పండ్లను తొక్కతో సహా తినేందుకు అంతగా ఇష్టం చూపించడం లేదు. కానీ బాగా కడిగి శుభ్రం చేస్తే యాపిల్‌ను తొక్కతో సహా తినవచ్చు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదు. అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# బొప్పాయి ఆకుల రసంతో.. రోగ నిరోధక శక్తికి చెక్



వర్షాకాలంలో మనకు అనేక వ్యాధులు వస్తుంటాయి. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులతోపాటు దోమల ద్వారా, కలుషిత ఆహారం, నీరు ద్వారా జ్వరాలు వస్తుంటాయి. ముఖ్యంగా మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడుతుంటారు. సాధారణంగా రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటే ఈ వ్యాధులు మనల్ని ఏమీ చేయలేవు. కానీ రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఈ వ్యాధులకు చెందిన లక్షణాలు త్వరగా కనిపిస్తాయి. అలాగే ఈ రోగాల బారి నుంచి బయట పడేందుకు సమయం కూడా ఎక్కువగా పడుతుంది. కనుక ఈ సీజన్‌లో రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలను తీసుకోవాలి. అలాంటి ఆహారాల్లో బొప్పాయి ఆకులు కూడా ఒకటి. బొప్పాయి ఆకుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. మనకు కలిగే అనేక వ్యాధులను తగ్గించడంలో బొప్పాయి ఆకులు అద్భుతంగా పనిచేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. బొప్పాయి ఆకుల రసాన్ని 5 నుంచి 10 ఎంఎల్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ నీటిలో కలిపి రోజూ ఉదయం, సాయంత్రం భోజనం చేసిన తరువాత తాగాల్సి ఉంటుంది. దీంతో అనేక లాభాలను పొందవచ్చు.

**ప్లేట్‌లెట్ల సంఖ్య పెరిగేందుకు..**

విష జ్వరాల బారిన పడిన వారిలో సాధారణంగా ప్లేట్‌లెట్ కౌంట్ పడిపోతుంది. డెంగీ వంటి వ్యాధులు వస్తే ప్లేట్‌లెట్లు ఇంకా ఎక్కువగా వేగంగా నశిస్తాయి. కనుక ప్లేట్‌లెట్లను పెంచేందుకు వైద్యులు మందులను ఇస్తారు. వాటితోపాటు బొప్పాయి ఆకుల రసాన్ని సేవించాల్సి ఉంటుంది. దీంతో ప్లేటె లెట్లు త్వరగా పెరుగుతాయి. జ్వరం లేదా వ్యాధి నుంచి త్వరగా కోలుకుంటారు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బొప్పాయి ఆకుల రసాన్ని సేవిస్తుంటే ప్లేట్‌లెట్లు పెరగడంతోపాటు డెంగీ నుంచి త్వరగా కోలుకోవచ్చని తేలింది. కనుక బొప్పాయి ఆకుల రసాన్ని సేవించాలి. ఈ రసాన్ని తాగితే జీర్ణ శక్తి సైతం పెరుగుతుంది. ఈ ఆకుల్లో పపైన్, కైమోపపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తాయి. దీంతో అజీర్తి తగ్గుతుంది. అలాగే ఇతర జీర్ణ సమస్యలు అయిన కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్ధకం నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..**

బొప్పాయి ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. విటమిన్ సి కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది కూడా యాంటీ ఆక్సిడెంట్ మాదిరిగానే పనిచేస్తుంది. ఈ ఆకుల్లో ఉండే విటమిన్ ఇ, బీటా కెరోటిన్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. బొప్పాయి ఆకుల్లో ఉండే సమ్మేళనాలు క్లోమ గ్రంథిలోని కణాలను ఉత్తేజం చేస్తాయి. దీంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. శరీరం ఇన్సులిన్‌ను కూడా సరిగ్గా గ్రహించేలా చేస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి బొప్పాయి ఆకులు ఎంతగానో మేలు చేస్తాయి. రోజూ ఈ ఆకుల రసాన్ని తాగుతుంటే షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.

**లివర్ సమస్యలు ఉంటే..**

బొప్పాయి ఆకుల రసంలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో లివర్ కణాలు సురక్షితంగా ఉంటాయి. లివర్‌లో ఉండే వ్యర్థాలు బయటకు పోయి లివర్ క్లీన్ అవుతుంది. ముఖ్యంగా ఫ్యాటీ లివర్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. లివర్‌లోని కొవ్వును కరిగించుకోవచ్చు. బొప్పాయి ఆకుల్లో యాంటీ ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది.

# చరిత్ర సృష్టించిన భారత రైల్వే

**దేశంలో మొట్ట మొదటి హైడ్రోజన్‌తో నడిచే ఇంజన్ ఇదే!**



మన భారత రైల్వే మరో చరిత్ర సృష్టించింది. రోజురోజుకు టెక్నాలజీలో దూసుకుపోతోంది. ప్రయాణికుల ప్రయాణాన్ని మరింత మెరుగ్గా ఉండేందుకు సరికొత్త రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఇప్పుడు హైడ్రోజన్‌తో నడిచే ఇంజన్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. దీనిపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ట్వీట్ చేశారు. భారత రైల్వే చరిత్ర సృష్టించింది. ఈ క్రమంలో రైల్వేలు హైడ్రోజన్‌తో నడిచే రైలును విజయవంతంగా పరీక్షించాయి. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో ఈ ట్రయల్ నిర్వహించారు. ఆగస్టు చివరి నాటికి భారతదేశంలో మొట్టమొదటి హైడ్రోజన్‌తో నడిచే రైలును నడపడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇది జింద్–సోనిపట్ మధ్య దాదాపు 90 కి.మీ. దూరం నడుస్తుంది. ఈ హైడ్రోజన్ రైలును రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ధృవీకరించారు. టెస్ట్ రన్ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీంతో పాటు, దాదాపు 35 ఇలాంటి రైళ్లను నడపడానికి ప్రణాళిక ఉంది. దేశంలో మొట్టమొదటి హైడ్రోజన్‌తో నడిచే రైలు ప్రత్యేకత ఏమిటో తెలుసుకుందాం?

విద్యార్థులకు పండగే.. పండగ.. ఆగస్టులో వరుస సెలవులు.. వారం రోజులు

ఇది నాన్-ఏసీ రైలు అవుతుంది. దీనికి 2 హైడ్రోజన్ ఇంధన శక్తి ఇంజిన్లు ఉంటాయి. దీనితో పాటు దీనికి 8 ప్యాసింజర్ కార్లు అంటే కోచ్‌లు ఉంటాయి. ఈ రైలును ఉత్తర రైల్వే జింద్–సోనిపట్ ట్రాక్‌పై నడుపుతుంది. దీని వేగం గంటకు 110 కిలోమీటర్లు ఉంటుంది. 1200 హార్స్‌పవర్ ప్రోటోటైప్ హైడ్రోజన్ ఇంజిన్‌ను ఐసిఎఫ్ అభివృద్ధి చేసింది. ఈ రైలు తక్కువ దూరాలను కవర్ చేయడానికి అభివృద్ధి చేసింది. ఐసిఎఫ్ జనరల్ మేనేజర్ సుబ్బారావు డెక్కన్ హెరాల్డ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మొదటి పవర్ కారుగా పిలిచే దీనిని పరీక్షించామని చెప్పారు. రెండవ పవర్ కారును రాబోయే రెండు వారాల్లో పరీక్షిస్తారు. దీని తర్వాత, మొత్తం రైలును పరీక్షిస్తారు. ఇందులో 8 ప్యాసింజర్ రైళ్లు ఉంటాయి. ఆగస్టు 31 నాటికి మొదటి హైడ్రోజన్ ఆధారిత రైలును నడపాలని ప్లాన్ చేస్తున్నామని అన్నారు. తుది పరీక్షను ఉత్తర రైల్వే నిర్వహిస్తుంది. 2023లో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రాజ్యసభకు తెలియజేశారు. భారత రైల్వేలు "హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్" చొరవ కింద 35 హైడ్రోజన్–శక్తితో నడిచే రైళ్లను నడపాలని యోచిస్తున్నాయని అన్నారు. ప్రతి రైలుకు రూ.80 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. కొండ మార్గాల్లో మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వడానికి ఒక్కో రూటుకు రూ.70 కోట్లు ఖర్చవుతుంది. ఉత్తర రైల్వేలోని జింద్–సోనిపట్ విభాగంలో నడపడానికి సిద్ధంగా ఉన్న హైడ్రోజన్ ఇంధన కణాలకు కూడిన డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ (%ఆబివీఖ%)ను తిరిగి అమర్చడానికి రూ.111.83 కోట్ల విలువైన పైలట్ ప్రాజెక్ట్ కూడా ప్రారంభించినట్లు చెప్పారు. హైడ్రోజన్ రైళ్ల ప్రారంభ రన్నింగ్ ఖర్చు ఎక్కువగా ఉంటుంది. కానీ కాలక్రమేణా అది తగ్గుతుందని భావిస్తున్నారు.

# వందేళ్లు కవరేజీ అందించే పాలసీలు..

**ఎల్ఐసిలో అద్భుతమైన స్కీమ్స్!**




లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌లో రకరకాల పాలసీలు ఉన్నాయి. మంచి కవరేజ్ అందించే పాలసీలు ఉండగా, మంచి రాబడి అందించే పాలసీలు కూడా ఉన్నాయి. పెట్టుబడిదారులకు తమ ఆదాయం పెంచుకునేందుకు ఎల్ఐసీలో పాలసీలు ఉన్నాయి. ఇప్పుడు ఎల్ఐసీలో ఐదు పాలసీలు..

**ఎల్ఐసీ జీవన్ శిరోమణి పాలసీ:**
జీవన్ శిరోమణి పాలసీ అనేది నాన్–లింక్డ్, వ్యక్తిగత జీవిత బీమా పొదుపు పథకం. ఇది బాగా సంపాదించే, వారి పెట్టుబడిని కాపాడుకోవాలనుకునే వారి కోసం ప్రత్యేకంగా రూపొందించింది. మీరు రూ. 1 కోటి బీమా మొత్తంతో పాలసీ తీసుకుంటే,కనీస నెలవారీ ప్రీమియం రూ. 94,000. ఈ ప్లాన్‌లో, మీరు 4 సంవత్సరాలు ప్రీమియం చెల్లించాలి. మీరు నెలవారీ, త్రైమాసిక, అర్ధ–వార్షిక లేదా వార్షిక ప్రాతిపదికన ప్రీమియం చెల్లించవచ్చు.

**ఎల్ఐసీ జీవన్ ఆనంద్ పాలసీ:**
జీవన్ ఆనంద్ యోజన అనేది తక్కువ ప్రీమియంతో అద్భుతమైన రాబడిని ఇచ్చే టర్మ్ ప్లాన్. దీని ప్రత్యేకత ఏమిటంటే రోజుకు కేవలం రూ.45 పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు భవిష్యత్తులో రూ.25 లక్షల వరకు నిధిని సృష్టించవచ్చు. నెలవారీ ప్రీమియం రూ. 1,358..దీనిని మీరు వార్షిక, అర్ధ–వార్షిక, త్రైమాసిక లేదా నెలవారీ ప్రాతిపదికన జమ చేయవచ్చు. మీరు ఈ పాలసీలో బోనస్ ప్రయోజనాన్ని కూడా పొందుతారు. కానీ దీని కోసం కనీసం 15 సంవత్సరాల పాలసీని కొనసాగించడం అవసరం.

**ఎల్ఐసీ జీవన్ ఆజాద్ పాలసీ:**
ఎల్ఐసీ జీవన్ ఆజాద్ పాలసీ అనేది నాన్–లింక్డ్, నాన్–పార్టిసిపేటింగ్, వ్యక్తిగత పథకం. ఇది ప్రారంభించినప్పటి నుండి ప్రజాదరణ పొందుతోంది. ఈ పథకంలో పెట్టుబడి కాలం 15 నుండి 20 సంవత్సరాలు. కనీస బీమా మొత్తం రూ. 2 లక్షలు. అలాగే గరిష్టంగా రూ. 5 లక్షలు. పాలసీ మెచ్యూరిటీ తర్వాత, బీమా కంపెనీ స్థిర మొత్తాన్ని ఏకమొత్తంగా చెల్లిస్తుంది. 90 రోజుల నుండి 50 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులు ఈ పథకం ప్రయోజనాలను పొందవచ్చు. అంటే పాలసీని పిల్లల పేరుతో కూడా కొనుగోలు చేయవచ్చు.

**ఎల్ఐసీ జీవన్ ఉమాంగ్ పాలసీ:**
జీవన్ ఉమాంగ్ పాలసీ అనేది నాన్–లింక్డ్, పార్టిసిపేటింగ్, హోల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్. ఇది రక్షణతో పాటు రెగ్యులర్ ఆదాయం ప్రయోజనాన్ని అందిస్తుంది. ప్రీమియం చెల్లింపు వ్యవధి పూర్తయిన తర్వాత, పాలసీదారుడు ప్రతి సంవత్సరం హామీ ఇచ్చిన మొత్తంలో 8% పొందుతారు. పాలసీ మెచ్యూరిటీ సమయంలో లేదా పాలసీదారుడి మరణం వద్ద ఏకమొత్తం మొత్తం ఇవ్వబడుతుంది. దీనితో పాటు, ఈ ప్లాన్‌లో రుణ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇది అవసరమైన సమయాల్లో ఆర్థిక సహాయం అందిస్తుంది. ఈ పాలసీ 100 సంవత్సరాల వరకు కవరేజీని అందిస్తుంది. ప్రీమియం చెల్లింపు వ్యవధి 15, 20, 25 లేదా 30 సంవత్సరాలు కావచ్చు. కనీస బీమా మొత్తం రూ. 2 లక్షలు. ఈ ప్లాన్ 3 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వయస్సు గల వారికి అందుబాటులో ఉంది. అయితే ఈ పాలసీలన్నీ వయస్సును బట్టి ప్రీమియం ఉంటుందని గుర్తించుకోండి.

# అత్యంత చౌకైన 7-సీట్ల ఎలక్ట్రిక్ కారు..

**490 కి.మీ రేంజ్, ఫీచర్స్ మాత్రం అదుర్స్!**

భారతదేశంలో రకరకాల ఎలక్ట్రిక్ కార్లు విడుదల అవుతున్నాయి. తక్కువ సమయంలోనే ఫుల్ ఛార్జింగ్‌తో అధిక మైలేజీ ఇచ్చే కార్లు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పుడు కియా నుంచి అద్భుతమైన ఈవీ విడుదలైంది. ఇప్పుడు కియా ఇండియా అధికారిక వెబ్‌సైట్, డీలర్‌షిప్‌ల ద్వారా రూ. 25,000 ప్రారంభ మొత్తాన్ని చెల్లించి బుకింగ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంది. కియా ఇండియా తన మొట్టమొదటి మేడ్–ఇన్–ఇండియా 7–సీట్ల ఎలక్ట్రిక్ కారు కారెన్స్ క్లావిస్ బుకింగ్‌లను ప్రారంభించింది. రూ. 17.99 లక్షల నుండి రూ. 24.49 లక్షల (ఎక్స్–షోరూమ్) మధ్య ధర కలిగిన కారెన్స్ క్లావిస్ భారతదేశంలో అత్యంత సరసమైన ఎలక్ట్రిక్ కారు. ఇప్పుడు కియా ఇండియా అధికారిక వెబ్‌సైట్, డీలర్‌షిప్‌ల ద్వారా రూ. 25,000



ప్రారంభ మొత్తాన్ని చెల్లించి బుకింగ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంది. కియా ఇండియా తన మొట్టమొదటి మేడ్–ఇన్–ఇండియా 7–సీట్ల ఎలక్ట్రిక్ కారు కారెన్స్ క్లావిస్ బుకింగ్‌లను ప్రారంభించింది. రూ. 17.99 లక్షల నుండి రూ. 24.49 లక్షల (ఎక్స్–షోరూమ్) మధ్య ధర కలిగిన కారెన్స్ క్లావిస్ భారతదేశంలో అత్యంత సరసమైన ఎలక్ట్రిక్ కారు. ఇప్పుడు కియా ఇండియా అధికారిక వెబ్‌సైట్, డీలర్‌షిప్‌ల ద్వారా రూ. 25,000

ప్రారంభ మొత్తాన్ని చెల్లించి బుకింగ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంది.
వేరియంట్ వారీగా ధరలు: కారెన్స్ క్లావిస్ నాలుగు వేరియంట్లలో వస్తుంది. (ఎక్స్‌టెండెడ్ రేంజ్), (ఎక్స్‌టెండెడ్ రేంజ్) వీటి ధరలు వరుసగా రూ. 17.99 లక్షలు, రూ. 20.49 లక్షలు, రూ. 22.49 లక్షలు, రూ. 24.49 లక్షలు. బ్యాటరీ,రేంజ్: ఇది రెండు బ్యాటరీ ప్యాక్ ఎంపికలతో వస్తుంది. సర్టిఫైడ్ రేంజ్ వరుసగా ఛార్జర్ ఉపయోగించి 10 నుండి 80 వరకు ఛార్జ్ చేయడానికి కేవలం 39 నిమిషాలు పడుతుంది. పనితీరు: పెద్ద 51.4 బ్యాటరీ ప్యాక్ మోడల్ 171 అవుట్‌పుట్‌ను అందించే ఫ్రంట్–యాక్సిల్ మౌంటెడ్ ఎలక్ట్రిక్ మోటార్‌తో వస్తుంది. ఇది 8.4 సెకన్లలో 0 నుండి 100 వేగాన్ని అందుకుంటుంది. కియా కారెన్స్ క్లావిస్ ముఖ్య లక్షణాలు: డ్యూయల్ 12.3–అంగుళాల డిస్ప్లేలు, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లే, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, పనోరమిక్ సన్‌రూఫ్, 8–స్పీకర్ బోస్ సౌండ్ సిస్టమ్, వైర్‌లెస్ ఫోన్ ఛార్జర్, మరిన్ని ముఖ్యమైన లక్షణాలు.




# ఆగస్ట్ 1 నుంచి యూపీఐ చెల్లింపుల్లో కీలక మార్పులు..




డిజిటల్ చెల్లింపుల కోసం కొత్త నియమాలు అమలు చేయబోతున్నారు. మీరు లేదా మీ మొబైల్ యాప్‌ల ద్వారా రోజువారీ చెల్లింపులు చేస్తుంటే ఈ వార్త మీకు చాలా ముఖ్యం. ఆగస్టు 1, 2025 నుండి, యూపీఐ వ్యవస్థలో కొన్ని కొత్త మార్పులు అమలు కానున్నాయి. ఇవి మీ లావాదేవీ అలవాట్లను నేరుగా ప్రభావితం చేస్తాయి. కొత్త నిబంధనల వెనుక కారణం ఏమిటి? (నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) 2025 ఏప్రిల్, మే నెలల్లో ప్లాట్‌ఫామ్‌పై చాలా లోడ్ కనిపించిందని తెలిపింది. దీనికి అతిపెద్ద కారణం ఏమిటంటే, ప్రజలు బ్యాలెన్స్‌ను మళ్లీ మళ్లీ తనిఖీ చేస్తూ ఉండటం లేదా ఒకే లావాదేవీ స్థితిని మళ్లీ మళ్లీ రిఫ్రెష్ చేస్తూ ఉండటం. దీని వల్ల సర్వర్‌పై ఒత్తిడి పెరిగింది మరియు లావాదేవీ చాలాసార్లు ఆలస్యం అయింది లేదా విఫలమైంది. ఈ కారణంగా, సిస్టమ్ మెరుగ్గా మరియు వేగంగా ఉండేలా ఇప్పుడు కొత్త నియమాలను తీసుకువస్తున్నారు.

**ఏలాంటి మార్పులు జరుగుతాయి?**
మీరు ఒక రోజులో గరిష్టంగా 50 సార్లు బ్యాలెన్స్ తనిఖీ చేయవచ్చు. మీ మొబైల్ నంబర్‌కు లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతా వివరాలను మీరు రోజుకు 25 సార్లు కంటే ఎక్కువ తనిఖీ చేయలేరు. ఒకే లావాదేవీ స్థితిని 3 సార్లు మాత్రమే తనిఖీ చేయవచ్చు. అది కూడా ప్రతిసారీ కనీసం 90 సెకన్ల వ్యవధిలో. నెట్‌ఫ్లిక్స్, %ఆబీ×%, విద్యుత్ బిల్లు వంటి ఆటో డెబిట్ చెల్లింపులు ఇప్పుడు షెడ్యూల్ చేసిన సమయంలో మాత్రమే ప్రాసెస్ అవుతాయి.

**ఆటో చెల్లింపులు కూడా ప్రభావితం:**
ఆటో పేమెంట్ ద్వారా కస్టమర్ నుండి చెల్లింపులను స్వీకరించే వ్యాపారాలు లేదా కంపెనీలు ఇప్పుడు %వీఆ×% నిర్ణయించిన సమయ స్లాట్ల ప్రకారం చెల్లింపులను స్వీకరించాల్సి ఉంటుంది. ఇది చెల్లింపు వ్యవస్థను మరింత వ్యవస్థీకృతం చేస్తుంది. అయితే సాధారణ వినియోగదారులు దీని కారణంగా ఎటువంటి పెద్ద సమస్యను ఎదుర్కోరు. నేడు యూపీఐ కేవలం ఒక యాప్ కాదు, ప్రతి వీధి, ప్రాంతం, టీ దుకాణానికి చేరుకుంది. యూపీఐ నెట్‌వర్క్‌ను మరింత సురక్షితంగా, నమ్మదగినదిగా చేయడానికి ఈ చర్య తీసుకోబడింది.

## పేదల కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం

### జెఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్



**జవహర్‌నగర్ జూలై 26 (నినాదం):** పేదవాడి కళ్ళల్లోని ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం నిర్మాణంలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ లబ్ధిదారుడు మబ్బు అంజయ్య ఇంటికి శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తోపాటు ,వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తకొండ వేణు, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ తో భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం శరవేగంగా అమలు అవుతున్నందుకు సంతోషంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీ పథకాలు శరవేగంగా అమలు చేస్తున్నారని కార్పొరేషన్ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తిస్తుందని వీటి గురించి ఎటువంటి అపోహలకు తావు లేదని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానంద్, కాంగ్రెస్ నాయకులు అనంతలక్ష్మి, రాజు యాదవ్, మహిళ నాయకులు చింత విజయ, అరుణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రజ్ఞ స్కూల్ విద్యార్థికి అభినందనలు

### పదవ తరగతిలో 589 మార్కులు సాధించిన మాస్టర్ వలిపే రామ్ చేతన్



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,జులై26,(నినాదం):** ఉప్పల్ ప్రజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థి పదవతరగతి పరీక్షలో విద్యార్థి మాస్టర్ వలిపే రామ్ చేతన్ 589 మార్కులు సాధించాడు.. ఈ సందర్భంగా ప్రజ్ఞాన్ హైస్కూల్ లో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని రామ్ చేతన్ శాలువ కప్పి అభినందించారు. అనంతరం ఇంటర్నేషనల్ సంస్థ వారి రూ. 25,000/- వేల రూపాయలు చెక్కును కార్పొరేటర్ చేతుల మీదుగా విద్యార్థికి బహుకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉప్పల్ ప్రజ్ఞాన్ స్కూల్ విద్యార్థి రామ్ చేతన్ పదవతరగతి లో అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాల తో పాటు ఉప్పల్ కు మంచి పేరు తీసుకొచ్చారాని కొనియాడారు. విద్యార్థులు చేతన్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజ్ఞాన్ యాజమాన్యం నాణ్యమైన విద్యానందిస్తూ ఉత్తమమైన ఫలితాలు సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఓ జి టి ఇంటర్నేషనల్ సంస్థ ప్రెసిడెంట్ దుబ్బ లక్ష్మారెడ్డి, కోశాధికారి జెట్ట సుధాకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ గోనె ప్రభాకర్ రెడ్డి, సంస్థ సభ్యులు మేకల రాంచందర్ రెడ్డి, మేకల రంగారెడ్డి, శామీర్పేట ధర్మారెడ్డి, షేర్ నర్సింహా రెడ్డి సల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యం

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూలై 26 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు మహిళా నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని వివరించారు.

# మహిళలపై పెరుగుతున్న వేధింపులు

### రాచకొండ పోలీస్ సీరియస్ యాక్షన్

### పదిహేను రోజుల్లో 198 మంది పోకిరీలను పట్టుకున్న రాచకొండ షీ టీమ్స్

### మహిళలపై వేదింపులకు పాల్పడితే కఠినచర్యలు తప్పవు

### రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,జులై26,(నినాదం):** బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, బాలికలను, మహిళలను వెంబడించే, వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ వారిని,వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని అన్నారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు శనివారం రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిదిలో మహిళలను, యువతులను వేదింపులకు గురిచేస్తున్న 198 (మేజర్స్-83 ,మైనర్స్-115) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారు. వారికి ఎల్‌బి నగర్ సిపి క్యాంపు ఆఫీస్ (ఉమెన్ సేఫ్టీ )లో, కౌన్సిలర్స్ తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ నెల తేదీ 1 నుండి 15 తేదీ వరకు 229 పిర్యాదులు అందినాయని, అందిన ఫిర్యాదులలో ఫోన్ల ద్వారా వేదించినవి -40, సోషల్ మీడియా ద్వారా వేదించినవి-85 , నేరుగా వేదించినవి 104. వాటిలో క్రిమినల్ కేసులు-5, పెట్టి కేసులు-74, మరియు 122 మందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి టి. ఉషారాణి తెలిపారు.

**అశ్లీల ఫొటోలు పంపి వేధింపులు**

షీ టీమ్ కి అందిన పిర్యాదు మేరకు, ఒక మహిళ హోటల్ నిర్వహిస్తూ, వంట చేయడానికి వంట మాస్టర్ గా ఒక వ్యక్తిని పెట్టుకున్నారు. ఆ వ్యక్తి కొన్ని రోజుల తర్వాత తనకు జీతం సరిపోవట్లేదు అని జీతం పెంచితేనే పని చేస్తానని, లేదంటే వదిలేస్తానని చెప్పి, మద్యం సేవించి తరచుగా గొడవపడుతుండడంతో, హోటల్ యాజమనురాలైన అట్టి మహిళ అతనిని పనిలో నుండి తీసేసారు. తరువాత నిందితుడు ఆమెకు అసభ్యకరమైన మెసేజెస్ అశ్లీలమైన ఫొటోస్ పంపుతూ వేదించాడు. ఇట్టి విషయంపై షీ టీం వారిని సంప్రదించగా పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేయడం జరిగింది. మెట్రో స్టేషన్ లో పనిచేస్తున్న మహిళను వేధింపులకు గురి చేస్తున్న సహోద్యోగి అరెస్టు షీ టీమ్ కి అందిన పిర్యాదు మేరకు ఒక మహిళ హైదరాబాద్ మెట్రో స్టేషన్ లో ప్రైవేట్ ఉద్యోగినిగా పని చేస్తుంది. అదే మెట్రో స్టేషన్ లో పనిచేసే నిందితుడు ఆమెను ప్రేమిస్తున్నానంటూ, అతనితో ఉండాలని ఆమెను వేదించేవాడు. అట్టి మహిళ తనకు పెళ్లి అయినది, పిల్లలున్నారు, తన దగ్గరికి రావద్దని చెప్పింది. అయినప్పటికీ నిందితుడు తన ప్రేమను వ్యక్తపరుస్తూ సంబంధం పెట్టుకోవాలని వేదించాడు. ఎంత చెప్పిన వినకపోవడంతో ఇట్టి విషయంపై షీ టీం వారిని సంప్రదించగా పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేయడమైనది.

**సోషల్ మీడియాలో వేధింపులు**

ఒక యువతి ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తుంది. గత మూడు సంవత్సరాల నుండి నిందితుడు ప్రేమించమని, వాట్సాప్, ఇన్స్టా గ్రామ్ ల ద్వారా మెసేజెస్ పంపుతూ వేదిస్తున్నాడు. ప్రేమించకపోతే ఫోటోలను మార్ఫింగ్ చేసి ఆన్లైన్లో పెడతానని, అంతేకాకుండా కుటుంబ సభ్యులకు బంధువులకు పంపుతానని బెదిరించాడు. ఇట్టి విషయంపై షీ టీం వారిని సంప్రదించగా పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేయడమైనది. యాదగిరిగుట్ట బస్ స్టాండ్ వద్ద న్యూసెన్స్ చేస్తున్నారని సమాచారం రావడంతో వెంటనే స్పందించిన షీ టీమ్ యాదాద్రి అక్కడికి చేరుకొని న్యూసెన్స్ చేస్తున్నా పోకిరీలను అదుపులోకి తీసుకొని వారిపై యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.

**అవగాహన కార్యక్రమాలు**

ఈ నెల తేదీ 1 నుండి 15 తేదీ వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 73 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 14175 మందికి మహిళా చట్టాలు, వారి యొక్క హక్కులు, నేరాలు మరియు జాగ్రత్తల గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది. మెట్రో-రైల్ డెకాయ్ ఆపరేషన్స్ రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి, మహిళా కంపార్ట్మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న (7) మంది పురుషులను పట్టుకుని మెట్రో స్టేషన్ అధికారుల ద్వారా ఫైన్ వేయించడం జరిగింది.మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్ రాచకొండ వాట్సాప్ నెంబర్ 8712662111 ద్వారా లేదా ఆ ప్రాంత షీ టీమ్ అధికారుల నంబర్లు బోనగిరి ఏరియా 8712662598, చౌటుప్పల్ 8712662599, ఇబ్రహీం పట్నం - 8712662600, కుషాయిగూడ -8712662601, ఎల్ బి నగర్ - 8712662602, మహేశ్వరం Maheshwaram area - 8712665299, మల్కాజిగిరి -8712662603, వనస్థలిపురం - 8712662604, యాదాద్రి -8712665300 లకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి టి. ఉషా రాణి, ఇన్స్పెక్టర్ ఎం.ముని, జి. అంజయ్య, అడ్మిన్ ఎస్ఐ రాజు షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీలేని రుణాలు

### అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,జులై26,(నినాదం):** స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు. శనివారం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళ శక్తి గ్రూపులచే ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ స్టాళ్లను మునిసిపల్ కమిషనర్ జ్యోతి తో కలిసి ఆమె సందర్శించి, స్టాళ్లలో ఏర్పాటుచేసిన పలు వంటకాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం చేయటం కోసం ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందిస్తుందని ఆమె తెలిపారు, ఇందులో భాగంగా మహిళా శక్తి గ్రూపులకు క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్లను ఆమె పంపిణీ చేశారు. వర్షాకాలం అయినందున పరిశుద్ధ కార్మికులు వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్లు స్వయం సహాయక సంఘాల సభ్యులు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా జాగ్రత్తగా ఉండాలి

### కలెక్టర్ నారాయణరెడ్డి



**రంగారెడ్డి బ్యూరో, జూలై 26 (నినాదం) :** రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందున జిల్లా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరు బయటకు రావద్దని, శిథిలావస్థ భవనాల్లో ఉండకూడదని, చిన్న పిల్లలు, వృద్ధులు, పెద్దలు బయటకు రావద్దని సూచించారు. పొంగుతున్న వాగులు, చెరువులు వద్దకు ప్రజలు వెళ్ళొద్దని, ప్రజలు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ప్రజలను కోరారు. వర్షంలో విద్యుత్ సబ్ స్టేషన్లు, సెల్ టవర్లు, చెట్ల కింద ఉండొద్దని విద్యుత్ ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండడంతో విద్యుత్ స్తంభాలు, స్టే వైర్లు తదితర వాటిని తాకరాదని హెచ్చరించారు. వర్షాల కారణంగా చెట్ల కొమ్మలు, వాహనాలు, భవనాలపై విద్యుత్ తీగలు పడే ప్రమాదం ఉండడంతో అలాంటి ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రెయినేజీ, నాలాలు పొంగిపొర్లే ప్రాంతాలు, వరద పారుతున్న సందర్భాలలో పిల్లలను వెళ్లకుండా నియంత్రణ చేయాలని, తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రైతులు కూడా వర్షం పడుతున్న సమయంలో పొలాల వద్దకు వెల్లకుండ ఉండాలని, పశువులను బయటకు వదలకుండా ఉండాలని అన్నారు. వాగులు, వంకలు, చెరువుల వద్దకు పిల్లలు, పెద్దలు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర సహాయం కోసం లేదా ఏవైనా సమస్యలు ఎదురైతే ప్రజలు కంట్రోల్ రూమ్ 040-23237416 నంబర్ కు కాల్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 24 గంటలు పని చేస్తుందని ఆయన అన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై ఫిర్యాదు



**జవహర్‌నగర్ జూలై 26 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ సైదయ్యకు, ఎస్సై ఇద్రిస్ అలీ కి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ యువజన విభాగం కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్ తోపాటు దమ్మైగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రావణ్ రెడ్డి తదితరులు శనివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి నోరు జాగ్రత్తగా పెట్టుకొని మాట్లాడాలని కాంగ్రెస్ ను విమర్శించే స్థాయి కాదని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని సంక్షేమ పథకాలతో దేశంలోనే నెంబర్ వన్ గా దూసుకెళ్తుందని తెలిపారు. మా నాయకుడు రేవంత్ రెడ్డి పై అవాకులు చవాకులు పేలితే కాంగ్రెస్ నాయకులు సహించరని ఆలోచించుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు రాజేష్, అజయ్, వంశీ, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూపీహెచ్ఎస్ సెంటర్ ఆకస్మిక తనిఖీ

### పరిసరాలు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,జులై26,(నినాదం):** కూకట్ పెల్లి లోని యూపీహెచ్ఎస్ సెంటర్ ను శనివారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజుకు ఎంతమంది ఓపి పేషెంట్లు వస్తారని వారి నమోదు ఏవిధంగా రిజిస్టర్ చేస్తున్నారని ఆన్లైన్ పరిశీలించారు. మొదటిసారి వచ్చే వారికి రిజిస్ట్రేషన్ కి ఆధార్ నంబర్ తో నమోదు చేయడం జరుగుతుందని మెడికల్ ఆఫీసర్ మమత కలెక్టర్ కు వివరించారు. ఏ ఎన్ సి, బిపి, షుగర్ పరీక్షలు పేషెంట్లు రెగ్యులర్గా వస్తున్నరా, సీజనల్ వ్యాధులపై ఫీవర్ సర్వే చేస్తున్నారా, డెంగ్యూ పరీక్షలు ఏ విధంగా చేస్తున్నారని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగారు. ఇంటింటి కి వెళ్లి టెస్టులు చేస్తున్నామని డెంగ్యూ ఉందని నిర్ధారణ అయితే వారి కుటుంబ సభ్యులందరికీ పరీక్షల నిర్వహిస్తున్నామని మెడికల్ ఆఫీసర్ కలెక్టర్ కు వివరించారు. యూపీహెచ్సీ వెనుక వైపు ప్రహరీ గోడ గేటు అవసరమని మెడికల్ ఆఫీసర్ కలెక్టర్ ను కోరారు. అవసరమైన మరమ్మత్తులకు సంబంధించిన అంచనావ్యాలు వేసి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ చెప్పారు. ఆసుపత్రిలోని మెడిసిన్ రూమ్ ల్యాబ్ ఎక్స్ రే , సిటి స్కాన్ రూములను కలెక్టర్ పరిశీలించారు. వర్షం నీరు కురుస్తూ గోడలు మొత్తం నమ్ము రావడం వంటి సమస్యలు వంటి పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. స్లాబ్ పైన టార్పెంట్ షీట్ వేయించినట్లయితే వర్షం నీరు లోపలికి రాకుండా నివారించవచ్చని వారు సూచనలు చేశారు. ఈ పర్యటనలో కూకట్ పల్లి ఎం ఆర్ ఓ స్వామి, మెడికల్ ఆఫీసర్ మమత, సిబ్బంది పాల్గొన్నారు.

## స్మశాన వాటికను అన్ని హంగులతో తీర్చిదిద్దుతాం

### పిఏసి ఛైర్మన్ అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** స్మశాన వాటికకు నిధులు మంజూరు చేసి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి, అన్ని హంగులతో సకల సౌకర్యాలతో తీర్చిదిద్దుతామని పిఏసి ఛైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. శనివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల ఎస్ సి బస్తి స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీని నల్లగండ్ల ఎస్ సి బస్తి వాసులు కలిసి కోరారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ నల్ల గండ్ల ఎస్ సి బస్తీ స్మశాన వాటికలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులతో పాటు మరిన్ని మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తామని తెలిపారు. స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామనీ, స్నానపు గదులు, మంచి నీటి వసతి, దాహన సంస్కరణ వాటిక, విద్యుత్ దీపాలను, సీసీ రోడ్లు వంటి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. అతి త్వరలోనే పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలో ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, నల్లగండ్ల వాసులు రాజేంద్ర, ప్రభాకర్, డానియల్, చందర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కీసర పోలీస్ స్టేషన్లో కౌశిక్‌రెడ్డిపై ఫిర్యాదు



**కీసర, జూలై 26, (నినాదం):** కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లరాళ్ల అఖిలాష్ రెడ్డి, దమ్మాయిగూడ మునిసిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కందడి శ్రవణ్ రెడ్డి, మెడ్చల్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ బర్లపాటి అరవింద్, యువజన కార్యకర్తా లతో కలిసి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పడి కౌశిక్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై కీసర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పోలీస్ స్టేషన్ సీఐ కె శ్రీనివాస్, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి స్వీకరించారు. ఎమ్మెల్యే పడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ముఖ్యమంత్రిన్ని కించపరిచేలా ఉండటంతో, తగినచర్యలు తీసుకోవాలని యువ కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు.

## రోబోటిక్స్ వైద్య చికిత్సతో ఖచ్చితమైన రోగనిర్ధారణ, చికిత్స





### జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ఎంపీ, ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్, జూలై 26 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొంపల్లి జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటుచేసిన "జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్" ను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, చామకూర మల్లారెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యరంగంలో అపార అనుభవం కలిగిన వైద్య బృందంచే ఏర్పాటుచేసిన రోబోటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతో చికిత్సను అందించేందుకు ఏర్పాటైన "జేడ్ స్పెషాలిటీ ఆసుపత్రి" ద్వారా ఖచ్చితమైన రోగ నిర్ధారణ తో పాటు అత్యుత్తమ చికిత్సలు చేయుటకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు తక్కువ ఖర్చుతో అధునాతన వైద్యాన్ని అందించి" మంచి పేరును గడించాలన్నారు. కాలానుగుణంగా ప్రబలుతున్న అనారోగ్య సమస్యల పరిష్కారానికి రోబోటిక్ చికిత్సలు అందించుటకు జెడ్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటుచేసిన ఆసుపత్రి యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్లు చింతల దేవేందర్ యాదవ్, సువర్ణ, నాయకులు లక్ష్మణ్ గౌడ్, కృష్ణ సాగర్, ఎండీ.ఖాదర్ (షన్ను భాయ్), ఎర్రోళ్ల లక్ష్మణ్, డాక్టర్ శైలజ, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ కౌసర్, ఆసుపత్రి వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూలై 26 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్ (పీపీఈ కిట్లను) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవ, శ్రమ వెలకట్టలేనిదని అన్నారు. పరిసరాల పరిశుభ్రతతో ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేలా చూస్తూ, కరోనా వంటి విపత్కర సమయంలో కూడా తమ సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం కూడా ఎంతో కీలకమని, వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు. పారిశుద్ధ్య కార్మికులు తమ వ్యక్తిగత రక్షణ కోసం ఈ కిట్లను వినియోగించుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ, ఏఎంహెచ్ఓ కవిత, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

### పద్మావతి వెంకటేశ్వర స్వామి

## ఆలయ ట్రస్ట్ బోర్డు రద్దు

### ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నత న్యాయస్థానం



**కాప్రా జూలై 26 (నినాదం):** ఇటీవల నియమించిన కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు రద్దయ్యింది. ఈ మేరకు ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఈనెల 11వ తేదీన కుషాయిగూడ లోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు 13 మంది సభ్యులను నియమస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అదే రోజు దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ఈవో వీరేశం ఎన్నికైన ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులతో ప్రమాణం చేయించి బాధ్యతలను అప్పగించారు. అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ట్రస్ట్ బోర్డు సభ్యుల ఉత్తర్వులపై వెంకటేశ్వర స్వామి ఆలయ ఫౌండర్ ట్రస్ట్ సభ్యుడు, ఆలయ ఛైర్మన్ వుప్పల యాదగిరి రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వం జారీచేసిన పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యుల ఉత్తర్వులను రద్దు చేసింది. అలాగే తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయని స్పష్టం చేసింది. ఈ విషయమై ఆలయ ఈవో వీరేశం ను వివరణ కోరగా... ఆలయ ట్రస్ట్ బోర్డ్ కమిటీ రద్దయినట్లు తమకు ఎలాంటి ఉత్తర్వులు అందలేదన్నారు. ఇక కమిటీ నియామకంకు సంబంధించిన అంశం తన పరిధిలో లేదని, రాష్ట్ర ప్రభుత్వంకు సంబంధించిన అంశమని ఆయన తెలిపారు. దేవదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలను సారం తాను బాధ్యతలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# కౌశిక్ రెడ్డి వ్యవహారంపై సీపీకి ఫిర్యాదు

**బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని పిచ్చి కలలు కంటున్న కౌశిక్**

**ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**కరీంనగర్, జులై 26(నినాదం) :** హుజురాబాద్ ఎమ్మెల్యే టీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి నిన్న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని ఉద్దేశించి చేసిన నిరాధార ఆరోపణలను ఖండిస్తూ, అతని పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ, మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో పాటు, పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, హుజురాబాద్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మీద చేసిన నిరాధార ఆరోపణలను జిల్లా కాంగ్రెస్ పక్షాన, జిల్లాకు చెందిన శాసనసభ్యులుగా తీవ్రంగా ఖండిస్తున్నాం.అన్నారు. ఫోన్ టాపింగ్ పాల్పడింది, దానిని తెలంగాణకు పరిచయం చేసిందే బిఆర్ఎస్ ప్రభుత్వం.ఫోన్ టాపింగ్ ద్వారా రాజకీయ మంత్రులను, రాజకీయ నాయకులను, సినీ నటుల ఫోన్లను, కాంట్రాక్టర్ల ఫోన్లను హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను ఎవరిని వదలకుండా ట్యాప్ చేశారు.టెర్రరిస్టుల నెపంతో ఫోన్ టాపింగ్ కు పాల్పడినారు, ప్రభుత్వానికి, కోర్టులకు దొరకకుండా జాగ్రత్తపడి ఆధారాలను, రికార్డులను ధ్వంసం చేశారు. కేటీఆర్ ఫామ్ హౌస్ పై డ్రోన్ ఎగురవేశారని రేవంత్ రెడ్డి ని 14 రోజుల రిమాండ్ పంపినారు.రేవంత్ రెడ్డి పై ఆరోపణలు చేసే ముందు ఆధారాలు ఉంటే చూపించాలి, మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, పాడి కౌశిక్ రెడ్డి పిచ్చి కుక్క కరిచినట్లుగా మాట్లాడుతున్నాడు, ఒక ఎమ్మెల్యేగా కాకుండా ఒక వీధి రౌడీలాగా కల్లు కాంపౌండ్లో మాట్లాడుకునే చిల్లర వెధవలాగా మాట్లాడుతున్నాడు, కౌశిక్ రెడ్డి వ్యవహారంపై తక్షణమే శాసనసభ స్పీకర్ జోక్యం చేసుకొని ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయవలసిందిగా మేము స్పీకర్ ను కోరుతాం. కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరుపట్ల క్రిమినల్ కేస్ పెట్టాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలైన మేము నేడు పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తున్నాం.బిఆర్ఎస్ పార్టీ ఇలాంటి రాజకీయాలను ప్రోత్సహించ వద్దనుకుంటే వెంటనే కౌశిక్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతున్నాము.ఈ విలేకరుల సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమిటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, బిసి సెల్ పులి ఆంజనేయులు, ఆకారపు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఎన్‌సీసీ కెడెట్లకు..
# సర్టిఫికెట్స్ పంపిణి



**కరీంనగర్, జులై 26(నినాదం) :** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి దేశభక్తి పెంపొందించాలని దేశం పట్ల విధేయతను ప్రదర్శించాలని తద్వారా వారికి సమాజంలో ఉత్తమమైన గుర్తింపు లభిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి ఎన్సీసీ ఏ సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు సామాజిక కార్యక్రమాలలో సైతం పాల్గొని అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా సమాజంలో పలు కార్యక్రమాలకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దేశం పట్ల విధి నిర్వహణను చక్కగా నిర్వర్తించాలని హక్కులను సకాలంలో వృధా కాకుండా చూసుకోవాలని వారు సూచించారు.ఎన్సిసి ద్వారా దేశ సమగ్రతను పెంపొందించడమే కాకుండా దేశంలో చోటుచేసుకునేటువంటి పలు పరిణామాలను సైతం అరికట్ట వచ్చని వారు తెలిపారు.ముఖ్యంగా విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడం లక్ష్యంగా పాఠశాలలో ఎన్సిసి కార్యకలాపాలను చాలా దిగ్విజయంగా కొనసాగించడం జరుగుతుందని, ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో పలు పరీక్ష నిర్వహించి వారిని ఇతర స్థాయిలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల కాలంలో పాఠశాల ప్రాంగణంలో ఎన్సిసి అధికారులుచే నిర్వహింప బడినటువంటి ఏ సర్టిఫికెట్ పరీక్షలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన 46 మంది విద్యార్థులకు ఏ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నీచపు ఆరోపణలు కాదు ఆధారాలు చూపెట్టు

**మహిళల ఓట్లతో గెలిచి మహిళలనే కించపరుస్తావా**

**మీడియాతో నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్**

**జమ్మికుంట, జులై 26 (నినాదం) :** మహిళలను అడ్డుపెట్టుకొని ఎమ్మెల్యేగా గెలిచి అదే మహిళల పట్ల అనుచితంగా మాట్లాడడం సిగ్గు చేటని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.కౌశిక్ రెడ్డి ఆరోపణలు కాదు ఆధారాలు చూపెట్టాలని ఇప్పటికే చాలాసార్లు చెప్పామని ఇకపై కౌశిక్ రెడ్డి పేరు కచరా రెడ్డి గా నామకరణం చేస్తున్నామని అన్నారు.హద్దులు దాటి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని,హుజూరాబాద్ నియోజకవర్గాన్నీ గాలికి వదిలేసి హైదరాబాద్ అపార్ట్మెంట్ లో వాచ్ మెన్ పని చేస్తున్నాడని, ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసిన చరిత్ర కౌశిక్ రెడ్డిదని,ఈ విషయంపై ఆధారాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు చూపెట్టామని గుర్తు చేశారు.ఫోన్ టాపింగ్ సూత్రధారులు బీఆర్ఎస్ నాయకులేనని కావాలంటే మీ నాయకులను అడిగితే తెలుస్తుందని ప్రణవ్ అన్నారు.తన పేరు కోసం ఇంటివాళ్ళను కూడా ఫోన్ టాపింగ్ లోకి లాగడం కౌశిక్ రెడ్డి నీచ చరిత్రకు నిదర్శనమని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రుల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని,లేని ఎడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



**ఎమ్మెల్యే పేరు చెప్పాలంటే బిఆర్ఎస్ నేతలు సిగ్గు పడుతున్నారు...**

నియోజకవర్గంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పేరు చెప్పి ప్రజల్లోకి వెళ్లాలంటే టీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో చచ్చిపోతున్నారు. ఇప్పటికే పార్టీ పరువు పోయిందని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకొని ఓటు అడగాలో అర్థం కాక స్థానిక నేతలు తలలు పట్టుకుంటున్నారు. కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు ఇష్టం లేకున్నా నిరసనలు వ్యక్తం చేస్తున్నారని ఒకవైపు నిరసనలు వ్యక్తం చేస్తూనే మరోవైపు వారి రాజకీయ భవిష్యత్తు ఏంటో అర్థం కావడంలేదని వారు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటినుండి అభివృద్ధి పక్కన పెట్టి కేవలం కల్వకుంట్ల కుటుంబం కొరకే కౌశిక్ రెడ్డి పనిచేస్తున్నాడని స్థానిక నేతలు అంటున్నారు. ఇది ఇలాగే కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీఆర్ఎస్ నాయకులకు డిపాజిట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని వారు ఆవేదన చెందుతున్నారు.

# మా నాయకుడి జోలికి వస్తే ఖబడ్దార్

**సీఎం రేవంత్ రెడ్డి పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**

**ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్ఎస్ నాయకులు**

**జమ్మికుంట, జులై 26 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటాన్ని టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజకుమార్ జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు. అనంతరం మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజకుమార్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో తెలంగాణ ప్రజల గొంతుకగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు గురించి ప్రశ్నిస్తూ ,పార్టీ వీడిన ఎమ్మెల్యేల అనర్హత వేటు విషయంలో బలంగా కొట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తెలంగాణ ప్రజలకు తెలియజేస్తున్న హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మీద ఎన్ని కేసులు పెట్టినా బెదరకుండా తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి కొట్లాడుతున్న శాసన సభ్యులు కౌశిక్ రెడ్డి గారి మీద బహిరంగంగా దాడులు చేస్తామని ప్రకటించడం,కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌశిక్ రెడ్డి కించపరుస్తు మాట్లాడడం, అప్రజాస్వామికం అన్నారు. కేసులకు, బెదిరింపులకు తాము బయపడమని తెలంగాణ ప్రజల పక్షాన ఇచ్చిన ప్రతీ హామీ అమలయ్యేంత వరకు ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని,కౌశిక్ రెడ్డి మీద ఈగ వాలిన ఊరుకునేది లేదని,మా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద తప్పుడు ప్రచారాలు,అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ నిరాధారమైన ఆరోపణలు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా చర్యలు తీస్కోవాలని,కాంగ్రెస్ పార్టీ నాయకత్వం,నాయకులు తమ ఎమ్మెల్యే మీద చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని దహనం చేశారు జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది..అనంతరం,బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కే సీ ఆర్ మరియు హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.,జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ ,మాజీ కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్,గాజుల భాస్కర్,బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మొలుగు దిలీప్,పర్లపల్లి రమేశ్,భోగం వెంకటేష్,మద్ది సంపత్,రామడుగు రవీందర్ రావు,కొమ్ము నరేశ్, మహ్మద్ జానీ,మహ్మద్ జమీర్,కిషోర్, గౌరవ వార్డ్ అధ్యక్షులు,పార్టీ ముఖ్య శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు..



## సమీకృత మార్కెట్ అభివృద్ధి పనులను తనిఖీ చేసిన కమిషనర్



**కరీంనగర్, జులై 26(నినాదం) :** నూతనంగా నిర్మాణం చేస్తున్న బాలసధనం భవనం, కాశ్మీర్ గడ్డ సమీకృత మార్కెట్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఇంజనీరింగ్ అధికా రులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నగరపాలక సంస్థ ఇంజ నీరింగ్ అధికారులతో కలిసి శనివారం రోజు క్రిస్టియన్ కాలనీలో 2 కోట్ల నిధులతో నూతనంగా నిర్మాణం చేస్తున్న బాలసదనం భవన నిర్మాణం పనులను కమీషనర్ తనిఖీ చేసి పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న భవనం నిర్మా ణ దశ అభివృద్ధి పనుల పై కాంట్రాక్టర్ ను ఆరా తీశారు. పనుల వేగవంతం పై కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికా రులను ఆదేశించారు. మరో వైపు కాశ్మీర్ గడ్డ రైతు బజార్ స్థలంలో 10 కోట్ల రూపాయల నిధులతో నగరపాలక సంస్థ నిర్మాణం చేస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించారు. సంబంధిత కాంట్రాక్టర్ కు ఆదే శాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, బాలసధనం భవనంతో పాటు, కాశ్మీర్ గడ్డ రైతు బజార్ సమీకృత మార్కెట్ భవన నిర్మాణం పనులను అధికారులు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. నాణ్యత ప్రమాణాలతో భవన నిర్మాణం పనులను పూర్తి చేయాలన్నారు. బాలసధనం భవనం నిర్మాణం చివరి దశ పనులను నెల రోజుల్లో పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్దం చేయాలన్నారు. కాశ్మీర్ గడ్డ రైతు బజార్ మార్కెట్ నిర్మాణం పనులను కూడ నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. ప ను ల్లో వేగం పెంచాలని ఆదేశించారు. జరుగతున్న అభి వృద్ధి పనులపై అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండా లని ఆదేశించారు. డీఈలు వెంకటేశ్వ ర్లు, అయూబ్ ఖాన్, ఏఈ సతీష్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# పారమితలో ఘనంగా కార్గిల్ విజయదినోత్సవ వేడుకలు



**కరీంనగర్, జులై 26(నినాదం) :** స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో కార్గిల్ విజయ దినోత్సవ్ ను పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఆర్మీ కెప్టెన్ నరెడ్డి ఇంద్రాకర్ రెడ్డి ముఖ్య అతిథి గా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చక్కటి దేశభక్తిని ప్రతిబింబించే నృత్యాలు, గీతాలు ఆలపించి కార్గిల్ యుద్ధ అమర వీరులకు నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాద్యాయులు, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయ సిబ్బంది ముఖ్య అతిథిని రిటైర్డ్ ఆర్మీ అధికారి ఇంద్రాకర్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులందరూ సరియైన క్రమశిక్షణను అలవర్చుకుని మంచిగా చదువుకుని దేశప్రజలకు సేవ చేయాలని, అది సైనికులు దేశానికి చేసే సేవతో సమానం అని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతీ ఒక్కరు తమ పనిని బాధ్యత తో నిర్వహించినట్లైతే అది దేశ సేవతో సమానమని చెప్పారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా ఇ.ప్రసాద్ రావు కార్గిల్ యుద్ధ వీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, టియస్.వి.రమణ, వినోద్ రావు, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు, రాము, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీపై లేనిపోని దుష్ప్రచారాలు చేయడం తగదు

**తాటిపత్రి శైలేందర్ రెడ్డి**

**వెల్గటూర్,జూలై26(నినాదం):** మండల కాంగ్రెస్ పార్టీపై, నాయకులపై అసత్యమైన ప్రచారాలు చేయడం సమంజసం కాదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపత్రి శైలేందర్ రెడ్డి అన్నారు.మండలం లోని వెంకటాపూర్ గ్రామంలో మట్టి రోడ్డు పై కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బిల్లకూరి తిరుపతి ఆధ్వర్యంలో వరి నాట్లు వేసి, కాంగ్రెస్ నాయకులే తమ ప్రభుత్వం పై నిరసన తెలిపారని.. కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలను ఖండిస్తూ.. శనివారం వెల్గటూర్ మండల కేంద్రంలో తాటిపత్రి శైలేందర్ రెడ్డి పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు కథనాలతో బురద జల్లే ప్రయత్నం తగదని,వెంకటాపూర్ గ్రామంలో మట్టి రోడ్డు పై బురద తో ఇక్కట్లతో కొందరు గ్రామస్తులు వరి నాట్లు వేసి నిరసన తెలిపిన విషయం వాస్తవమేనన్నారు. గ్రామస్తులు చేసిన నిరసనను,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖకు గానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులకు గానీ ఎటువంటి సంబంధం లేదని అన్నారు.ఆ రోడ్డు విషయంలో గత పదేళ్లు అధికారంలో ఉన్న తెరాస పార్టీ పట్టించుకోలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సుమారు కోటి యాభై లక్షల నిధులతో రోడ్డు మంజూరు చేశారని పేర్కొన్నారు.కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరి వల్ల రోడ్డు నిర్మాణం వాయిదా పడడం జరిగిందని,రోడ్డు నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, సదరు కాంట్రాక్టర్ ను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశించారని తెలిపారు.నిజా నిజాలు తెలుసుకోకుండా కాంగ్రెస్ పార్టీకి,నాకు మచ్చ తెచ్చే కథనాలు ప్రచురించడం కొందరికి తగదని,నా ప్రమేయం లేకున్నా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వరి నాట్లు వేసి నిరసన తెలిపారనడం పూర్తిగా అవాస్తవమని,అలాంటి అసత్యపు వార్తలు రాయడం తగదని వెంకటాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బిల్లకూరి తిరుపతి ఆ వార్తలను పూర్తిగా ఖండించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీకాంత్ రావు, బిసి సెల్ మండల అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుదరి రమేష్, %రూవీజ% డైరెక్టర్ జూపాక ప్రవీణ్, గుమ్ముల వెంకటేష్, బోడకుంటి రాజయ్య, వెలగందుల సంతోష్, ఆకుల సుమన్ గౌడ్, వనపర్తి గిరి పటేల్, మేడి మల్లేష్, ఎనగందుల నరేష్, గుమ్ముల అజయ్, మన్నే జితేందర్, వేముల ప్రవీణ్, రాకేష్, సిరిపురం కృష్ణ, గుంత చిరు, తిరుకోవెల రత్నాకర్, కొంద్రా రవి, గుమ్ముల రాకేష్, రంగు అజయ్, సూర గణేష్, సూర అరవింద్, మెరుగు ప్రవీణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ సర్పంచ్
# జన్మదిన వేడుకలు



**వెల్గటూర్,జూలై26(నినాదం):** వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద వెల్గటూర్ మాజీ సర్పంచ్ మేరుగు మురళి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో వెల్గటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా పార్టీ శ్రేణుల మధ్య అట్టహాసంగా నిర్వహించారు. మురళి జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్ చేసి పేదలకు మిఠాయిలు,పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీకాంత్ రావు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుదరి రమేష్, డైరెక్టర్ జూపాక ప్రవీణ్,గుమ్ముల వెంకటేష్, బోడకుంటి రాజయ్య, వెలగందుల సంతోష్, ఆకుల సుమన్ గౌడ్, వనపర్తి గిరి పటేల్, మేడి మల్లేష్, ఎనగందుల నరేష్, గుమ్ముల అజయ్, మన్నే జితేందర్, వేముల ప్రవీణ్, రాకేష్, సిరిపురం కృష్ణ, గుంత చిరు, తిరుకోవెల రత్నాకర్, కొంద్రా రవి, గుమ్ముల రాకేష్, రంగు అజయ్, సూర గణేష్, సూర అరవింద్, మెరుగు ప్రవీణ్, ప్రశాంత్, బిల్లకూరి తిరుపతి, కొప్పుల ప్రవీణ్, పందిరి వెంకటేష్ పాల్గొన్నారు.

## ఏసీపీ మాధవి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవస్థాన చైర్మన్

**జమ్మికుంట, జూలై 26 (నినాదం) :** హుజురాబాద్ ఏసీపీ మాధవి భర్త పోలిస్ ట్రైనింగ్ సెంటర్ డి.ఎస్.పి జిధుల మహేష్ బాబు ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా కరీంనగర్ లోని వారి నివాసానికి వెళ్లి ఏసిపి మాధవి కుటుంబాన్ని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మేన్ ఇంగిలే రామారావు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సలీం, ఎండి లాల్ యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి సందీప్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు
# మోడీ కానుక సైకిళ్ల పంపిణీ

**కష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలి**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**జమ్మికుంట, జూలై 26( నినాదం) :** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ కార్యక్రమంలో భాగంగానే జమ్మి కుంట మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను శనివారం పంపిణీ చేసినట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంట రూరల్ లోని ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి "నరేంద్ర మోదీ కానుక" పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యా ర్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టా రని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాల లోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని, ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, ఓబిసి జిల్లా ప్రధాన కార్య దర్శి ఆకుల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గిరవేణి ఐలయ్య యాదవ్, మండల కార్యదర్శి సమ్మయ్య, ఇల్లందు రాజమల్లు, బూత్ అధ్యక్షులు గుడ్ల రాజు, రవి, శ్రీను, రాకేష్, అలాగే ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు

**వీణవంకలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**



**జమ్మికుంట, జూలై 26 (నినాదం) :** వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ,బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు వీణవంక మండల కేంద్రం లో నిరసన తెలుపుతూ మరోసారి ఇలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయకుండ నోరు అదు పులో పెట్టుకోకుంటే ఇక మీదట గ్రామాలలో తిరుగనసీయం కౌశిక్ రెడ్డి ఖబర్దార్ అని హెచ్చరిస్తూ దిష్టి బొమ్మ తగలబెట్టిన వీణవంక మండల నాయకులు. బేషరతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పకపోతే నియోజకవర్గంలో తిరుగనీయకుండా తరిమికొడతామని హెచ్చరించడం జరిగింది, అనంతరం నాయకులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, ఎండీ సాహెబ్ హుస్సేన్ లు మాట్లాడుతూ, ఆధారాలు లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిరెడ్డి పై వెంటనే కేసు ఫైల్ చేయాలని వీణవంక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే కేసు బుక్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోరడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ లు గంగాడి తిరుపతి రెడ్డి, మ్యాక వీరయ్య, పంజాల సతీష్, నాయకులు కంకణాల జగదీశ్వర్ రెడ్డి,ఉయ్యాల నాగరాజ్, లిమార్కెట్ డైరెక్టర్లులి కామిడి శ్రీపతి రెడ్డి,మాదాసు సునీల్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోతర వీణ సతీష్, ప్రధాన కార్యదర్శి చింతల హరీష్ రెడ్డి, ఒరేం అఖిల్,అందె కుమార్, బావు రాకేష్ మ్యాడగొని శ్రీనివాస్ అవాల రామకృష్ణ,చేపూరి రాజు తదితరులు పాల్గొనడం జరిగిం

# వరసిద్ధి కాలనీ, శ్రీరామ కాలనీ
# సమస్యలు పరిష్కరించండి

**మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌కు బీజేపీ కాంటెస్టెంట్ కార్పొరేటర్ మాసం గణేష్ వినతి**

**కరీంనగర్, జులై 26(నినాదం) :** కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రస్తుత 39వ డివిజన్ లోని వరసిద్ధి కాలనీ, శ్రీరామ కాలనీ, పార్వతీ నగర్ లో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, శనివారం రోజున బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా ఆయా ప్రాంతాలకు కనీస రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్లు కూడా లేని దయనీయ పరిస్థితి ఉందన్నారు. ముఖ్యంగా శ్రీరామ కాలనీలో కనీసం ట్యాప్ కనెక్షన్లు కూడా లేని పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత వానలతో ఇక్కడి ప్రాంతాల్లోని రహదారులన్నీ బురద మయంగా మారి , రాకపోకలు కొనసాగించలేని దుస్థితి ఏర్పడిందన్నారు. వర్షపు నీరు రోడ్ల పైనే నిలవడం , లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు .ఇక్కడి ప్రాంతంలో నెలకొన్న ప్రధాన సమస్యలన్నింటిపై దృష్టి పెట్టి పరిష్కరించాలని మాసం గణేష్ ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.



## బురద నీటిలో నిలబడి నిరసన

### డ్రైనేజీ లేకపోవడంతో రోడ్డుపైనే వర్షపు నీరు

### నల్లబండగూడెం గ్రామస్తుల డిమాండ్



**కోదాడ,జూలై 26(నినాదం):** డ్రైనేజీ నిర్మాణం జరపకపోవడంతో రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతుందని, రాకపోకలకు సైతం తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోకపోవడంతో... నిల్వ ఉన్న బురద నీటిలో నిలబడి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలోని పీర్ల సావిటి సెంటర్ ముంద్ర సీతయ్య వీధిలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో డ్రైనేజీ నీరు, వర్షపు నీరు రోజుల తరబడి సీసీ రోడ్డు పైన నిలిచిపోవడంతో బురదగా మారి బయటకు వెళ్లాలంటే ఎన్నో ఇబ్బందులు పడవలసి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లిన తమ బాధను పట్టించుకోవడం లేదన్నారు. రాత్రి వేళలో వీధిలో నడవాలంటేనే భయంగా ఉందని సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలి

**నేరేడుచర్ల జూలై 26(నినాదం):** ప్రతి ఒక్కరూ ఇండ్లలోని తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని మున్సిపల్ కమిషనర్ ఎడవల్లి అశోక్ రెడ్డి అన్నారు.మున్సిపాలిటీ లో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 55వ రోజు శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు విద్యానగర్ నందు డెంగ్యూ,మలేరియా పై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే నీ డ్రై డే గా పాటించవలసిందిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు.మురుగు కాలువల పూడికలు తీసి దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రే చేయించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతుల అభివృద్ధి



**నర్సంపేట, జులై 26(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే రైతులు అభివృద్ధి చెందుతున్నారని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామంలోని రైతులకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ ఆధ్వర్యంలో సిగ్నెట్ కంపెనీ నుండి 13 లక్షల విలువైన బిందు సేద్యం (డ్రిప్ సిస్టం) పరికరాలను నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొని పన్నెండు మంది రైతులకు బిందు సేద్యం పరికరాలను శనివారం అందించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.గత ప్రభుత్వంలో రైతులకు డ్రిప్ సిస్టం సబ్సిడీ అందక ఇబ్బందులు పడ్డారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, అన్ని వర్గాల రైతులకు సబ్సిడీ ద్వారా డ్రిప్ అందిస్తున్నామన్నారు. బిందు సేద్యంతో వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని, బిందు సేద్యం ద్వారా వ్యవసాయం చేయడం వలన 30-50 శాతం నీటిని ఆదా చేసుకోవచ్చన్నారు. మొక్కలకు అవసరమైన నీరు, పోషకాలు నేరుగా వేర్ల వద్ద అందడం వలన కలుపు మొక్కల పెరుగుదల తగ్గి మొక్కలకు వ్యాధులు వచ్చే అవకాశం తగ్గుతుందన్నారు. నీటిని పొదుపుగా ఉపయోగించడం వలన రైతులకు తక్కువ శ్రమ,సమయం, డబ్బు ఆదా అవుతుందని, పంట దిగుబడి పెరుగుతుందన్నారు. ఉద్యానవన అధికారి తరుణ్ మాట్లాడుతూ డ్రిప్ సిస్టం ద్వారా రైతులకు చాలా ఉపయోగాలు ఉన్నాయని,పంటల సంరక్షణ లో రైతులు నీటిని పొదుపుగా వాడుకొని తక్కువ ఖర్చుతో ఎక్కువ పంటను పండించి అధిక ఆదాయం పొందవచ్చన్నారు.డ్రిప్ సిస్టం వాడకంలో తగిన జాగ్రత్తలు తీసుకొవడం వలన రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్,నర్సంపేట మండల అధ్యక్షులు కత్తి కిరణ్,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ ఉప సర్పంచ్ తప్పేట స్వామి, సీనియర్ నాయకులు ఎలుగోయా అశోక్,గోపతి కొమురయ్య, భూషణ బోయిన ఐలయ్య,సిగ్నెట్ సంస్థ డిసిఓ చారి,డీలర్ రాజు రైతులు రాజబోయిన కుమారస్వామి, తప్పేట సూరయ్య,మామిండ్ల రాజు, చేలాగోల రాజు,కడిదెల రాజకుమార్, మూగల కమలాకర్, గుగులోతు నర్సయ్య,గుగులోతు భద్రు,రెడ్డబోయిన చంద్రమౌళి పాల్గొన్నారు.

## రద్దు చేసిన పనులకు సమాధానాలు చెప్పాలి



**నర్సంపేట, జులై 27(నినాదం):** నియోజకవర్గంలో తాను మంజూరు చేసిన పనులను రద్దు చేసిన కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. నల్లబెల్లి మండలంలోశనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పెద్ది మాట్లాడారు. నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి తండాకు బీటి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో ప్రత్యేక జీవోల ద్వారా ఎస్టీ ఎస్ డి ఎఫ్ జీవో నెంబర్ 242 ,260 ద్వారా 53 కోట్ల నిధులతో 37 రోడ్లను సుమారు 74 తండాలను కలుపుతూ నిర్మించే రోడ్లను మంజూరు చేసానన్నారు.గిరిజన తండాలకు శాశ్వత రవాణా సౌకర్యం కల్పించుటకు, తండాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నేను నిధులు తీసుకువస్తే కుట్రపూరీతంగా రోడ్లను రద్దు చేయడంతో పాటు కేవలం తన ఏజెన్సీ మాత్రమే పనులు చేయాలి మిగతావారు ఎవరు పనులు చేయకూడదు అని కాంట్రాక్టర్లను బెదిరిస్తూ రోడ్ల నిర్మాణాన్ని అడ్డుకుంటున్నాడన్నారు.టెండర్లు పూర్తి చేసుకొని పురోగతిలో ఉన్న పనులను కూడా రద్దు చేయాలని అధికారుల పైన ఒత్తిడి తెస్తూ రాతపూర్వకంగా లెటర్లు పెడుతున్నాడన్నారు.నిబంధనలకు విరుద్ధంగా తన సొంత ఏజెన్సీ పేరుమీద రోడ్లను మార్చుకొని నాణ్యత ప్రమాణాలు పాటించకుండా , అధికారులను బెదిరిస్తూ ఇష్టారీతిన రోడ్ల నిర్మాణపనులు చేస్తున్నారన్నారు. నెక్కొండ,నల్లబెల్లి మండలంలో జి ఓ నెంబర్ 242 ద్వారా మంజూరైన 13 రోడ్లు, 17 కోట్ల 69 లక్షలతో మంజూరైన రోడ్లను రద్దు చేశారు. తండలవారీగ వాటి వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీలు, మాజీ వైస్ ఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## మాకుల పెద్ద చెరువు సుందరీకరణకు శ్రీకారం

### రైతుల మేలు కోసం చెక్ డ్యామ్ మరమ్మతులు

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా ప్రజలకు అందజేస్తాం

### డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్



**డోర్నకల్/మరిపెడ జులై 26(నినాదం న్యూస్)** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పలు గ్రామలలో డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ అభివృద్ధి, మరమత్తుల కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మాకుల పెద్ద చెరువుపై ట్యాంక్ బండ్,సుందరీకరణ పనులకు రెండు కోట్ల రూపాయలతో శ్రీకారం చుట్టారు..రాజీవ్ గాంధీ సెంటర్ నుండి మహబూబాద్ రోడ్డు వెడల్పు, ఉల్లేపల్లి, పురుషోత్తమయ్య గూడెం గ్రామంలో చెక్ డ్యాం మరమ్మతులకు శంకుస్థాపన చేశారు.గత సంవత్సరంలో కురిసిన భారీ వర్షాలకు చెక్ డ్యాములు ధ్వంసం అవడంతో చెరువు,ఆకేరు వాగుల్లో నీళ్లు ఆగకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురి అవ్వడంతో చెక్ డ్యాం మరమ్మతుల కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ఎల్లప్పుడూ ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతోనే పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ తెలంగాణ ప్రజల మన్నలను పొందుతామని ధీమా వ్యక్తం చేశారు.ప్రజలు ఎవరు ధైర్యపడవద్దని, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందజేస్తామన్నారు..అర్హులైన లబ్ధిదారులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను నిరుపేద ప్రజలకు అందించి వారికి బాసటగా నిలిచామన్నారు. మహిళలకు ఉచిత బస్సును,10 లక్షల రూపాయల తో ఆరోగ్యశ్రీ కార్డును పెంచి నిరుపేదలను ఆదుకుంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు..స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలబడాలని కోరారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను అందజేస్తామని,ఇది నిరంతరం సాగే ప్రక్రియ అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగేందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్,మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షులు తాజ్జుదీన్,కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలమల్లు,యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి, కాంట్రాక్టర్ అఫ్జల్,కాంగ్రెస్ నాయకులు రాంలాల్ నాయక్,శ్రీ పాల్ రెడ్డి, అల్వాల ఉపేందర్,మానుకోట జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ జరుపుల విజయ్ నాయక్, గంధసిరి అంబరీష,మేంచు అశోక్, నల్లు శ్రీకాంత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బానోతు నరేష్,గంధసిరి వెంకన్న, గంధసిరి వేణు,బోడ రమేష్ నాయక్,బోడ రవి, వంకోడత్ రవి,జరుపుల సురేష్,మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలి



**మహాముత్తారం, జూలై 26 (నినాదం):** విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికీ ఉపాధ్యా యులు నిబద్ధతతో పనిచేయాలని మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల్ స్థాయి ఉపాధ్యాయులకు నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ లైబ్రరీ బుక్స్ పై గుణాత్మక విద్యపై విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలు పెంచుటకై ఉపాధ్యాయులకు నైపుణ్య అభివృద్ధి సాధించుటకు కాంప్లెక్స్ సమావేశాలు దోహదపడతాయన్నారు. ఇలాంటి సమావేశాలు ప్రతి నెలలో ఒకసారి జరుగుతాయని ప్రతి ఉపాధ్యాయుడు రెండు రోజులలో ఏదో ఒక రోజు తప్పకుండా కాంప్లెక్స్ మీటింగ్ హాజరు కావాలన్నారు.ఈ సమావేశాలలో ఉపాధ్యాయులకు కూడా కృత్యాదార బోధన సంబంధించిన అనుభవాలు పంచుకోవాలని ప్రయోగత్మక విద్యపై మిగతా ఉపాధ్యాయులకు సమాలోచన చేయుటకు కాంప్లెక్స్ సమావేశాలు ఉపయోగపడతాయని ఆయన వివరించారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ కాంప్లెక్స్ ల ప్రధానోపాధ్యాయులు రాంసింగ్. సుమలత. రాజేంద్ర ప్రసాద్ ఆర్పీలు ఎమ్మార్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు



**కమలాపూర్ జులై 26 (నినాదం న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులపై వివాదాస్పద వాస్తవం లేని ఆరోపణలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై వీరభద్ర రావు కు పిర్యాదు చేసారు.ప్రభుత్వం పడిపోయేలా ముఖ్యమంత్రి మంత్రులపై అ సత్య ఆరోపణలు చేసి వారి మధ్య విభేదాలు కల్పించాలని చూస్తున్నారని, అదేవిదంగా ముఖ్యమంత్రి హీరోయిన్ ల ఫోన్లు ట్యాప్ చేస్తు వారిని అర్ధరాత్రులు పిలిసి కలుస్తున్నాడని పలు అసత్య ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై పీడీ యాక్ట్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పిర్యాదు లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజి ఎంపీపీ మాట్ల రమేష్, తడక శ్రీకాంత్, నాయకులు పోడేటి భిక్షపతి,రమేష్, నవీన్, గణేష్, శ్రీకాంత్, రంజిత్ ,వినయ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**కమలాపూర్ జులై 26 (నినాదం న్యూస్)** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు శనివారం మండలకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కౌశిక్ రెడ్డి ఫొటో ఉన్న దిష్టిబొమ్మను గాడిద పై పెట్టి నిరసన తెలుపుతూ పరకాల హుజురాబాద్ ప్రధాన రహదారి స్థానిక బస్టాండ్ కూడలి వద్ద కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఆధారాలు లేకుండా నిరాదరణ మైన ఆరోపణలు చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు.మరోసారి ఇలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయకుండ నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. బేషరత్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పాలని లేకుంటే నియోజకవర్గంలో తిరుగనీయకుండా తరిమికొడతామని హెచ్చరించారు.మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్,సీనియర్ నాయకులు పోడేటి భిక్షపతి,మాజీ ఎంపీటీసీ మౌటం కుమార స్వామి , మాజీ ఎంపీపీ తడక శ్రీకాంత్, మాట్ల రమేష్ , నాయకులు రాహుల్,ధర్మల శ్రీకాంత్ ,గాలిబ్ నవీన్ , ఆడెపు శ్రీకాంత్ , మొగిలి, జల శ్రీనివాస్ , బొల్లం రాజి రెడ్డి, పుల్లూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార కార్యక్రమం

**నేరేడుచర్ల జూలై 26(నినాదం):** లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక అల్పాహార కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన సరికొప్పుల నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో హరిహర వీరమల్లు సినిమా విజయవంతం అయిన సందర్భంగా పేదలకు అల్పాహార కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ...లయన్స్ క్లబ్ గ్రామీణ ప్రాంతాల్లో పేదవారికి సేవలందించడంలో ముందుండాలని,సేవ కార్యక్రమాల ద్వారా వారికి సహాయంగా ఉండేందుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.సుమారు 200 మందికి అల్పాహారం అందించిన సరికొప్పుల నాగేశ్వర్ రావును క్లబ్ తరపున అభినందించారు. డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్లు కొణతం సీతారాంరెడ్డి,బట్టు మధు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ఉప్పొంగి ప్రవహిస్తున్న గోదావరి



**మహాదేవపూర్ జులై 25, ( నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం వద్ద ప్రాణహిత గోదావరి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ ( లక్ష్మి ) బ్యారేజ్ వద్ద ఇన్ఫ్లో 3,41,350 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా అదే స్థాయిలో బ్యారేజ్ లోని 85 గేట్లు ఎత్తి దిగువకు వదులుతున్నారు. కాళేశ్వరం వద్ద పుష్కర ఘాట్లపైనుండి నది ప్రవహిస్తుండటంతో యాత్రికులు గోదావరి నదిలోకి వెళ్లకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మండలంలోని అన్నారం చంద్రుపల్లి మధ్యల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటం, అన్నారం ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభాలు విరిగిపడి ఎస్సీ కాలనీకి విద్యుత్ నిలిచిపోయింది. లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**వెంకటాపురం(నూగూరు), జులై 26, నినాదం:** మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిధి నివాసం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర అటవీశాఖ చైర్మన్ పోదెం వీరయ్య కుమారుడు మధుచంద్ర జన్మదినం శనివారం నాడు పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. తండ్రి కుమారులు కలిసి భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి మరింత కృషి చేయాలి ఆకాంక్షిచారు ఈ కార్యక్రమంలో నాయకులు గార్లపాటి రవి,కాల్వ సుందర రావు, మద్దూకూరి ప్రసాద్, చిట్టెం వాసు, చిట్టిమల్ల దేవా,రావుల నాని పాల్గొన్నారు


## ముమ్మరంగా ఫర్టిలైజర్స్ షాపుల తనిఖీలు



**డోర్నకల్/మరిపెడ జులై 26(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు శనివారం మరిపెడ మండలంలో వివిధ ఫర్టిలైజర్స్,సీడ్స్,ఎరువుల దుకాణాలలో ఏ డి ఏ విజయ్ చంద్ర, టెక్(శ్రీదేవి) ఏ ఈ ఓ లతో కలిసి ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి వీరసింగ్ ఈ సందర్భంగా దుకాణాలలోని స్టాకును నిల్వ ఉన్న ప్రస్తుత స్టాకు వివరాలు ఆన్లైన్ రిజిస్టర్ గోడౌన్ లు క్రాస్ చెక్ చేశారు. రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత డీలర్లు పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్టాకు అందుబాటులో ఉన్న పంపిణీ అమ్మకాలు చేయకుంటే వారి యొక్క లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని ఏవో వీరసింగ్ తెలిపారు.ప్రస్తుత సీజన్ అనుగుణంగా మండలంలో యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ఫర్టిలైజర్స్ దుకాణాల నుండి కొనుగోలు చేసిన యూరియా ఫెర్టిలైజర్స్ కి విత్తనాలకి ప్రతి బస్తా కి తప్పనిసరిగా బిల్లులు రసీదులు రైతులకు ఇవ్వాలని వారు కోరారు.కల్తీ విత్తనాలు ఎరువులు, విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో వీరసింగ్ తెలిపారు.మండలం లో ఉన్న ప్రైవేట్ మరియు సొసైటీ,రైతు ఆగ్రోస్ సేవ కేంద్రాలు అన్ని షాపులలో విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ లు మరియు షాపు యజమానులు పాల్గొన్నారు..

## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ


### కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ



**కోదాడ,జూలై 26 (నినాదం):** అర్హులైన నిరుపేదలందరికి నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతరం కొనసాగుతుందని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు.అనంతగిరి మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం మండలంలో నూతన రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ... సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల వ్యాప్తంగా 675 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ అయ్యాయని తెలిపారు. ప్రస్తుతం 323 కార్డులు పంపిణీ చేశామన్నారు.మిగిలిన రేషన్ కార్డులు రెవిన్యూ సిబ్బంది గ్రామాలలో పంపిణీ చేస్తారని ఈ సందర్భంగా ఆర్డీవో స్పష్టం చేశారు.రేషన్‌కార్డు చాలా కీలకమైన డ్యాకుమెంట్ అని,అధార్‌కార్డు,కరేంట్ కనెక్షన్,ప్రభుత్వ పథకాలు అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్‌కార్డు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు,గుర్తింపు కోసం కూడా ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ప్రతి లబ్ధిదారునికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు.నూతన రేషన్ కార్డుల ద్వారా ఇందిరమ్మ ఇళ్లు,పెన్షన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత ఉంటుందన్నారు. రేషన్‌కార్డులను సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు.ఇంకా కార్డులు రానివారు ఉంటే మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హిమబిందు,డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,మాజీ జెడ్పిటిసి కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి,సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,కొండపల్లి వాసు,బాబు నాయక్, గుర్రం వెంకటరెడ్డి,బుర్ర నరసింహారెడ్డి, వేనేపల్లి వెంకటేశ్వరరావు,జొన్నలగడ్డ కోటేశ్వరరావు, నెల్లూరు వెంకటప్పయ్య,కృష్ణా నాయక్,డి.రామా,బద్దం కృష్ణారెడ్డి, హెచ్. వెంకటేశ్వర్లు,కె.జ్ఞానేందర్ రెడ్డి,మట్టపల్లి రామకోటయ్య,,సిహెచ్.విశ్వేశ్వరరావు,జి.రామారావు,కె.వేణు,రెవెన్యూ సిబ్బంది,ఆయా గ్రామాల రేషన్ డీలర్లు,తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -డిఎంఅండ్‌హెచ్ఓ శ్రీనివాస్



**చింతపల్లి, జూలై 26 (నినాదం) :** సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ డిఎం అండ్ హెచ్ ఓ. పుట్ల. శ్రీనివాస్ ఆదేశించారు. మండలంలోని గోడకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలో వీటి నగర్ లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓపీ, ఫార్మసీ, ల్యాబ్ రిజిస్టర్ లతో పాటు సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల లభ్యతను పరిశీలించారు.డెంగ్యూ, మలేరియా కోసం అందుబాటులో ఉన్న ఆర్ డి టి.కిట్ల నిల్వలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుండాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రతినిధి జులై 26 (నినాదం)** జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలంటే బాగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. చదువుతోపాటు క్రీడలు, స్విమ్మింగ్ రన్నింగ్ వంటి అంశాలపై దృష్టి సారించాలని అన్నారు.శనివారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి నల్గొండ జిల్లా ,నార్కెట్పల్లి లోని మహాత్మ జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ కళాశాలను సందర్శించారు. ముందుగా కళాశాలలో విద్యార్థుల సంఖ్య, మౌలిక వసతులు, విద్య, భోజనం తదితర అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. చదువుతోపాటు, విద్యార్థులకు క్రీడలు అవసరమని, అంతేకాక రన్నింగ్ స్విమ్మింగ్ అన్నింటిలో ప్రవేశం ఉండాలని, అప్పుడే సంపూర్ణ మూర్తిమత్వాన్ని సాధిస్తారని చెప్పారు. కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత స్థానంలో ఉంటారని , అందువల్ల చదువు పైన దృష్టి సారించాలని, చెడు అలవాట్లకు లోను కావద్దని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని, లక్ష్యసాధనకు ప్రణాళికతో పాటు, గొప్ప వారిని ఆదర్శంగా తీసుకోవాలని, కష్టపడి పని చేయడం, లక్ష్యసాధన పైనే దృష్టి సారించడం వంటివి చేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కావద్దని, ప్రత్యేకించి డ్రగ్స్, మద్యం, సిగరెట్ తదితర వాటి జోలికి వెళ్ళవద్దని అన్నారు. చెడు అలవాట్ల కారణంగా కేసు నమోదైతే దాన్నుంచి బయటపడడం కష్టమని, భవిష్యత్తులో ఏదైనా ఉద్యోగం సాధించినప్పుడు పోలీసు ద్వారా చేసే వెరిఫికేషన్ సమయంలో ఇవన్నీ అడ్డు వస్తాయని, అందువల్ల ఎట్టి పరిస్థితులలో చెడు వైపు వెళ్ళవద్దని అన్నారు. ఒకసారి చేసే చిన్న తప్పు జీవితాంతం వెండాడుతుందని, దానికి శిక్ష అనుభవించాల్సి వస్తుందని చెప్పారు. బాగా చదువుకునేందుకు జిల్లా యంత్రాంగం తరుపున ఎలాంటి చేయూత కావాలన్నా అందిస్తామని తెలిపారు.నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు
# ఎంపికైన వివేకానంద విద్యార్థి
## అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ సాయికుమార్



**సుల్తానాబాద్,జూలై 26 (నినాదం):**
రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు వివేకానంద కళాశాలవిద్యార్థి ఎంపిక య్యారని వ్యాయామ ఉపాధ్యా యుడు ఇక్బాల్ తెలిపారు.ఎంపికైన విద్యా ర్థిని కళాశాల ప్రిన్సిపాల్ అభినందించాడు.ఈ నెల 19 తేదీన రామగుండం మున్సిపల్ కేంద్రంలో జరిగిన పెద్దపల్లి జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలో అం డర్ 16 విభాగంలో 4 వందల మీటర్ల పరుగు పందెంలో వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థి జే .మనోజ్ కుమార్ అత్యుత్తమ ప్రతిభను చాటారు. వచ్చేనెల 3వతేదీన వరంగల్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీ ల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగాశనివారం విద్యార్థిని ప్రిన్సిపాల్ బి. సా యికుమార్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద విద్య సంస్థల డైరెక్ట ర్ బి రవికుమార్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రజిత, వ్యాయామాపాధ్యాయులుఇక్బాల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తికి అంతరాయం



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 26(నినాదం):**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తిపై ప్రభావం పడింది. ఉపరితల గనుల్లో రోడ్డు బురదమ యం కావడంతో వాహనాలు నడిచే పరిస్థితి లేకపోవడంతో నిలిచిపో యాయి. దీంతో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. దీంతో సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఉపరితల గనుల్లో వర్షంతో పనులు నిలిచిపోయాయి. ఉద్యోగులు, యంత్రాలు ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. బొగ్గు అంతరాయం ఏర్పడడంతో జూలై మాసం లక్ష్యంపై ప్రభావం చూపనుంది. అంతేకాక వార్షిక ఉత్పత్తి లక్ష్యం చేరుకోవడం కష్టంగా మారనుంది. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పడితేనే బొగ్గు ఉత్పత్తి సజావుగా సాగే అవకాశాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.

# స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత
## అంటు వ్యాధులపై ప్రజలంతా జాగ్రత్త వహించాలి
## మున్సిపల్ కమిషనర్ తిప్ప రాజు రమేష్




**సుల్తానాబాద్, జూలై 26(నినాదం):**
స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిసరాల ప రిశుభ్రత పాటించాలి మున్సిపల్ కమిషనర్ తిప్ప రాజు రమేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా స్థానిక 12 వార్డులో ప్రజలకు తడి చెత్త పొడి చెత్త గురించి అవగాహన పై కల్పిం చారు.ఈ సందర్భంగా తడి చెత్త, పొడి చెత్తను ప్ర జలు విడివిడిగా మున్సిపల్ వాహనాల సిబ్బంది కి ఇవ్వాలని కోరారు. అలాగే వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధుల నుండి ప్రజల జాగ్రత్తగా ఉండాల ని ఈ వర్షాకాలంలో ఎటువంటి సమస్యలు ఉన్న మున్సిపల్ సిబ్బందికి తెలియజేయాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ కుమా రస్వామి సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు బిల్ కలె క్టర్ కృష్ణ ,రాజు,శ్రావణ్ కుమార్ వార్డు ప్రజలు ము న్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎయిర్టెల్ టవర్ నిర్మాణ పనులు నిలిపివేయాలి
## మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి



**హుజూర్ నగర్ జూలై 26 ( నినాదం ):**
హుజూర్ నగర్ తిలక్ నగర్ 14,15 వార్డులలో నిర్మిస్తున్న ఎయిర్టెల్ టవర్ నిర్మాణ పనులు నిలిపివేయాలి అని కాలని వసూలు మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. కాలాని వసూలు మాట్లాడుతూ సామాన్య ప్రజల భవిష్యత్తు కార్య రచనకు వ్యతిరేకంగా నిర్మిస్తున్నటువంటి ఎయిర్టెల్ టవర్ విషయమై వార్డు ప్రజలు భయభ్రాంతులకు గురై అయోమయ స్థితిలో ఎలా జీవనం సాగించాలో తెలవక ఎయిర్టెల్ టవర్ రేడియేషన్ వల్ల జరిగే ప్రమాదాలను ఎలా ఎదుర్కోవాలో అర్థం కాక అయోమయ స్థితిలో తిలక్ నగర వాసులు చింతిస్తున్నారు. కానీ స్థలం యజమాని పొనుగుపాటి అశోక్ ప్రజల పడే మానసిక ఇబ్బందులను ఏ మాత్రం ఆలోచించకుండా తన స్వలాభం కోసం ఎంతమంది జీవితాలు నాశనం అయిపోయిన తనకు ఎటువంటి సంబంధం లేదని అహం భావం వ్యక్తం చేసినారు. ఇట్టి విషయమై తిలక్ నగర్ ఎస్సీ ఎస్టీ యువకులు ప్రజలు చాలా ఉత్సాహంగా అచ్చట నిర్మించే ఎయిర్టెల్ టవర్ ను నిలుపుదల చేయుటకు ప్రాణాల సైతం లెక్కచేయకుండా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలియపరిచినారు.ఈ కార్యక్రమంలో కోలపూడి దయాకర్ దగ్గుపాటి బాబురావు కొల్లపూడి చంటి శ్రీనాథ్ కొల్లపూడి కళ్యాణ్ అలవాల నరేష్ మామిడి వసంత్ శిగ సత్యనారాయణ అలవాల ఉపేందర్ కొల్లపూడి కమలాకర్ కుంభ నరసమ్మ కుంభం గోపి వెంకటమ్మ నాయనమ్మ శ్రీను బిక్షం వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు నేరాల జోలికి వెళ్ళవద్దు
## మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు
## మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ ఉమర్



**కోదాడ,జూలై 26(నినాదం):**
విద్యార్థులు న్యాయ సేవల పై అవగాహన పెంచుకొని చదువుపై దృష్టి సారించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ ఉమర్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో రేస్ ఐఐటి, మెడికల్ బాలికల కళాశాలలో మండల న్యా య సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ముఖ్యంగా కళాశాలలో యువత ఏమాత్రం తప్పటడుగు వేసిన భవిష్యత్తులో జీవితం అంధకారంగా మారే అవకాశం లేకపోలేదు అన్నారు. చట్టాలు, ఉచిత న్యాయ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్, మాదకద్రవ్యాల వినియోగం, ఫోక్సొ చట్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకట రెడ్డి , బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య,సీనియర్ న్యాయవాది గట్ల నర్సింహారావు, టి.సీతారామరాజు, చలం ,దొడ్డ శ్రీధర్, జానీపాషా, కె.శరత్ కుమార్,ఆవుల మల్లిఖార్జున్, ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, మండవ మధు, శివశంకర్ దుర్గాప్రసాద్,పారా లీగల్ వాలంటీర్లు, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దేశం కోసం ప్రాణత్యాగం చేసిన
# వీర జవాన్ల త్యాగాలను మరవద్దు
## డిఎస్పి రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ జూలై 26( నినాదం):**
దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్ల చరిత్ర విద్యార్థులకు వివరించాలనీ స్థానిక డి ఎస్పి కె. రాజశేఖర్ రాజు అన్నారు. స్థానిక ఎస్ ర్ డిజి స్కూలులో శనివారం కార్గిల్ అమరవీరులను స్మరించుకుంటూ, విజయ్ దివస్ నిర్వహించిన సందర్భంగా కార్యక్రమంలో అమర జవాన్లకు నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మాతృదేశం కోసం వీరోచితంగా సైనికులు పోరాడిన విషయాన్ని విద్యార్థులకు తెలిపారు. అకడమిక్ చీఫ్ మనోజ్, డిఎం లక్ష్మణ్ రావు, స్నేహలత, ప్రిన్సిపాల్ జానీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేసిన కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 26 (నినాదం):**
ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ఉదయం 8 గంటలకు జిల్లా కేంద్రంలోని షెడ్యూల్ కులాల సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వసతి గృహ పరిసరాలను పరిశీలించి, మెస్ కమిటీ సభ్యులతో రోజువారి ఆహార పట్టిక అమలుపై వివరాలు అడిగి తెలుసుకుని, విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించడం జరుగుతుందని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నిత్యవసర సరుకులు వినియోగించాలని, విద్యార్థులకు వేడి భోజనం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని తెలిపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థినుల మానసిక పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సరైన మార్గ నిర్దేశం చేసి వారిలో మనోధైర్యాన్ని కల్పించాలని సంక్షేమ అధికారిని ఆదేశించారు. వసతి గృహ సంక్షేమ అధికారి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. వసతి గృహంలో నెలకొన్న నీటి సమస్య కలెక్టర్ దృష్టికి తీసుకురాగా బోర్ వెల్ మంజూరు చేసి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని సాయికుంటలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షాకాలం అయినందున విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు పాటించవలసిన జాగ్రత్తలపై విద్యార్థుల కు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఉపసం చాలకులు సిహెచ్. దుర్గాప్రసాద్, సహా య సాంఘిక సంక్షేమ అధికారి ఎం. రవీందర్, వసతి గృహ సంక్షేమ అధికారి డి. చందన సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే



**నస్పూర్ జులై 26(నినాదం):**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల నస్పూర్ పట్టణంలోని సుందరయ్య కాలనీ వద్ద శనివారం వారసంత వద్ద బురదమయం అయ్యింది. వారసంత వద్ద కనీస సౌకర్యాలు లేక వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంతకు తీసుకువచ్చిన సరుకులు తడిసిపోతున్నాయని నష్టం వాటిల్లుతుందని వాపోయారు. వర్షాల వల్ల బురదమయం కావడంతో సంతకు వెళ్లడానికి ప్రజలు సైతం జంకుతున్నారు. కొనుగోలుదారులు తక్కువ సంఖ్యలో రావడంతో వ్యాపారం సజావుగా సాగడం లేదని వ్యాపారస్తులు వాపోయారు. సంతలో విక్రయదారులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాత్కాలికంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నిలిచిన సమీకృత మార్కెట్ త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని వ్యాపారస్తులు కొనుగోలుదారులు కోరుతున్నారు.

అధిక ధరలకు
# ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు



**నినాదం కాగజ్ నగర్ :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లోని పలు ఎరువులు దుకాణంలో కొమరం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల్లో భాగంగా డీలర్ల స్టాక్ స్టాక్ వివరాల పై మండల వ్యవసాయ అధికారి రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు ఇప్పటివరకు వివిధ సొసైటీల ద్వారా 32,500 యూరియాని ప్రైవేట్ డీలర్లు 39.100 బస్తాల యూరియాని పంపిణీ చేశామని వివరించారు ఎప్పటికప్పుడు స్టాక్ వివరాలు తెలుపాలని వివరాలు చూసుకోవాలని వారికి సూచించారు స్టాక్ రిపోర్ట్ ప్రతిరోజు ఉన్నత అధికారులకు తెలుపాలని వ్యవసాయ అధికారులకు తెలిపారు అధిక ధరలకు ఎవరైనా విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు నానో యూరియా నానో డీఏపీ పై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు ప్రతిరోజు ఎరువుల దుకాణాలపై తనిఖీలు నిర్వహించాలన్నారు రైతులను నానో వైపు దృష్టి సారించేలా అధిక దిగుబడి వచ్చేలా కృషి చేయాలని రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని అన్నారు.

# కార్గిల్ యుద్ధ వీరుల ధైర్యానికి వందనం

**ద-లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తిరుమలరావు**

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ సైనికులకు ఘన సన్మానం**



**సుల్తానాబాద్, జూలై 26(నినాదం):**
కార్గిల్ యుద్ధ వీరుల ధైర్యానికి వందనం చేస్తూ, వారు చేసిన త్యాగాలుమరవలేనివని లయన్స్ క్ల బ్ అధ్యక్షుడు జూపల్లి తిరుమలరావు కొనియా డారు.శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రం లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ దినో త్సవ కార్యక్రమాన్ని ఐపీఎస్పా ఠశాలలో నిర్వహిం చి, మాజీ సైనికులకు శాలువాతో ఘనంగా సన్మా నించారు. అనంతరం వారు మాట్లా డుతూ, శత్రు దేశమైన పాకిస్తాన్ భారతదేశాన్ని ఆక్రమించుకొని ఆధిపత్యం చెలాయించాలని 1999 లో యుద్ధం ప్రకటించింది. మన వీర సైనికులు తమ ప్రాణా ల ను సైతం లెక్కచేయకుండా మంచు గడ్డకట్టే స్థితి లో లెక్కచేయకుండా పోరాడి విజయం సాధించా రని అన్నారు.వారి త్యాగానికి గుర్తుగా ప్రతి ఏటా జూలై 26వ తేదీని కార్గిల్ విజయ్ దివస్ గా దేశ మంతా ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. మాజీ సైనికులు జూపల్లి దామోదర్ రావు, వేము లవాడ నారాయణ, పిట్టల వెంకటస్వామి, గుర్రం సదానందం గౌడ్ లను లయన్స్ క్లబ్ ప్రతి నిధుల తో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరు మల్ రావుతో పాటు జోన్ చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివా స్, క్లబ్ ఉపాధ్యక్షులు పూసాల సాంబమూర్తి, కన్న రమేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

**కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**


**జూలపల్లి మండల కేంద్రంలో విస్తృత పర్యటన**




**జూలపల్లి,రూరల్ జూలై.26 నినాదం:**
మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ జూలపల్లి మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసిల్దార్ కార్యాలయం,ఎం.పి.డి.ఓ కార్యాలయాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మండ లంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా గ్రౌండ్ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ సంబంధించిన యాప్ లో వివరాల నమోదు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సబ్ సెంటర్ నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు.సీజనల్ వ్యాధుల వ్యాప్తి జర్గకుండా జాగ్రత్తలు పాటించాలని, వ్యాధి గ్రస్తులైన ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను అందించాలని కలెక్టర్ వైద్య అధికారిని ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పీ.డి హౌసింగ్ రాజేశ్వర్, జూలపల్లి ఎం.పీ.డీ.వో పద్మజ,తహసిల్దార్ స్వర్ణ,మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ రాజశేఖర్, ఏఈ హౌసింగ్ నవ్య, మండల విద్యాశాఖ అధికారి సరస్వతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్టి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**దీపక్ తివారి అదనపు కలెక్టర్**




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 26(నినాదం)**
సి. ఆర్.టి. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పరీక్షల ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారులు, పరిశీలకులు, సిట్టింగ్ స్క్వాడ్, రూట్ అధికారులు, ఇన్విజిలేటర్లతో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలలో ఒప్పంద ప్రాతపదికన కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ (సి. ఆర్. టి.) పోస్టులకు నిర్వహించే పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ సి. ఆర్. టి. పరీక్షల కొరకు జిల్లా కేంద్రంలో 3 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్ష ఉంటుందని, సుమారు 1 వేయి 137 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతారని తెలిపారు. ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య పరీక్షా కేంద్రాలకు తరలించడం జరుగుతుందని, పరీక్షల నిర్వహణ కొరకు విధులు కేటాయించిన అధికారులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ చేతి గడియారాలు, సెల్ ఫోన్ లకు పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉండదని, పరీక్ష కేంద్రంలో ఫర్నిచర్, వెలుతురు, ఫ్యాన్లు సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, పారిశుధ్యం పకడ్బందీగా చేపట్టాలన్నారు. వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. విద్యుత్ కోత లేకుండా చూడాలని, పరీక్ష సమయానికి అనుగుణంగా ఆర్. టి. సి. అధికారులు బస్సులు నడిపించాలని, పరీక్ష కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు కల్పించాలని తెలిపారు. పరీక్షా నిర్వహణలో ఎలాంటి లోపం జరగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

సైనికా..
# మీకు వందనం



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 26(నినాదం):**
సైనికుల త్యాగాలకు ప్రతిబింబం కార్గిల్ విజయ్ దివస్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని బెల్లంపల్లి చౌరస్తాలో డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సైనికులకు ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్గిల్ విజయ్ దివస్ కార్యక్ర మాన్ని కార్మికుల త్యాగాలకు ప్రతిబింబమని, భావితరాలకు తెలిసే విధంగా జరుపుకుంటున్నామని తెలిపారు. 1999 లో నావీ, ఎయిర్ ఫోర్స్, ఆర్మీ సమిష్టిగా పోరాడి మన దేశ సరిహద్దులను కాపాడారని, ఆ సమయంలో పోరాడి అమరులైన సైనికుల త్యాగాలను స్మరించుకోవాలని తెలిపారు. భారత దేశాన్ని సరిహద్దులలో సైనికులు 365 రోజులు 24 గంటలు ప్రతి క్షణం కంటికి రెప్పలా కాపాడుతున్నారని, దేశ ప్రజల రక్షణ కోసం అందరినీ వదిలి దేశ సేవలో ఉన్నారని తెలిపారు. నిరంతరం విధులు నిర్వహిస్తున్న సైనికులకు గౌరవంగా కార్గిల్ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని తెలిపారు. మాజీ సైనికులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు.

## బిఆర్ఎస్వి సదస్సుకు తరలిన నాయకులు



**చెన్నూర్ జూలై 26 (నినాదం న్యూస్):**
హైదరాబాద్ ఉప్పల్ లో జరిగే (బి ఆర్ఎస్ వి) సదస్సుకు బయలుదేరిన చెన్నూర్ నియోజక వర్గం నాయకులు చెన్నూర్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, డా.బాల్క సుమన్ ఆదేశాల మేరకు చెన్నూర్ నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జి డా.రాజా రమేష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఉప్పల్ లోని విఎన్ఆర్ గార్డెన్ కు బయలుదేరిన చెన్నూర్ నియోజకవర్గ బి ఆర్ఎస్ మరియు బి ఆర్ ఎస్ వి నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

# చోరికి గురైన మున్సిపల్ వాటర్ సప్లయి గేట్ వాల్వ్, ఆటో స్వాదీనం
## నలుగురు దొంగలు అరెస్టు



**మిర్యాలగూడ , జులై 26 ( నినాదం)** నినాదం మిర్యాలగూడ మున్సిపాలిటీకి చెందిన విలువైన పాత ఇనుమును అపహ రించిన నలుగురు దొంగ లను అదుపులోకి తీసుకొ న్నట్లు ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్.మోతీరామ్ తెలిపారు. శనివారం ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను విలేకరుల సమావేశంలో ఎదుట హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన కేదారి కోటేష్, కత్తుల సాయికుమార్, ఉబ్బపల్లి వేణు, ఈగల రాకేష్ లు ముఠాగా ఏర్పడి పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో మున్సిపాలిటీ వాటర్ ట్యాంకు వాచ్మెన్ గదిలో సుమారు టన్ను బరువున్న గేట్ వాల్వ్ ఉండగా, దానిపై కన్నేసిన సదరు నిందితులు ఈనెల 23న దొంగిలించి సమీపంలోని కంపచెట్ల మధ్యలో దాచి పెట్టారు. గేట్ వాల్వ్ ను పాత ఇనుము షాపులో అమ్ముకునేందుకు శనివారం కేదారి కోటేష్ కు చెందిన ఆటోలో తరలిస్తుండగా, రాజీవ్ చౌక్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న ఒన్ టౌన్ పోలీసులు వాహనాన్ని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. చోరికి గురైన వాల్వ్ విలువ సుమారు రూ.80,000లు ఉంటుందన్నారు.

## 15 రోజుల్లో రెవెన్యూ సదస్సు
# దరఖాస్తుల పరిష్కారం

**పెండింగ్ దరఖాస్తులు డిస్పోజ్ చేసే వరకు**
**రెవెన్యూ సిబ్బందికి సెలవులు రద్దు**
**రెవెన్యూ శాఖ అధికారులతో సమావేశం**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



**పెద్దపల్లి, జూలై 26(నినాదం) :** ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం,భూ భారతి దరఖాస్తుల, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు,రేషన్ కార్డు దరఖాస్తుల సర్వే పై కలెక్టర్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ చాలా నెమ్మదిగా ఉందని కలెక్టర్ తెలిపారు. సాధా బైనామా దరఖాస్తులు కూడా వెరిఫికేషన్ చేసి పెట్టుకోవాలని, హై కోర్టు నుంచి అనుమతి రాగానే సదరు దరఖాస్తుల పరిష్కరించేందుకు సిద్దంగా పెట్టుకోవాలని అన్నారు. ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో డిస్పోజ్ చేయాలని, ఇక నుంచి జిల్లాలో రెవెన్యూ సిబ్బంది సెలవు రోజుల్లో కూడా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం తిరస్కరించే ప్రతి దరఖాస్తుకు ఖచ్చితమైన కారణం ఉండాలని, సదరు వివరాలు దరఖాస్తు దారుడికి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 15 రోజులు రెవెన్యూ శాఖ అధికారులు చాలా కీలకంగా పరిగణించాలని అన్నారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు. మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్,తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియాను వ్యవసాయ
# అవసరాలకు మాత్రమే వాడాలి

**ఇతర పనులకు వాడినట్లయితే క్రిమినల్ చర్యలు ఉంటాయి**
**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్లగొండ ప్రతినిధి, జులై26(నినాదం) :** సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు సంయుక్తంగా హెచ్చరించారు.శనివారం జిల్లా కలెక్టర్, ఎస్పీలు నల్గొండ జిల్లా , హైదరాబాద్-విజయవాడ రహదారిపై వెలిమినేడ్ వద్ద ఉన్న యాడ్ బ్లూ, డి ఇ ఎఫ్ సేల్ కౌంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ డిఇఎఫ్ లో కలుపుతున్న యూరియా ఎలా వస్తుందో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు మాత్రమే వాడాలని,అలా కాకుండా ఇతర పనులకు వాడవద్దని, ఇండస్ట్రీలకు ఇండస్ట్రీ యూరియానే వాడాలని అన్నారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవ కేంద్రాల ద్వారా అమ్ముతున్న ఎరువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఎరువులను ప్రత్యేకించి యూరియాను దారి మళ్లిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ సబ్సిడీ యూరియాను రైతులు మాత్రమే వాడాలని, అలా కాకుండా పరిశ్రమలకు మళ్లించకూడదని,ఏదైనా పరిశ్రమ సబ్సిడీ యూరియాను వాడితే చట్ట పరంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . యూరియాను వాడే అనుమానాస్పద ఇండస్ట్రీలన్నింటిపై పూర్తిస్థాయిలో తనిఖీ చేసి ఇండస్ట్రియల్ యూరియా కాకుండా, సబ్సిడీ యూరియాను వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో జిల్లా వ్యాప్తంగా పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారని, అంతేకాక చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అంతకుముందు జిల్లా కలెక్టర్, ఎస్పీలు సంయుక్తంగా చిట్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని ఎరువుల స్టాకును పరిశీలించారు. రికార్డులన్నిటిని సక్రమంగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితులలో ఎరువులు దుర్వినియోగం కారాదని, ఒకవేళ అలా జరిగితే సంబంధిత సీఈఓ లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, చిట్యాల తహసిల్దార్ కృష్ణ,మండల వ్యవసాయ అధికారి గిరిబాబు, తదితరులు ఉన్నారు

## కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన
# పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్, జులై 26(నినాదం) :** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నగరంలో ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను శనివారం నాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, వర్షాల కారణంగా నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కాలువలు ఉప్పొంగి రోడ్లపైకి వర్షపు నీరు చేరి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు, చేసిన సీసీ కెమెరాల ద్వారా రోడ్లపై పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాము. ఎక్కడైనా సమస్య తలెత్తిన వెంటనే ట్రాఫిక్ సిబ్బంది ఆ ప్రదేశానికి చేరుకుని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం,అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కరీముల్లాఖాన్, కమిషనరేట్ కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ఓ వెంకటేష్, కమాండ్ కంట్రోల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికులను స్మరించుకోవాలి

**కార్గిల్ సొసైటీ చైర్మన్ గాదె రాంబాబు**
**ప్రతి శ్వాసలో వీర జవాన్ల సాహసం ఉంది**
**డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్**



**డోర్నకల్/మరిపెడ జులై 26(నినాదం న్యూస్) :** దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికులను స్మరించుకోవడం అందరూ అదృష్టంగా భావించాలని కార్గిల్ సొసైటీ చైర్మన్ గాదె రాంబాబు అన్నారు..మరిపెడ మున్సిపాలిటీ లో కార్గిల్ సెంటర్ లో దేశ వీర జవాన్ల స్మారక స్థూపం దగ్గర అమర జవాన్లు స్మారకర్థం శనివారం కార్గిల్ విజయ్ దివాస్ ను కార్గిల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ పాల్గొని అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ భారత సైన్యం పాకిస్తాన్ పై సాధించిన విజయాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఒప్పుకుంటున్నారని,ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పిస్తారు.కార్గిల్ దివాస్ అనేది ప్రతి సంవత్సరం జూలై 26న జరుపుకునే ఒక ముఖ్యమైన రోజు.1999లో కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ పై భారతదేశం సాధించిన విజయాన్ని ఈ రోజున స్మరించుకుంటారు.ఈ యుద్ధంలో అమరులైన సైనికులకు నివాళులర్పించడానికి,వారి త్యాగాలను గౌరవించడానికి ఈ కార్యక్రమంనిర్వహిస్తారు.కశ్మీర్ కొండల్లో కార్గిల్ విజయ్అమరవీరుల చిత్రపటాలకు పూల మాలలు వేసి, నివాళులర్పించారు.అలాగే కార్గిల్ యుద్ధం గురించి,భారత సైన్యం యొక్క తెగువ గురించి, త్యాగాల గురించి చర్చించారు.నేటి యువత దేశ సరిహద్దులో శత్రుముకాలతో యుద్ధం చేయడానికి, దేశాన్ని కాపాడుకోవడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు నూకల అభినవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి,జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,మాజీ సర్పంచి పానుగోత్ రాంలాల్,పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలమల్లు,కాంట్రాక్టర్ అఫ్జల్,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్,కాంగ్రెస్ నాయకులు నల్లు శ్రీకాంత్ రెడ్డి,శ్రీ పాల్ రెడ్డి,అల్వాల ఉపేందర్, మానుకోట జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ జరుపుల విజయ్ నాయక్,గంధసిరి అంబరీష,మేంచు అశోక్,యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బానోతు నరేష్,గంధసిరి వెంకన్న, గంధసిరి వేణు,బోడ రమేష్ నాయక్,బీజేపీ మండల అధ్యక్షులు కట్టొజు గంగాధర్,బిజెపి పట్టణ అధ్యక్షురాలు మంగమ్మ,లింగ నాయక్,భూక్యా గోపి నాయక్,భుక్య సుధాకర్ నాయక్,బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు పులి శ్రీను,బిజెపి నాయకులు చీకటి మహేష్,సుధాకర్,హుస్సేన్ నాయక్,పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు,దేశభక్తులు, యువకులు ఇంకా తదితరులు ఘనంగా నివాళులర్పించారు.




NINADAM CINEMA

# కింగ్‌డమ్ సెన్సార్ పూర్తి




విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కింగ్‌డమ్'. మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తోంది. సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసాయి. వరుస పరాజయాల తర్వాత విజయ్ దేవరకొండ నుండి ఒక హిట్ సినిమా రాబోతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. ఈ నెల 31న వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో అడుగుపెడుతోంది కింగ్‌డమ్. ఈ నేపథ్యంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది కింగ్‌డమ్. రొటీన్ రెగ్యులర్ కథ కాకుండా ఒక డిఫ్రెంట్ కథతో వస్తున్న కింగ్‌డమ్ టీమ్ ను సినిమా వీక్షించిన సెన్సార్ సభ్యులు అభినందిచారు. ముఖ్యంగా హీరో విజయ్ దేవరకొండ నటన పట్ల సెన్సార్ సభ్యుల సూపర్బ్ రెస్పాన్స్ వచ్చిందట. అయితే సినిమాలో కాస్త వైలెన్స్ ఎక్కవగా ఉందని, అలాగే లిప్ లాక్స్ వంటివి ఉండడంతో సెన్సార్ టీమ్ నుండి యూఎ సర్టిఫికెట్ ను జారీ చేసారు. అలాగే కొన్ని డబుల్ మీనింగ్ డైలాగ్స్ ను మ్యూట్ చేశారట. మరోవైపు కింగ్‌డమ్ -ట్రైలర్ మరికొన్ని కొన్ని గంటల్లో రిలీజ్ కాబోతుంది. -ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను తిరుపతిలో గ్రాండ్ గా నిర్వహించబోతున్నారు.

# గర్ల్‌ఫ్రెండ్‌తో గడపాలన్నదే కోరిక



కింగ్డమ్ విడుదల నేపథ్యంలో విజయ్ దేవరకొండ బిజీగా ఉన్నారు. తన గర్ల్‌ఫ్రెండ్ కోసం ఎక్కువ సమయం కేటాయించాలనుందన్నారు. మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్న విజయ్ తన ఆశలన్నీ 'కింగ్డమ్' పైనే పెట్టు-కున్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో వరుస ప్రచారాల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. మానవ సంబంధాలు ప్రపంచంలో అన్నిటికంటే ముఖ్యమైనవి. గత రెండేళ్లలోనే నాకు వీటి విలువ తెలిసొచ్చింది. గత రెండు, మూడేళ్లుగా నేను జీవించిన విధానం నాకే నచ్చలేదు. కుటుంబంతో కలిసి సమయాన్ని గడపలేదు. అమ్మానాన్న, స్నేహితులు, గర్ల్‌ఫ్రెండ్ ఎవరికీ సమయాన్ని కేటాయించలేదు. ఈ విషయాన్ని నాకు నేనే ఒకరోజు గ్రహించాను. అప్పటినుంచి నా పద్ధతి మార్చుకున్నాను. ఇప్పుడు నా వాళ్ల కోసం సమయాన్ని వెచ్చిస్తున్నాను. వాళ్లందరితో కలిసి విలువైన -టైమ్‌ను ఆస్వాదిస్తున్నాను' అని తెలిపారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్ అవుతుండగా విజయ్ చెప్పిన గర్ల్‌ఫ్రెండ్ ఎవరంటూ మరోసారి చర్చ మొదలైంది. ఇక స్టార్ హీరోయిన్ రష్మిక, విజయ్ రిలేషన్‌లో ఉన్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఇదే ఇంటర్వ్యూలో విజయ్ దేవరకొండ తన డ్రెస్సింగ్ స్టైల్ గురించి ప్రస్తావించారు. తనకు సౌకర్యంగా ఉండే దుస్తులు వేసుకుంటానని అన్నారు. ఎలాంటి డ్రెస్ వేసుకున్నా దాన్ని ఎంజాయ్ చేస్తానని చెప్పారు. ఇక 'కింగ్డమ్' జులై 31న ప్రేక్షకుల ముందుకురానుంది.

## ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు

**ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్**





గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి వస్తోన్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 . మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఈమూవీ షూటింగ్ దశలో ఉంది. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. జక్కన్న ఇంట్లో ఎంఎం కీరవాణి మూవీ ఆడియో ఆల్బమ్ కంపోజింగ్ మొదలుపెట్టాడట. ప్రస్తుతం రాజమౌళి ఫామ్‌హౌస్‌లో ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు కొనసాగుతున్నాయని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. అంతేకాదు మ్యూజిక్ ఆల్బమ్ మేకింగ్‌లో జక్కన్న కూడా భాగం కాబోతున్నాడని టాక్. మరోవైపు సుమారు 100 మంది స్టంట్‌మెన్లు భారీ యాక్షన్ సీక్వెన్స్ కోసం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో రిహార్సల్స్ సెషన్‌లో పాల్గొంటు-న్నారని ఇన్‌సైడ్ టాక్.



# పవన్ సార్ నన్ను నమ్మరూ

**నటి శృతిహాజన్ ఆసక్తికర కామెంట్స్**

టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది శృతి హాసన్. అనతి కాలంలోనే భాషతో సంబందం లేకుండా దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. ప్రజంట్ తెలుగు, తమిళ, హింది, ఇంగ్లీష్ ఇండస్ట్రీలలో తనదైనా మార్క్ క్రియేట్ చేసుకుంటుంది. అయితే ఇండస్ట్రీ ఏదైనప్పటికి నటీ-మణుల తొలి సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోతే, వారిపై తక్షణమే విమర్శలు మొదలవుతాయి. 'ఐరన్ లెగ్' అనే అనుచితమైన లేబుల్ వేసి, సినిమా ఫలితం వారిపై మోపడం సాధారణమైంది. కానీ హీరోల విషయంలో మాత్రం దాని గురించి అంతగా పట్టించుకోరు. నటీ-మణుల పట్ల ఈ వివక్షత శ్రుతి హాసన్ కూడా కెరీర్ ప్రారంభంలోనే ఎదుర్కొందట.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి, తన బిగినింగ్ జర్నీ గురించి మాట్లాడుతూ.. గత ఫలితాల్ని పక్కనపెట్టి, నాపై నమ్మకంతో 'గబ్బర్ సింగ్'లో అవకాశం ఇచ్చిన పవన్ కళ్యాణ్ గారికి, హరీష్ శంకర్ గారికి కృతజ్ఞతలు. నన్ను వారు నమ్మి మంచి అవకాశం ఇచ్చారు. అదృష్టవంతురాలు లేదా దురదృష్టవంతురాలు అని పిలవడం నాకు ఇష్టం ఉండదు. నేను నా పనిని ప్రేమిస్తున్నాను. నటన పట్ల నా అభిరుచి నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. బాక్సాఫీస్ వద్ద '3' మూవీ పెద్దగా ఆడకపోయినా, 'కొలవెరి డి' పాట మాత్రం ఘన విజయాన్ని సాధించింది. నేటి ఓటీటీ, పాన్ ఇండియా టెండ్‌లో ఆ సినిమా విడుదలై ఉంటే, అది పెద్ద హిట్ అయ్యేదని నమ్ముతున్నాను' అని అన్నారు. అలాగే శ్రుతి హాసన్ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న 'కూలీ' సినిమాలో ప్రీతి అనే పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే ఇందులో భాగంగా ఈ మూవీ గురించి కూడా మాట్లాడుతూ.. 'ఒక మ్యూజిక్ వీడియో పనిలో ఉన్నప్పుడు, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కథ చెప్పగా, వెంటనే స్క్రిప్ట్ నచ్చి ఒప్పుకున్నాను. ఈ సినిమాలో సీనియర్ నటు-డు సత్యరాజ్ కుమార్తెగా నటిస్తున్నాను. ఇది నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన పాత్ర' అని చెప్పారు.



# ఖైదీ-2 తరవాత తలైవాతో మరో మూవీ

**లోకేశ్ కనగరాజ్ మరో ప్రాజెక్ట్‌కు సిద్ధం**

తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో అగ్ర నటులైన నాగార్జున, ఆమిర్ ఖాన్, సత్యరాజ్, ఉపేంద్ర, షౌబిన్ షబీర్, శృతి హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న లోకేష్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి స్పందించాడు. కూలీ' చిత్రాన్ని చూసిన తర్వాత రజనీకాంత్ సార్ తనతో కలిసి మరో సినిమా చేయాలని కోరారని లోకేష్ కనగరాజ్ తెలిపారు. అయితే, ఈ కొత్త ప్రాజెక్ట్ 'కూలీ 2' కాదని లోకేష్ స్పష్టం చేశారు. 'కూలీ సినిమాకు సరైన ప్రారంభం మరియు ముగింపు ఉన్నాయి కాబట్టి, అది 'కూలీ 2' అయ్యే అవకాశం లేదు' అని ఆయన పేర్కొన్నారు. దీనిబట్టి, రజనీకాంత్, లోకేష్ కాంబినేషన్‌లో రాబోయే తదుపరి చిత్రం పూర్తిగా కొత్త కథాంశంతో ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఖైదీ2 తర్వాత ఉంటుందని లోకేష్ వెల్లడించాడు.

# ముంబై థియేటర్ వద్ద అనూహ్య ఘటన

**నటుడు, నిర్మాత మాన్‌సింగ్‌పై నటి రుచి గుజ్జర్ చెప్పుతో దాడి**

ముంబైలోని ఓ థియేటర్ వద్ద నటి రుచి గుజ్జర్.. బాలీవుడ్ యాక్టర్, ప్రొడ్యూసర్ మాన్ సింగ్‌ను చెప్పుతో కొట్టడం ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. బాలీవుడ్ యాక్టర్, నిర్మాత, దర్శకుడు మాన్ సింగ్ తాజాగా తెరకెక్కించిన చిత్రం 'సో లాంగ్ వ్యాలీ'. ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా జూలై 25న ముంబైలోని సినీపోలిస్ థియేటర్ వద్ద మాన్ సింగ్ చిత్ర యూనిట్‌తో పాటు- హాజరయ్యారు. ఇదే సమయంలో అక్కడకు వచ్చిన హీరోయిన్ రుచి గుజ్జర్ ఆయనపై చెప్పుతో దాడి చేశారు. అంతటితో ఆగకుండా, 'తనకు మాన్ సింగ్ ఇవ్వాల్సిన డబ్బులు ఇప్పటికీ ఇవ్వలేదని' బహిరంగంగా ఆరోపించారు. రుచి గుజ్జర్ మాట్లాడుతూ.. మాన్ సింగ్ నాకు రూ.25 లక్షలు ఇవ్వాలి. చాలా రోజులుగా అడుగుతున్నా, నిర్లక్ష్యం చేస్తున్నారు. చివరికి ఇలా బహిరంగంగా ఎదుర్కొనాల్సి వచ్చింది అని చెప్పారు. చిత్ర నిర్మాతలు గాడిదలపై కూర్చుని ఉన్నట్లు- చిత్రీకరించిన కొన్ని ప్లకార్డులను ఆమె ప్రదర్శించి కాస్త హడావిడి చేసింది. ప్రస్తుతం. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అయితే గతంలో మ్యూజిక్ ఆల్బమ్‌లకు సంబంధించి తనకు రావాల్సిన రెమ్యునరేషన్ కోసం ఆమె ఇలా హడావిడి చేసినట్లు- తెలుస్తోంది.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741